www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
శనివారం 22 ఫిబ్రవరి 2025
సంపుటి :06 సంచిక : 265 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH

## కేంద్ర మంత్రి విద్యా శాఖ మంత్రి నీ కలిసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

- సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వినతి



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 21:** కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ని కలిసి గత బీ.అర్.ఎస్ – ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు 2 లో..

## నిరుపేదలకు విద్యా అందినప్పుడే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం: సీఎం

### నారాయణ పేట మెడికల్, నర్సింగ్ కళాశాలల నిర్మాణానికి జరిగిన శంకుస్థాపన








(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 21:** నిరుపేదలకు విద్య అందుబాటులోకి వచ్చినప్పుడే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఎన్ని రకాలుగా మౌలిక సదుపాయాలు కల్పించినప్పటికీ వాటిని అందిపుచ్చుకున్నప్పుడే సరైన ఫలితాలు వస్తాయని చెప్పారు. నారాయణపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీ, హాస్టల్ భవనాలు, నర్సింగ్ కాలేజీ నిర్మాణానికి 2 లో..

## పాలమూరు పేదరికాన్ని మార్కెట్ చేసుకున్న పాలకులు: సీఎం రేవంత్

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 21:** “ఎంతో మంది పాలకులు వచ్చారు. ఎందరో ముఖ్యమంత్రులు అయ్యారు. పాలమూరు పేదరికాన్ని చూపించి ప్రపంచ దేశాల్లో మార్కెటింగ్ చేసుకున్నారు. తప్ప జిల్లాను అభివృద్ధి చేయలేదు”.. అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆవేదన 2 లో..



## పోలేపల్లి లోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి

- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులు

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 21:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శు క్రవారం నాడు దుద్యాల్ మండలం పోలేపల్లి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ను సందర్శించి అమ్మవారికి పట్టువస్త్రాలు





సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్చకుల ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు దామోదర రాజనర్సింహా, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



## సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- 3 వేల కోట్ల బడ్జెట్ తో ఎస్సీ, ఎస్టీ లకు స్వయం ఉపాధి పథకాలు అమలు
- అటవీ భూముల అభివృద్ధి ప్రణాళికలు
- హాస్టల్ ల్లో నిరంతరం తనిఖీలు చేయాలి

2 లో..

# ఎల్ ఆర్ఎస్ పేరుతో రూ.50 వేల కోట్ల దోపిడీకి స్కెచ్

- ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని డబ్బులు వసూలు చేస్తారా?
- ఇదిగో ఎన్నికల్లో మీరు ఇచ్చిన హామీ ఇదే....
- బర్త్, డెత్ రెగ్యులరైజేషన్ స్కీంలను కూడా ప్రవేశపెడతారేమో....
- కేంద్ర బడ్జెట్ పై దమ్ముంటే బహిరంగ చర్చకు రండి
- మీకు చేతనైతే బీసీ రిజర్వేషన్లపై టెన్ జనపథ్ ఎదుట ధర్నా చేయండి
- కాంగ్రెస్ నమ్మక ద్రోహానికి, బీజేపీ పోరాటాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలివి
- రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- ఉచితంగా ఎల్ ఆర్ఎస్ చేస్తామని గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ వీడియో విడుదల చేసిన సంజయ్

*లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్) పేరుతో కాంగ్రెస్ నేతలు రూ.50 వేల కోట్లు దండుకునేందుకు స్కెచ్ వేశారని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎల్ఆర్ఎస్ పేరిట పైసలు ఎవరూ చెల్లించొద్దని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాష్ట్ర ప్రజలకు ఉచితంగా భూములను క్రమబద్ధీకరిస్తామని గత ఎన్నికల్లో హామీలిచ్చిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు డబ్బులు ఎందుకు దండుకోవాలను కుంటున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో నేటి సీఎం, నాటి పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్కలు మాట్లాడిన మాటల వీడియో క్లిప్పింగ్స్ ను బండి సంజయ్ మీడియాకు విడుదల చేశారు. ఇచ్చిన మాట మేరకు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాల్సిందేనని, లేనిపక్షంలో ప్రభుత్వ మెడలు వంచుతామని హెచ్చరించారు.*



**పెద్దపల్లి వెలుతురు ఫిబ్రవరి 21:** ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్థానిక నేతలు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, ఇతర నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఏమన్నారంటే... కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను, ఉద్యోగులను, ఉపాధ్యాయులను నిండా ముంచింది. ఇచ్చిన హామీలేవీ అమలు చేయలేదు. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ఎంబీఏ వంటి ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగులు పడుతున్న బాధలు వర్ణణాతీతం. ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని మాట తప్పారు? 25 వేల ఉద్యోగాలకు నోటిఫికేన్ ఇచ్చి .. వాటిలో ఇప్పటి వరకు ఒక్కటి కూడా భర్తీ చేయలేదు. నియామకాల భర్తీ ప్రక్రియ వివిధ దశల్లో కొనసాగుతోంది. కానీ ఏకంగా 55 వేల పోస్టులను భర్తీ చేసినట్లు ప్రచారం చేసుకుంటున్నారు. ఈ పోస్టులన్నీ గత ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ల ఫలితమే. యువతకు నెలకు 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని మాట తప్పారు. 14 నెలల పాలనలో ఒక్కో నిరుద్యోగికి 56 వేల రూపాయలు కాంగ్రెస్ బాకీ పడింది. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లి%శీ%చకపోవడంతో 7,500 కోట్ల బకాయిలు పేరుకు పోయినయ్. దీనివల్ల విద్యాసంస్థల యాజమాన్యాలు ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు సకాలంలో జీతాలు ఇవ్వలేని దుస్థితి నెలకొంది. 15 శాతం కమీషన్ ఇస్తేనే ఫీజు రీయంబర్స్ మెంట్ బిల్లులు చెల్లిస్తామని కొందరు మంత్రులు చెబుతున్నారట. ఇంతకంటే 2 లో..

## మహిళల కలలను సాకారం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

- మంత్రి సీతక్క



2 లో..

## రుణమాఫీపై అందమైన కట్టుకథలు

- గాంధీభవన్ దాకా వచ్చిన వారు మీ ఇంటికీ వస్తారు
- ఆరు గ్యారెంటీలపై ఇంకా నిలదీస్తారు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



2 లో..

## పదేళ్లపాటు తెలంగాణను దోచకున్న కెసిఆర్

- తన కుటుంబాన్ని బంగారు మయం చేసుకున్నారు
- మార్పు తెస్తానని హామీలిచ్చిన రేవంత్...అమలులో విఫలం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపితే విజయమన్న కిషన్ రెడ్డి



**మెదక్,ఫిబ్రవరి21( వెలుతురు):** ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల విజయం తథ్యమని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. బిజెపి మాత్రమే తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. పదేళ్లపాటు తెలంగాణను 2 లో..



## సచివాలయంలో పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించిన హెూం శాఖ మంత్రి అనిత

**వెలుతురు, అమరావతి, ఫిబ్రవరి 21:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో శుక్ర వారం నాడు రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా , ఇతర పోలీస్ ఉన్నతాధికారులతో రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత సమీక్ష నిర్వహించారు . అలాగే రాష్ట్ర బడ్జెట్ ప్రాధాన్యతలకు సంబంధించిన అంశాలపైన 2 లో..

## కేంద్రానికి రెండు రాష్ట్రాలు ఒక్కటే

- బిసిలను అవమానించేలా ప్రధానిపై విమర్శలు
- పురంధేశ్వరి ఘాటు విమర్శలు

**విజయవాడ,ఫిబ్రవరి21( వెలుతురు ):** కేందప్రభుత్వానికి తెలుగు రాష్ట్రాలు రెండూ.. తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ సమానమేనని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు.. ఎంపీ పురంధరేశ్వని అన్నారు. ప్రధానమంత్రి కులాన్ని లీగల్లీ కకన్వర్టెడ్ అని అనడం ...బీసీ లను 2 లో..



(మొదటి పేజీ తరువాయి..)

# నిరుపేదలకు విద్యా అందినప్పుడే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం: సీఎం

శంకుస్థాపన చేసిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారిని ఉద్దేశించి ప్రసంగిస్తూ, 50 ఏళ్ల ప్రజా జీవితంలో ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించిన చిట్టెం నర్సిరెడ్డి పేరును ఈ మెడికల్ కాలేజీకి పెట్టడం సముచితంగా ఉంటుందని సీఎం అన్నారు."పేదలకు విద్య అందుబాటులోకి తీసుకురావడానికి మా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పినట్టు రంగుల గోడలు, అద్దాల మేడలు అభివృద్ధి తీసుకురావు. నిజమైన పేదవాడికి సంక్షేమం అందినప్పుడు, ముఖ్యంగా విద్య వారికి చేరినప్పుడే అభివృద్ధి చెందుతుంది. రంగుల గోడలు, అద్దాల మేడలు ప్రభుత్వం నిర్మించగలదు. కానీ విద్యలో రాణించాలంటే వాటిని సరైన విధంగా ఉపయోగించుకున్నప్పుడే దాని ఫలితాలు అందుతాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు, గతంలో కేంద్ర ప్రభుత్వం తిరస్కరించినప్పటికీ ప్రభుత్వం, అధికారులు తీవ్రంగా ప్రయత్నించి రాష్ట్రంలో 8 మెడికల్ కాలేజీలకు అనుమతి తీసుకొచ్చారు. ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనం. డాక్టర్ వృత్తి ఒక ఉద్యోగం కాదు. ఒక బాధ్యత. మీరంతా గొప్ప డాక్టర్లుగా రాణిస్తే రాష్ట్రానికి మంచి సేవలు అందించగలరు.." అని అన్నారు. మంత్రులు, జిల్లా శాసనసభ్యులతో కలిసి ప్రభుత్వ మెడికల్ కాలేజీ భవనాలతో పాటు ఈ సందర్భంగానే ముఖ్యమంత్రి జిల్లాకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

## పాలమూరు పేదరికాన్ని మార్కెట్ చేసుకున్న పాలకులు: సీఎం రేవంత్





వ్యక్తం చేశారు. నారాయణపేట జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన అనంతరం "ప్రజా పాలన – ప్రగతి బాట" బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. "నీళ్లు... నాగరికతను తెస్తాయి. పంటలు తీసుకొస్తాయి. పసిడి బంగారాన్ని పండిస్తాయి. కానీ రావాల్సిన నీళ్లు రాలేదు.పాలమూరు జిల్లాలో 800 లకు పైగా టీఎంసీ నీరు పారుతున్నా.. పసిడి పంటలు రాలేదు. మా కష్టాలు తీరలేదు. మా కన్నీళ్లు తుడవలేదు". అని సీఎం అన్నారు,"ఈ ప్రాంతం నుంచి నీళ్లు తరలిపోతున్నా.. కృష్ణా జలాలు మాకు తాగడానికి, సాగు చేసుకోవడానికి రాకపోయినా... ఈ దేశంలో ఎక్కడ ప్రాజెక్టులు కట్టినా, తట్టపని, పార పని, మట్టి పనితో పాలమూరు బిడ్డలు దేశంలోని ఎన్నో ప్రాజెక్టుల నిర్మాణాల్లో పనిచేశారు. ప్రాజెక్టుల్లో పాలమూరు బిడ్డల స్వేదముంది. మా రక్తం ఉంది. మా కష్టం ఉంది. అట్లాంటి మా జిల్లా ఎడారిగా మారి వేలాది మందిగా మేస్త్రీల వెంట వలసలు పోతుంటే... ఆ వలసలు ఆపాలని, ప్రాజెక్టులు పూర్తి చేయాలని ప్రయత్నిస్తున్నాం." అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు, "గడిచిన పదేళ్లలో పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తయి ఉంటే ఈరోజు పక్కరాష్ట్రంతో నీటి పంచాయితీ ఉండేదు కాదు. పాలమూరు జిల్లా భవిష్యత్తు యువకుల మీద ఆధారపడి ఉంది. పాలమూరు – రంగారెడ్డి, కల్వకుర్తి, బీమా నెట్టంపాడు, కోయిల్ సాగర్, మక్తల్ నారాయణపేట్, కొడంగల్ ప్రాజెక్టులను పూర్తి చేసుకుందాం. అందరూ అండగా నిలబడాలి. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటా" అని ఉద్వేగభరితంగా మాట్లాడారు. ఈ బహిరంగా సభలో పలువురు మంత్రులు, జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సలహాదారులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి విద్యా శాఖ మంత్రి నీ కలిసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

పడుతున్న గోసను, పరిష్కరించే వీలున్నా వారి సమస్యలను పట్టించుకోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పని తీరుని కేంద్ర మంత్రివివరించిన అదిలాబాద్ బిజెపి ఎమ్మెల్యే, బిజెపి శాసనసభాపక్ష ఉపనేత పాయల్ శంకర్ , ఆయన సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల పరిస్థితిని అర్థంచేసుకున్న విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వారి సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకున్నా రాష్ట్ర ప్రభుత్వాల వైఖరితో అవి ఉద్యోగులకు చేరటం లేదని వ్యాఖ్యానించారు.సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉత్తరం రాస్తానని కేంద్ర మంత్రి తెలిపారని ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు,

## సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 21:**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో శుక్ర వారం నాడు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, సంక్షేమ శాఖలకు సంబంధించి అధికారులతో ప్రీ బడ్జెట్ సమావేశం ను నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులకు పలు సూచనలు చేశారు, ఈ సందర్భంగా అద్దెలు, డైట్ చార్జిలు పెండింగ్లో పెట్టవద్దని అదికారులను ఆయన ఆదేశించారు, అలాగే 3,000 కోట్ల బడ్జెట్ తో ఎస్సీ, ఎస్టీలకు స్వయం ఉపాధి పథకాలు 2 నెలల్లో అమలు చేయాలని అధికారులకు భట్టి సూచించారు, అదేవిధంగా రాష్ట్రంలో అటవీ భూముల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి అని అధికారులకు పలు సూచనలు చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇది ఇలాఉండగా ప్రజా ప్రతినిధులు, సీనియర్ అధికారులు హాస్టల్లో పర్యటనలను నిరంతరం కొనసాగేలా ప్రయత్నించండి అంటూ ఆయన కోరారు, అలాగే సంక్షేమ శాఖలో పథకాల అమలుకు ఎన్ని నిధులైన ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు, ఈ సమావేశం లో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖల అధికారులు పాల్గొన్నారు,

# మహిళల కలలను సాకారం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 21:**
మహిళల కలలు సాకారం అవుతున్నవేళ్ల. ఆనాడు మాట ఇచ్చాం, నేడు ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తున్నాం. ఇందిర మహిళా శక్తి ద్వారా లక్షలాది మంది మహిళలను స్వయం ఉపాధి దిశగా నడిపిస్తూ, కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు,మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవంఇది కేవలం ఆరంభం మాత్రమే. పారిశ్రామిక రంగంలో మహిళలు విజయం సాధించేలా ప్రభుత్వం చేయూత ఇస్తుందని మంత్రి సీతక్క తెలిపారు , ఈ కార్యక్రమంలో మహిళ సంఘాల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు,

# ఎల్ ఆర్ఎస్ పేరుతో రూ.50 వేల కోట్ల దోపిడీకి స్కెచ్

దుర్మార్గం ఇంకేమైనా ఉందా?
ఉద్యోగ, ఉపాధ్యాయులు తొలి పీఆర్సీ జాప్యంవల్ల 21 నెలల పాటు నష్టపోయారు. ఇప్పుడు రెండో పీఆర్సీని నేటికీ అమలు చేయకపోవడంవల్ల 20 నెలలుగా నష్టం జరుగుతూనే ఉన్నా కాంగ్రెస్ పట్టించుకోవడం లేదు. 317 జీవో తెచ్చి కేసీఆర్ ప్రభుత్వం చెట్టుకొకరిని పుట్టకొకరిని చేస్తే ఈ జీవోను సవరించి న్యాయం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీల మీద కమిటీలు వేస్తూ కాలయాపన చేస్తున్నారే తప్ప పూర్తిస్థాయిలో అమలు చేసి చర్యలు తీసుకోలేదు. 5 డీఏలు పెండింగ్ లో పెట్టింది. సరెండర్ లీవ్స్ ఎన్ క్యాష్ మెంట్ చేసుకునే అవకాశం లేదు. ఆఖరికి జీతం పైసల్లోంచి దాచుకున్న జీపీఎఫ్, గ్రాట్యుటీ పైసలు కూడా ఇవ్వడం లేదు. పెండింగ్ డీఏలు, జీపీఎఫ్ బకాయిలు, మెడికల్ బిల్లులు, గ్రాట్యుటీ పెన్షన్ బకాయిలు మొత్తం కలిపితే ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం 8 వేల 200 కోట్లు బాకీ పడ్డది. గత ఏడాది(2024లో) 8 వేల మంది ఉద్యోగులు రిటైర్డ్ అయ్యారు. ఈ ఏడాది మరో 10 వేల మంది రిటైర్డ్ కాబోతున్నరు. వీళ్ల రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ చెల్లించాలంటే 11 వేల కోట్ల రూపాయలు కావాలే... ఇప్పటి వరకు ఒక్కరికి కూడా బెన్ ఫిట్స్ ఇయ్యలే..
ఆశ్చర్యమేందంటే ఉద్యోగులకు రెగ్యులర్ గా చెల్లించాల్సిన వివిధ రకాల బిల్లుల పైసలమీద కూడా కాంగ్రెసోళ్లు సీలింగ్ (పరిమితి) పెట్టిర్రు. నెలకు వెయ్యి కోట్లదాకా చెల్లించాల్సి ఉండగా... 300 కోట్ల కంటే ఎక్కవ రిలీజ్ చేయొద్దని ఆదేశాలిచ్చింది. ఇదేందని అడిగితే పైసల్లేవని అంటున్నరు...నెలల తరబడి ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ బిల్లుల కోసం, రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ కోసం, జీపీఎఫ్ లో దాచుకున్న సొమ్ము కోసం ఆర్థిక మంత్రి పేషీ చుట్టూ.. ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నరు. ఆ పైసలు రాక బిడ్డల పెళ్లిళ్లను వాయిదా వేసుకుంటున్నరు. కుటుంబాలు గడవక, చేయిచాచి అప్పులు అడగలేక లోలోన కుమిలి కుమిలిపోయి గుండె ఆగి చనిపోతున్నరు. హెల్త్ కార్డులు కూడా సక్కగ పనిచేయట్లే. మెడికల్ బిల్లులు ఇయ్యకుండా సతాయించే.
విద్యా వ్యవస్థ పరిస్థితి ఘోరం. బడ్జెట్ లో 15 శాతం నిధులు విద్యారంగానికి కేటాయిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. మొన్నటి బడ్జెట్ లో సగం కూడా (7 శాతమే) నిధులు కేటాయించలే. కేటాయించిన బడ్జెట్ లోనూ కోతలే కన్పిస్తున్నయ్. స్కూళ్లు, కాలేజీల్లో సరైన సౌకర్యాల్లేవ్. రెగ్యులర్ హెడ్మాస్టర్లు లేరు. మండలాల్లో రెగ్యులర్ ఎంఈవోలే లేరు. సగానికిపైగా జిల్లాల్లో ఇంకా ఇంఛార్జీ డీఈవోల పాలనే కొనసాగుతోంది. స్కూళ్లలో చాక్ పీసులకు కూడా పైసల్లేవ్. స్కావెంజర్లు లేరు.
పట్ట భద్రుల, ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన బీజేపీ చేసిన పోరాటాలను, త్యాగాలు చేసింది బీజేపీ మాత్రమే. జీతాల కోసం కొట్లాడి ఫస్ట్ నాడు జీతమొచ్చేలా చేసినం. బదిలీలు, ప్రమోషన్ల కోసం లాఠీదెబ్బలు తిని సాధించినం. 317 జీవోపై యుద్ధం చేసి జైలుకు వెళ్లినం. గ్రూప్1 పేపర్ లీకేజీపై కొట్లాడితే హిందీ పేపర్ లీకేజీ అంటూ దొంగ కేసు పెడితే జైలుకు పోయినా భయపడలే. జిల్లాల్లో నిరుద్యోగ మార్చ్ చేసినం.కుల గణన అంతా తప్పుల తడక. బీసీ జనాభాను తగ్గించే కుట్ర జరుగుతోంది. బీసీ జాబితాలో ముస్లింలను ఎట్లా కలుపుతారు? 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇస్తామని చెబుతూ అందులో 10 శాతం ముస్లింలకు ఇస్తే... ఇక మిగిలేది 32 శాతమే. ముస్లిం రిజర్వేషన్లకు మేం బరాబర్ వ్యతిరేకం. ముస్లింలను కలిపి బీసీ బిల్లు పంపితే కేంద్రం నుండి మళ్లీ వెనక్కు పంపి తీరుతాం. ముస్లింలను తీసేసి 42 శాతం బిల్లు పంపితేనే కేంద్రాన్ని ఒప్పిస్తాం... బీసీ రిజర్వేషన్ల పేరుతో ప్రజలను మోసం చేసినందుకు కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో టెన్ జనపథ్, ఏఐసీసీ కార్యాలయం వద్ద, హైదరాబాద్ లో గాంధీ భవన్ వద్ద ధర్నా చేయాలి.
మేం వాస్తవాలు మాట్లాడుతుంటే కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం జరిగిందని డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి దమ్ముంటే కేంద్ర బడ్జెట్, రాష్ట్ర బడ్జెట్ పై బహిరంగ చర్చకు రావాలి. ఈ బడ్జెట్ లో రాష్ట్రానికి 1.08 లక్షల కోట్లు ఇచ్చినం. లెక్కా పైసలతో సహా వివరించేందుకు నేనే వస్తా.... మీ బడ్జెట్ లో చేసిన మోసాలను కూడా వివరిస్తా... మీరూ రండి. ఎవరేం చేశారో ప్రజల ముందుంచుదాం. గతేడాది రాష్ట్ర బడ్జెట్ లో ఇండ్ల నిర్మాణం కోసం కేటాయించిన 7 వేల కోట్ల సంగతి కూడా తేలుద్దాం.
ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ ఆర్ఎస్ (లే అవుట్ క్రమబద్దీకరణ పథకం) పేరుతో రూ.50 వేల కోట్లు దండుకునేందుకు సిద్ధమైంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్, సీతక్క తదితరులు చెప్పిందేమిటి? చేస్తున్నదేమిటి? "ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా చేస్తాం. పైసలు తీసుకోం. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చేస్తాం... బీఆర్ఎస్ చేస్తానంటే చేయించుకోకండి"అని మీరు చెప్పింది నిజం కాదా? ఇదిగో ఆధారాలు..(వీడియో క్లిప్ ను విడుదల చేశారు). ఆనాడు రేవంత్ రెడ్డి ఏమన్నడు.. బీఆర్ఎస్ పోయింది...ఎల్ ఆర్ఎస్ వచ్చింది. రేపు ఎంఆర్ఎస్ (మ్యారేజ్ రెగ్యులరైజేషన్ స్కీం) ను కూడా కేసీఆర్ తెస్తడని అనలేదా? మరి మీరు చేస్తుందేమిటి? ఎల్ఆర్ఎస్ తో పైసలు దండుకోవాలనుకుంటున్నారా? ఆ పైసలు చాలవని రేపు మనిషి పుట్టినా, చచ్చినా కూడా పైసలు కట్టాలని డీఆర్ఎస్ (డెత్ రెగ్యులరైజేషన్ స్కీం) బీఆర్ఎస్(బర్త్ రెగ్యులరైజేషన్ స్కీం) తెస్తారా? ఏంది? తెచ్చినా తెస్తారు...
అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటేయబోయే పట్టభద్రులు, ఉద్యోగ, ఉపాధ్యాయులందరినీ వేడుకుంటున్నా... కాంగ్రెస్ నమ్మక ద్రోహానికి, బీజేపీ పోరాటాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలివి. నయవంచనకు... ధర్మ రక్షణకు మధ్య జరుగుతున్న ఎన్నికలివి. ఈ ఎన్నికల్లో తీర్పు కోసం యావత్ రాష్ట్రం ఎదురు చూస్తోంది. మీతోపాటు సామాన్య ప్రజలు కూడా మీ తీర్పు కోసం ఎదురు చూస్తున్నారు. బీజేపీ బలపర్చిన అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని కోరుకుంటున్నా...

# పదేళ్లపాటు తెలంగాణను దోచకున్న కెసిఆర్

కేసీఆర్ కుటుంబమంతా దోచుకుందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ తన కుటుంబాన్ని బంగారు కుటుంబంగా చేసుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో మార్పు తెస్తామని చెప్పి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చినా,ఆచరణలో అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి.. ప్రకటనలు ఫస్ట్ పేజీల్లో ఉన్నాయి.. పనులు మాత్రం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. మంత్రుల్లో సఖ్యత లేదని చెప్పారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు రానుందని జోస్యం చెప్పారు. శుక్రవారం మెదక్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ మాత్రమే అన్ని స్థానాలకు పోటీచేస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ భవిష్యత్‌కు ఎమ్మెల్సీ ఎన్నికలు దిశానిర్దేశం చేసేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అన్నివర్గాల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని ఆరోపించారు. రేవంత్ ఇచ్చిన ఏ ఒక్క హామీని ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని.. మిగిలిన యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి రేవంత్ ప్రభుత్వం చేతులు ఎత్తేసిందని మండిపడ్డారు. ప్రతి దళిత కుటుంబానికి రూ 12లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచారని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దివాళా తీసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఐదు డీఏలపై రేవంత్ ఎందుకు నోరుమెదపడం లేదని ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వడం లేదని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ పోయి రేవంత్ వచ్చిన కూడా ప్రజల బతుకులు మారడం లేదని చెప్పారు. రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వాలు ఉన్నచోట అభివృద్ధి వేగంగా జరుగుతోందని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అవినీతికి పెద్దపీట వేశారని ఆరోపించారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఉన్న రాష్ట్రాల్లో మంచి పాలన జరుగుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణలో మంచి పాలన రావాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత అన్ని వర్గాల సమస్యలపై ఉద్యమిస్తామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులకు న్యాయం చేయండి

- ప్రభుత్వానికి వైఎస్ షర్మిల డిమాండ్

**విజయవాడ,ఫిబ్రవరి21( వెలుతురు):**



గ్రూప్–2 మెయిన్స్ అభ్యర్థులకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. గ్రూప్–2 మెయిన్స్‌కు అర్హత సాధించిన 92,250 మంది అభ్యర్థుల తరుపున కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఇవాళ(శుక్రవారం) విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో షర్మిల మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షర్మిల మీడియాతో మాట్లాడుతూ... 2023 డిసెంబర్ 11వ తేదీన ఇచ్చిన నోటిఫికేషన్ రోస్టర్ విధానంలో తప్పులు ఉన్నాయని అభ్యర్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని వైఎస్ షర్మిల చెప్పారు. తప్పులను సరిదిద్దకుంటే నష్టం జరుగుతుందని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వైఎస్ షర్మిల అన్నారు. న్యాయపరమైన ఇబ్బందులతో నోటిఫికేషన్ రద్దయ్యే పరిస్థితులు ఉంటాయని అభ్యర్థులు చెబుతున్నారని తెలిపారు. రోస్టర్ విధానంలో తప్పుల తడకతో ఝార్ఖండ్‌లో నోటిఫికేషన్ రద్దయ్యిందని గుర్తుచేశారు. ఉద్యోగాలు పోయే పరిస్థితులు ఏపీలో కూడా ఎదురవుతాయని అభ్యర్థులు భయపడుతున్నారని వైఎస్ షర్మిల చెప్పారు. తప్పులు సరిదిద్దాలని అభ్యర్థులు కోరుతున్నారని వైఎస్ షర్మిల అన్నారు. హడావిడిగా ఈ నెల 23వ తేదీన పరీక్ష నిర్వహించాల్సిన అవసరం ఏంటని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏపీపీఎస్సీ ఎందుకు మొండిగా వ్యవహారించాల్సిన పరిస్థితి ఉందని ప్రశ్నించారు. ఏపీ వ్యాప్తంగా రోడ్లపై అభ్యర్థులు ఆందోళనలు చేస్తుంటే వారి విజ్ఞప్తి పట్టించుకోరా అని వైఎస్ షర్మిల నిలదీశారు. రోస్టర్ విధానంలో తప్పులు సరిదిద్దే అంశం, మెయిన్స్ పరీక్ష నిర్వహణపై కూటమి ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలని అన్నారు. ఆందోళనలో ఉన్న మెయిన్స్ అభ్యర్థులను పిలిచి ప్రభుత్వం వెంటనే చర్చించాలని షర్మిల డిమాండ్ చేశారు.

## మాతృభాష ఔన్నత్యాన్ని తెలియచేయాలి

- అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంలో మంత్రి దుర్గేశ్

**నిడదవోలు,ఫిబ్రవరి21( వెలుతురు ):**

విద్యార్థుల్లో మాతృభాషపై అనురక్తిని పెంపొందించేందుకు కృషి చేయాలని అధ్యాపకులకు మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ మంత్రి కందుల దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు. అరతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా తెలుగు భాష గొప్పతనాన్ని వివరించిన మంత్రి మాతృభాష పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. తెలుగు భాష కోసం కృషి చేసిన గొప్ప సాహితీ వేత్తల శ్రమను నేటి తరానికి తెలిపే బాధ్యతను తీసుకోవాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఉపాధ్యాయులను కోరారు. శుక్రవారం నిడదవోలు పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు వెళ్లిన మంత్రి కందుల దుర్గేష్ అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ తెలుగు భాష గొప్పతనాన్ని వివరించారు. శ్రీకృష్ణదేవరాయలుతో సహా తెలుగు భాష గొప్పతనాన్ని విశ్వవినువీధుల్లో విహరింపజేసిన అనేక మంది మహానుభావులను మంత్రి దుర్గేష్ స్మరించుకున్నారు. ఈ క్రమంలో వారి స్ఫూర్తిని కొనసాగిస్తూ మాతృభాషపై విద్యార్థుల్లో అనురక్తిని పెంపొందించేందుకు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆంగ్లంతో పాటు మాతృభాష అవసరాన్ని విద్యార్థులకు తెలపాలని సూచించారు. తమిళనాడు తరహాలో తెలుగువారు సైతం మాతృభాష కోసం దోహదపడాలన్నారు. మాతృభాష పరిరక్షణ కోసం , తెలుగు భాష వ్యాప్తికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తెలుగు భాషా సాంస్కృతిక వికాసం కోసం సహకరించేందుకు సాంస్కృతిక శాఖ మంత్రిగా తానున్నానని తెలిపారు. తెలుగు భాష అంతరిస్తే తెలుగుజాతి అంతరిస్తుందని తెలుపుతూ మాతృభాష అభివృద్ధికి, ఔన్నత్యానికి పాటుపడాలన్నారు.

## కేంద్రానికి రెండు రాష్ట్రాలూ ఒక్కటే

అవమానించినట్టేనని పురంధరేశ్వరి చెప్పారు. ముస్లింలను బీసీలలో చేర్చడాన్ని ప్రజలు ఆలోచించాలని కోరారు. హస్తకళల కోసం విశ్వకర్మ యోజన ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన జలజీవన్ పథకాన్ని కేంద్రమే అమలు చేసిందని చెప్పారు. 2000 వ సంవత్సరంలో ప్రధాని కులాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే బీసీ కేటగిరీలో చేర్చిందంటూ... జనాభా ప్రతిపాదికన బడ్జెట్ కేటాయిస్తారని... ఎన్డీఏ కూటమి వచ్చాక కట్టిన పన్నులలో 42శాతం వాటా ఇస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల గురించి మాట్లాడుతూ రెండు రాష్ట్రాలలో ఎమ్మెల్సీ సీట్లు బీజేపీ గెలుస్తుందన్నారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చిన ఆరు గ్యారంటీలను తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని .. వాగ్దానాలు అన్నీ నీటి మూటలుగా మారాయని విమర్శించారు. సమసమాజ స్థాపనే బీజేపీ లక్ష్యంమంటూ.. ఆ దిశగా కేంద్ర బడ్జెట్ రూపకల్పన చేశారు. దేశవ్యాప్తంగా ఎనభై ఒక కోట్ల మంది జన్ ధన్ ఖాతాల ద్వారా లబ్ది పొందుతున్నారని.. ప్రధాన్ మంత్రి అవాస్ యోజన ద్వారా ఇండ్లు కట్టుకోవడానికి కేంద్రం లక్షన్నర సహాయం అందిస్తుంది. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఆయుష్మాన్ భారత్ ద్వారా కేంద్రం పేదలకి వైద్యం అందిస్తోందన్నారు. తెలంగాణలో అయుస్మాన్ భారత్ అమలు చేయడం లేదని.. నిరుపేదలు,వయస్సు పై బడిన వారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అయుష్మాన్ భారత్ అమలు చేయకుండా మోసం చేస్తుందన్నారు.

## రుణమాఫీపై అందమైన కట్టుకథలు

**హైదరాబాద్,ఫిబ్రవరి21( వెలుతురు):**
అందరికీ రుణమాఫీ చేసినట్లు అందమైన కట్టుకథను ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రజలు నిలదీస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇప్పటికీ చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదని, రైతుల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయని హరీశ్‌రావు తెలిపారు. గాంధీ భవన్ వద్ద ధర్నాకు దిగిన రైతు విషయంలో హరీశ్‌రావు స్పందించారు. అందరికీ రుణమాఫీ చేసినట్లు అందమైన కట్టుకథను ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ.. మిమ్మల్ని నిలదీసేందుకు తుంగతుర్తి నుంచి గాంధీ భవన్ దాకా వచ్చిన రైతు తోట యాదగిరి గారికి ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. మీరిచ్చిన ఆరు గ్యారెంటీలు ఎన్నికల గారడీనేనని, 420 హామీల అమలు వట్టి బూటకమేనని తెలంగాణ ప్రజలు తక్కువ సమయంలోనే తెలుసుకున్నరు. మిమ్మల్ని నిలదీసేందుకు ఒక్కొక్కరిగా గాంధీ భవన్‌కు చేరకముందే పాపపరిహారం చేసుకోండి. రైతులు, మహిళలకు, విద్యార్థులకు, వృద్ధులకు, ఉద్యోగులకు.. అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోండి అని రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సూచించారు. ఈరోజు గాంధీ భవన్ దాకా వచ్చిన వారు, రేపో మాపో మీ జూబ్లీహిల్స్ ప్యాలెస్ దాక వస్తరు. ప్యాలెస్ పాలన వదిలి ప్రజా పాలన కొనసాగించు. ఏడు పదుల వయస్సులో రుణమాఫీ కోసం బ్యాంకుల చుట్టూ తిరిగిండు, అధికారులను వేడుకున్నడు. అయినా వెనకడుగు వేయకుండా గాంధీ భవన్ దాకా వచ్చి పోరాటం చేస్తున్న రైతు యాదగిరి పట్టుదలకు అభినందనలు. ఇదే స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలు మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేయాలని, హామీలు అమలు చేసే దాకా కొట్లాడాలని బీఆర్ఎస్ పక్షాన పిలుపునిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# సచివాలయంలో పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించిన హెూం శాఖ మంత్రి అనిత

చర్చించడం జరిగింది. రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల రక్షణ, తీసుకోవాల్సిన చర్యలపై పోలీసు అధికారులతో చర్చించారు, హెల్ప్ డెస్కుల ఏర్పాటుపై దిశనిర్దేశం చేయడం జరిగింది. మహిళా దినోత్సవమైన మార్చి 8 నాటికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా మహిళల రక్షణ కోసం ప్రత్యేక యాప్ రూపకల్పన ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగిందని మంత్రి అనిత తెలిపారు, ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ఇతర ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు,

## మంత్రి పొన్నం కు గుట్ట దేవాలయ అధికారుల ఆహ్వానం



**వెలుతురు, యాదాద్రి భువనగిరి జిల్లా, ఫిబ్రవరి 21:**
యాదాద్రి భువనగిరి జిల్లాలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం యాదగిరిగుట్ట స్వామి వారి బంగారు విమాన గోపుర మహాకుంభిషేక సంప్రోక్షణ మహోత్సవం, వార్షిక బ్రహ్మోత్సవాలు కు రావాల్సిందిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఆహ్వానించిన యాదగిరి గుట్ట ఈవో అర్చకులు, శుక్రవారం నాడు మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి స్వామివారి ఆహ్వాన పత్రికను అందజేశారు,

## ఆ రెండు కేసులూ కొట్టేయండి

- హైకోర్టులో కెటిఆర్ రెండు వేర్వేరు పిటిషన్లు

**హైదరాబాద్,ఫిబ్రవరి21( వెలుతురు):**
భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హైకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. బంజారాహిల్స్, ముషీరాబాద్ పీఎస్‌లలో నమోదైన కేసులు కొట్టేయాలని కోరారు. సీఎం రేవంత్‌ను అవమానించారంటూ కాంగ్రెస్ కార్యకర్త ఫిర్యాదుతో బంజారాహిల్స్ లో కేసు నమోదైంది. బిల్డర్లు, కాంట్రాక్టర్ల వద్ద సీఎం రూ.2500 కోట్లు తీసుకున్నట్లు కేటీఆర్ ఆరోపణలు చేశారంటూ కాంగ్రెస్ కార్యకర్త బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎన్నికల ప్రచారంలో బాణసంచా కాల్చినందుకు ముషీరాబాద్ పీఎస్‌లో కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యే ముఠాగోపాల్‌పై పోలీసులు మరో కేసు నమోదు చేశారు. ఈ రెండు కేసులను కొట్టివేయాలని కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఎలాంటి కారణాలు లేకుండా పోలీసులు కేసులు నమోదు చేశారని పిటిషన్‌లో ఆయన పేర్కొన్నారు. సీఎంను దురుద్దేశ పూర్వకంగా అవమానించలేదని.. తన వ్యాఖ్యలతో శాంతిభద్రతలకు ఎలాంటి భంగం వాటిల్లలేదన్నారు. ఈ పిటిషన్లపై తదుపరి విచారణను హైకోర్టు మార్చి 18కి వాయిదా వేసింది.

## ఇప్పటికే వాటాకు మించి నీటిని వినియోగించిన ఎపి

- ఇకముందు వాడకుండా నిలువరించండి
- కృష్ణా బోర్డుకు తెలంగాణ ప్రభుత్వం లేఖ

**హైదరాబాద్,ఫిబ్రవరి21( వెలుతురు):**
ఇప్పటికే వాటాకు మించి నీటిని ఉపయోగించుకున్న ఆంధ్రప్రదేశ్.. శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయం నుంచి నీరు తీసుకోకుండా నిలువరించాలని కృష్ణానదీ యాజమాన్య బోర్డును తెలంగాణ ప్రభుత్వం మరోమారు కోరింది. శుక్రవారం తలపెట్టిన బోర్డు ప్రత్యేక సమావేశం వాయిదా పడిన తరుణంలో తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ కుమార్, నాగార్జున సాగర్ చీఫ్ ఇంజినీర్ అజయ్ కుమార్.. జలసౌధలో కేఆర్ఎంబీ ఛైర్మన్ అతుల్ జైన్‌ను కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున రాహుల్ బొజ్జా.. బోర్డుకు లిఖితపూర్వకంగా లేఖ అందించారు. ఏపీ ఇప్పటికే వాటాకు మించి నీటిని వాడుకొందన్న తెలంగాణ అధికారులు.. ఇక నుంచి ఉమ్మడి జలాశయాల నుంచి ఏపీ నీటిని తీసుకోరాదని తెలిపారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి ఏపీ నీటిని తీసుకోకుండా నిలువరించాలని డిమాండ్ చేశారు. మే నెల వరకు తెలంగాణకు 107 టీఎంసీల నీరు ఇవ్వాలని బోర్డుకు ఇండెంట్ ఇచ్చారు. ఇవాళ జరగాల్సిన ప్రత్యేక సమావేశాన్ని సోమవారానికి వాయిదా వేయాలని ఆంధ్రప్రదేశ్ కోరినందున, ఆ రోజు సమావేశంలో చర్చించే వరకు శ్రీశైలం, సాగర్ నుంచి ఏపీ నీటిని తీసుకోకుండా చూడాలని తెలంగాణ అధికారులు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి పదేపదే విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ బోర్డు తగిన విధంగా స్పందించడం లేదని తెలంగాణ అధికారులు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. కేంద్ర మంత్రి నుంచి ఆదేశాలు వచ్చినప్పటికీ అమలు చేయడం లేదని వ్యాఖ్యానించినట్లు సమాచారం.

## పదేళ్లుగా కృష్ణా వాటాల బిఆర్ఎస్ మౌనం

- ఇప్పుడేమో విమర్శలు చేస్తున్న నేతలు
- మండిపడ్డ ఎమ్మెల్సీ కోదండరామ్

**హైదరాబాద్,ఫిబ్రవరి21( వెలుతురు):**
తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన నీటి వాటాను ఇవ్వకుండా కేంద్రప్రభుత్వం మోసం చేసిందని ఎమ్మెల్సీ, టీజేఎస్ చీఫ్ కోదండరాం ఫైర్ అయ్యారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, టీజేఎస్ తరపున గట్టిగానే నిలదీస్తామని స్పష్టం చేశారు. నాంపల్లిలోని ఆఫీసులో ఆయన మీడిఆయతో మాట్లాడిన ఆయన.. 'తెలంగాణ ఉద్యమానికి మూల కారణాలైన వాటిలో నీళ్ల పంపకం ఒకటి. కృష్ణాజలాల నీటి వివాదంపై గత పదేండ్లు అధికారంలో ఉండి కూడా మాట మాట్లాడకుండా ఉన్న బీఆర్ఎస్ నేతలు.. ఇపుడు ప్రతిపక్షంలోకి వచ్చేసరికి తాము పోరాటం చేస్తామని ముందుకు రావడం హాస్యాస్పదంగా ఉంది.. . గత పదేండ్లలో మీరు మౌనం వహించడం వల్లే.. ఈరోజు ఈ పరిస్థితి ఏర్పడింది' అని మండిపడ్డారు. తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామని ఎమ్మెల్సీ, టీజేఎస్ చీఫ్ కోదండరాం తెలిపారు. కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీగా అశోక్ కు, నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో గోపాల్ రెడ్డికి మద్దతిస్తామన్నారు.

## కాంగ్రెస్‌లోకి మరో 15మంది కార్పోరేటర్లు

- బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్

**హైదరాబాద్,ఫిబ్రవరి21( వెలుతురు):**
త్వరలో 15 మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్ లో చేరబోతున్నారని బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ అన్నారు. ఇటీవల బీఆర్ఎస్ భవన్ లో జరిగిన కేసీఆర్ మీటింగ్ కి కార్పొరేటర్లను అనుమతించకపోవడంతో నారాజ్ లో ఉన్నారు..త్వరలోనే వీళ్లు కాంగ్రెస్ లో జాయిన్ అవుతారని చెప్పారు.గ్రేటర్ లోని 15 మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లు మాతో టచ్ లో ఉన్నారు. త్వరలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో జాయిన్ అవుతారు. గత తొమ్మిదేళ్లుగా స్టాండింగ్ కమిటీలో ప్రాతినిధ్యం లేని కాంగ్రెస్ నుంచి ఈ సారి ఏడుగురు సభ్యులు ఉండనున్నారు. కాంగ్రెస్ ను ఎదుర్కొనే దమ్ము లేక బీఆర్ఎస్ పోటీ నుంచి తప్పుకుంది. వచ్చే బల్దియా ఎన్నికల్లో నగర వ్యాప్తంగా కాంగ్రెస్ హవా ఉండబోతుంది అని బాబా ఫసియుద్దీన్ అన్నారు. బీఆర్ఎస్ కు చెందిన ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్ విత్ డ్రా చేసుకోవడంతో స్టాండింగ్ కమిటీ ఏకగ్రీవం అయిన సంగతి తెలిసిందే. స్టాండింగ్ కమిటీలో ఏడుగురు కాంగ్రెస్ కు చెందిన కార్పొరేటర్లు, ఎంఐఎంకు చెందిన ఎనిమిది మంది సభ్యులు ఉన్నారు.

# రైతులకు అందుబాటులో ఎరువులు

- యూరియా సరఫరాకు కేంద్రానికి తుమ్మల లేఖ
- అధికారులతో పరిస్థితులపై సమీక్ష

**హైదరాబాద్,ఫిబ్రవరి21( వెలుతురు ):**
రైతులకు ఎరువుల కొరత రాకుండా అందుబాటులో ఉంచాలని వ్యవసాయశాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఏయే ఎరువుల ఎంతెత అవసరమో స్టాక్ పెట్టుకోవాలన్నారు. అరాష్ట్రంలో ఎరువుల సరఫరా లభ్యతపై రాష్ట్రస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వ్యవసాయశాఖ సంచాలకులు మాట్లాడుతు, గత 5 సంవత్సరాల్లో అత్యధికంగా 2022-23 యాసంగిలో 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా వాడకం ఉన్నదని, దానిని ప్రామాణికంగా తీసుకొని, అంతకంటే ఎక్కువగా యూరియా అందుబాటులో ఉంచేటట్టు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. అక్టోబర్ 1 నుండి ఇప్పటిదాకా కేంద్రం నుండి 8.54 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా ప్రణాళికలు ఇవ్వగా, కేవలము 6.73 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా కాబడినదని, ఇదే విషయాన్ని సీజన్ ఆరంభములో కూడా కేంద్రం దృష్టికి తీసుకువెళ్లగా, మన రాష్ట్ర అవసరాలను పరిగణలోకి తీసుకొని ఎప్పటికప్పుడు సరఫరా చేసే బాధ్యత తమదని కేంద్రం



నుండి భరోసా వచ్చినప్పటికి కేవలం ఫిబ్రవరి మాసములోనే 45 వేల మెట్రిక్ టన్నుల యూరియా తక్కువగా రావడం జరిగిందని తెలిపారు. అయినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్1 న ప్రారంభనిల్వలు 3.08 లక్షల మెట్రిక్ టన్నులను జాగ్రత్తగా సరఫరా చేస్తు, రాష్ట్రం మొత్తం మీద రైతుల అవసరాలకు తగ్గట్టు ఇప్పటిదాకా సరఫరా చేయడం జరిగిందని, ఇకముందు కూడా ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 1.30 లక్షల మెట్రిక్ టన్నులను అవసరాల మేరకు ఆయా జిల్లాలకు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఇదే సమయంలో మన రాష్ట్రానికి ఈ నెలలో రావాల్సిన యూరియాను వెంటనే ఇతర కంపెనీల ద్వారా సరఫరా చేయుటకు కేంద్ర రసాయనాలు ఎరువుల శాఖ మంత్రిని లేఖ ద్వారా తిరిగి కోరడం జరిగింది. మన రాష్ట్రానికి కేటాయించిన ఎరువులను సరఫరా చేయుటకు కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని, కావున రైతులెవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, వారి అవసరం మేరకే కొనుగోలు చేయాల్సిందిగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి రైతులను కోరడం జరిగింది. సమావేశంలో వ్యవసాయశాఖ సంచాలకులు శ్రీ గోపి , కమిషనరేట్ అధికారులు పాల్గొన్నారు.

# వీరరాఘవరెడ్డికి ముగిసిన పోలీస్ కస్టడీ

- రాజేంద్రనగర్ కోర్టులో హాజరుపరిచిన పోలీసులు

**హైదరాబాద్, ఫిబ్రవరి21( వెలుతురు):**
చిలుకూరు దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి కేసులో ప్రధాన నిందితుడు వీర రాఘవరెడ్డిని పోలీసులు రాజేంద్రనగర్ కోర్టులో హాజరుపరిచారు. మూడు రోజులపాటు కస్టడీలో వీర రాఘవరెడ్డిని పోలీసులు విచారించారు. కస్టడీ ముగియడంతో రాజేంద్రనగర్ కోర్టులో హాజరుపరిచి ఆ తరువాత వీర రాఘవరెడ్డిని చంచల్‌గూడా జైలుకు తరలించనున్నారు. వీర రాఘవరెడ్డి తెలుగు రాష్ట్రాల్లోని ఆరు ప్రధాన ఆలయాలకు వెళ్లినట్టు పోలీసులు గుర్తించారు. పలుచోట్ల రామరాజ్య స్థాపన కోసం ఫండ్స్ వసూలు చేసినట్టు విచారణలో బయటపడింది. వీర రాఘవరెడ్డికి సంబంధించిన బ్యాంక్ స్టేట్‌మెంట్ కోసం బ్యాంక్‌కు మొయినాబాద్ పోలీసులు లేఖ రాశారు. ఎప్పటి నుంచి విరాళాలు సేకరించారనే దానిపై వివరాలు రాబట్టారు పోలీసులు. ప్రస్తుతం వీర రాఘవరెడ్డి బ్యాంక్ అకౌంట్‌లో 20,000 మాత్రమే ఉన్నట్టు గుర్తించారు. ఈ కేసులో మొత్తం 20 మందిని ఇప్పటి వరకు అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. మరో నలుగురు పరారీలో ఉండగా... వారి కోసం మొయినాబాద్ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.మూడు రోజుల పాటు వీరరాఘవరెడ్డిని పోలీసులు విచారించిన సమయంలో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. రామరాజ్య స్థాపన కోసం ఫండ్స్ ఇవ్వాలంటూ పలు ప్రాంతాల్లో ఒత్తిళ్లకు గురిచేసినట్లు పోలీసులు గుర్తించారు.



బ్యాంక్ స్టేట్‌మెంట్లను వీరరాఘవరెడ్డి ముందు పెట్టి మరీ పోలీసులు విచారించారు. ఏపీ, తెలంగాణలో ఏయే ప్రాంతాల్లో డబ్బులు వసూలు చేశారనే అంశానికి సంబంధించి ఆరా తీశారు. ఎప్పటి నుంచి విరాళాలు సేకరించారు అనే దానిపై కూడా కాప్స్ విచారించారు. అతడి బ్యాంకులో కేవలం 20 వేలు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు... అరెస్ట్ కాక ముందే నగదు మొత్తాన్ని డ్రా చేసినట్లు అనుమానిస్తున్నారు. వీరరాఘవరెడ్డి ఓ వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేసి ఏపీ, తెలంగాణలో చాలా మందిని ఆకర్షించినట్లు తెలుస్తోంది. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కూడా రామరాజ్యం పేరుతో వారందరికీ పదువులు ఇచ్చి రిక్రూట్ చేయాలని ఆదేశాలిచ్చి డబ్బులు వసూలు చేసినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే చిలుకూరు బాలాజీ ఆలయ అర్చుకుడిపై కూడా దాడి చేసినట్లు సమాచారం.

# హామీలను ప్రశ్నిస్తే ..హరీష్ రావుపై కేసులు

- తెలంగాణలో ఆరచక శక్తులు రాజ్యమేలుతున్నాయి
- బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శలు

**హైదరాబాద్,ఫిబ్రవరి21( వెలుతురు):**
రేవంత్ రెడ్డి హామీలపై ప్రశ్నిస్తున్నందుకే హరీశ్‌రావుపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. తెలంగాణలో అరాచక శక్తులు రాజ్యమేలుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ మీడియాతో మాట్లాడారు.ఎన్నికల్లో ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ నేతలు ప్రజలపై మత్తు మందు చల్లారు. ఏడో గ్యారంటీగా ప్రజా పాలన అమలు చేస్తామని హామీ ఇచ్చి ప్రతీకార పాలన అమలు చేస్తున్నారు. బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్‌రావుపై రేవంత్ రెడ్డి కక్ష గట్టి ఓ నేరస్తుడు చక్రధర్‌తో పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించారు. అధికారులను పావులుగా వాడుకుని హరీశ్‌రావును ఎంతగా వేధించినా ప్రజల పక్షానే ఉంటారు. హరీశ్‌రావు ఏడు సార్లు సిద్దిపేట నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. కొవిడ్ సమయంలో వైద్యారోగ్య శాఖ మంత్రిగా ఎన్నో సేవలు అందించారు. రేవంత్ రెడ్డిలాగా హరీశ్‌రావు ఓటుకు నోటు కేసులో పాలుపంచుకోలేదని అన్నారు. ఏదైనా చేసి దేంట్లోనైనా హరీశ్‌రావును ఇరికించాలని రేవంత్ రెడ్డి విశ్వ ప్రయత్నం చేశారు. రేవంత్ రెడ్డిని హామీలపై



ప్రశ్నిస్తున్నందుకే హరీష్ రావుపై కక్ష గట్టారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.ఎగవేతల రేవంత్ రెడ్డి అన్నందుకు మానకొండూరు పీఎస్‌లో కేసు పెట్టారు. యాదాద్రిలో రేవంత్ రుణ మాఫీ ఒట్టు పెట్టి మాట నిలుపుకోనందుకు హరీష్ రావు ప్రశ్నిస్తే అక్కడ కూడా కేసు పెట్టారు. ఇలా చిన్న చిన్న అంశాల్లో హరీశ్‌రావుపై కేసులు పెడుతున్నారు. పోలీసు ఉన్నతాధికారులు రేవంత్ అడుగులకు మడుగులొత్తుతున్నారు. పంజాగుట్ట కేసులో హరీశ్‌రావు దగ్గర కేవలం మూడు నెలలు పనిచేసిన వంశీని డీసీపీ చేసిన టార్చర్ అంతా ఇంతా కాదు. హరీశ్ రావు పేరు చెప్పాలని లేదంటే చంపేస్తామని డీసీపీ విజయ్ కుమార్ బెదిరించారు. నేను కూడా ఐపీఎస్ అధికారిగా పని చేశాను. సీఎంలు ఒత్తిడి చేసినంత మాత్రాన ఐపీఎస్ అధికారి పక్షపాతంతో వ్యవహరిస్తారా..? ఒత్తిడికి తలొగ్గలేమని చెప్పి విజయ్ కుమార్ లాంటి వాళ్ళు ఉద్యోగాలను వదిలివేయడం మంచిది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.చక్రధర్‌పై రకరకాల కేసులు ఉన్నాయి.

లైంగిక దాడి వంటి తీవ్ర నేరారోపణలు చక్రధర్‌పై ఉన్నాయి. 1900 మందిని ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన కేసు చక్రధర్‌పై ఉంది. కిడ్నాప్ కేసు కూడా చక్రధర్‌పై ఉంది. చక్రధర్ రేవంత్ ప్రోద్బలంతోనే హరీశ్‌రావుపై పంజాగుట్టలో కేసు పెట్టారు. మొదట హైకోర్టులో రిట్ వేసి చక్రధర్ విత్ డ్రా చేసుకున్నారు. ఆ తర్వాత పంజాగుట్టలో ఫిర్యాదు చేయగానే కొన్ని గంటల్లోనే హరీశ్‌రావుపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటి నుంచి హరీశ్‌రావు, ఆయన అనుచరగణంపై పోలీసులు కక్ష గట్టి వ్యవహరిస్తున్నారు అని ఆర్ఎస్పీ తెలిపారు.

# పోటీ నుంచి తప్పకున్న బిఆర్ఎస్

- జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఏకగ్రీవం

**హైదరాబాద్,ఫిబ్రవరి21( వెలుతురు):**
జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు నామినేషన్‌ను ఉపసంహరించుకోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. బలం లేకపోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీలో 15 మంది సభ్యులకు గాను 17 నామినేషన్లు దాఖలయ్యాయి. ఎఐఎంఐ నుంచి 8 మంది, కాంగ్రెస్ నుంచి ఏడుగురు, బీఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు తమ నామినేషన్‌ను విత్‌డ్రా చేసుకున్నారు. దీంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. 15 మంది స్టాండింగ్ కమిటీలో ఎంఐఎం నుంచి 8, కాంగ్రెస్ నుంచి 7 సభ్యులు ఉండనున్నారు.గతంలో బీఆర్ఎస్ నుంచి ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్ వేయగా....అధిష్టానం ఆదేశంతో నామినేషన్లు విత్ డ్రా చేసుకున్నారు. గత పదేళ్లుగా స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అవుతూ వస్తున్నాయి. అలాగే గత పదేళ్లలో తొలిసారి కాంగ్రెస్ కార్పొరేటర్లు స్టాండింగ్ కమిటీలో చోటు దక్కించు కున్నారు. ఃూగా.. జీహెచ్ఎంసీలో మొత్తం 150 మంది కార్పొరేటర్లు ఉంటే అందులో 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులను ప్రతీ ఏడాది ఎన్నుకోవడం జరుగుతుంది. జీహెచ్ఎంసీలో పాలనాపరంగా, కొత్త ప్రాజెక్ట్‌లకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోవాలని అనుకున్నా మేయర్, డిప్యూటీ మేయర్ అనంతరం ఈ 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎంతో కీలకం. గడిచిన పదేళ్ల వ్యవధిలో ఇప్పటి వరకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు జరగలేదు. ప్రతీసారి కూడా ఎన్నికలు ఏకగ్రీవంగా జరుగుతూనే ఉంది. ఈ సారి కూడా సంఖ్యాబలం లేకపోవడంతో బీఆర్ఎస్ కార్పొరేటర్లు తప్పుకోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది.

## ఇంజనీరింగ్ విద్యార్థుల నైపుణ్యత పెంపునకు బాహ సే ఇండియా

**హైదరాబాద్,ఫిబ్రవరి21( వెలుతురు):**
ఇంజినీరింగ్ విద్యార్థుల్లో నైపుణ్యతకు అద్దంపట్టే బాహ సే ఇండియా 2025 మళ్లీ వచ్చేసింది. సృజనకు పదు సుపెట్టి డిజైను రూపకల్పన చేసి తయారుచేసిన వాహనాలతో రయ్ రయ్ అంటూ దూసుకెళ్లే సమయం మరోసారి రానే వచ్చింది. శ్రీవిష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ సహకారంతో సొసైటీ ఆఫ్ ఆటోమోటివ్ ఇంజినీర్స్ (ఎస్ఏఈ) ఆధ్వర్యం లో నేటి నుంచి 25 వరకూ జరిగే బీవీ రాజు ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వేదికైంది. నార్త్ జరిగే బహ సే ఇండియా తెలంగాణలో వరుసగా రెండోసారి నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. బేగంపేటలోని హెూటల్ టూరిజం ప్లాజాలో బాహ సే ఇండియా నిర్వాహక కమిటీ అధ్యక్షుడు బాలరాజు సుబ్రహ్మణ్యం. కశ్మీర్ నుంచి కన్యా కుమారి వరకూ అన్ని రాష్ట్రాల నుంచి 85 టీమ్లలు పోటీ పడనున్నాయి. ఒక్కో టీమ్ లో 20-30 మంది విద్యార్థులు చొప్పున దాదాపు 2,500 మంది హాజరుకానున్నారు. ఎల క్లిక్ వాహనాలు, హైడ్రోజన్, సీఎన్బీ, పెట్రోల్, డీజిల్ ఆధా రీత వాహనాలను తయారుచేసి ప్రతిభను చాటనున్నారు. ఈ సారి ఈ-వాహనాలకు ప్రాధాన్యతనివ్వనున్న నేపథ్యం లో 'ఫ్యూజన్ 4 ఫ్యూచర్' థీమ్ నిర్వహిస్తున్నారు. ఏడాది పొడవునా విద్యార్థులు చేసిన కృషిని ట్రాక్పై పరీక్షించుకోనున్నారు.. దాదాపు 60 ప్రముఖ వాహన కంపెనీల ప్రతిని ధులు హాజరై నైపుణ్యత కలిగిన విద్యార్థులకు ప్లేస్మెంట్ ఇవ్వనున్నారు.

# సంపాదకీయం..

## నేతల విద్యుత్ పాపాలు !

మసిపూసి మారేడుకాయ చందంగా ఇప్పుడు విద్యుత్ వ్యవస్థ తయారయ్యింది. పట్టణం, గ్రామాల్లో విద్యుత్ కోతలతో రైతులు, సామాన్య ప్రజానీకం నిత్యం కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉంది. అప్పుడే సమస్యలు తీరుతాయి. గత కెసిఆర్ ప్రభుత్వం నిరంతర విద్యుత్ పేరుతో ఊదరొగట్టింది. అప్పులు చేసి విద్యుత రంగాన్ని కుప్పచేసిన వారు ఇప్పుడు మొసలు కన్నీరు కారుస్తు న్నారు నిజానికి విద్యుత్ బిల్లులు,విద్యుత్ కోతలు ముందునుంచీ తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల్లో వివిధ విద్యుత్ సమస్యలు వేధిస్తున్నాయి. గతంలో ప్రభుత్వాలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోలేదు.లోపాలు బయటకు రాకుండా... లోపాల వార్తలను ప్రచురించ కుండా కట్టడి చేయించింది. ఇప్పుడేమో గతంలో అధికారంలో ఉన్న పార్టీ గగ్గోలు పెడుతున్నది. విద్యుత్ అందక ఆందోళనలు చేసిన రైతులు అప్పుడూ ఉన్నారు.. ఇప్పుడు కూడా ఉన్నారు. ఇప్పుడు అవే వార్తలను బలంగా ప్రచారం చేస్తున్న తీరు గత పాలకుల దుర్నీతిని తెలియ చేస్తోంది. తెలంగాణలో బెటర్‌మెంట్ ఛార్జీలతో షాక్‌లు ఇచ్చారు. విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచేశారు. ఇక ఎపిలో వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించడంతో పాటు..విద్యుత్ కోతలు ఆందోళనకు గురి చేస్తున్నాయి.. ఛార్జీల పెంపు ఇప్పటికే తడిసి మోపెడు చేశారు. తెలంగాణలో 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పినా నష్టాలను తట్టుకోలేని విధంగా తయారు చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు ఆందోళన కలిగించేలా ఉన్నాయి. వినియోగదారులకు దిమ్మతిరిగేల బిల్లులు వస్తున్నాయి. ఒక్కసారిగా వేల రూపాయల విద్యుత్ బిల్లులు చూసి వినియోగదారులు షాక్‌కు గురవుతున్నారు. కోలుకోలేని విధంగా విద్యుత్ చార్జీలు అప్పుడే పెంచేసారు.. విద్యుత్ వినియోగంలో పెరిగిన లోడ్‌కు సంబంధించి డెవలప్‌మెంట్ చార్జీల రూపంలో సెక్యూరిటీ డిపాజిట్‌లు వసూలు చేయడం వంటివన్నీ చేసేశారు. దీనిని కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సవరించాల్సి ఉంది. కిలోవాట్ లోడ్ జీఎస్‌టీతో కలుపుకుని సుమారు రూ.1500 డెవలప్‌మెంట్ చార్జీలు వడ్డించినట్లు నాటి విద్యుత్‌శాఖ అధికారులు చెప్పారు. బాయిలకాడ మీటర్లు పెట్టమని చెబుతూ వచ్చిన కెసిఆర్..ఇలా గృహ వినియోగ దారులపై ఎడాపెడా ఛార్జీలు వేసి ముక్కు పిండి వసూలు చేయించారు. ఘనత వహించిన పాలకుల కాలంలో వందల్లో వచ్చే బిల్లులు వేల రూపాయల్లో వచ్చాయి. వివిధ ఛార్జీల పేరుతో అదనపు బాదుడు సామాన్య, మధ్య తరగతి ప్రజలను షాక్‌కు గురిచేసాయి. వీటిని సవరించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఎపిలో కూడా జగన్ హయాంలో విద్యుత్ చార్జీల భారం మోపారు. వాటిని కూడా అధికారంలోకి వచ్చిన టిడిపి సవరించడం లేదు. ఇళ్లలో ప్రతినెల రూ.200 నుంచి రూ.500లోపు విద్యుత్ బిల్లులు వస్తుండేవి. డెవలప్‌మెంట్ చార్జీలు ఒక్కసారి మాత్రమే వస్తాయని అవి తప్పనిసరిగా కట్టాల్సి ఉంటుందని విద్యుత్‌శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ భారం ఇప్పటికీ పడుతూనే ఉంది. ఇక ఎపిలో పరిస్థితి మరోలా ఉంది. పల్లెల్లో ఎప్పుడంటే అప్పుడు విద్యుత్ కట్ అవుతోంది. 9గంటల వ్యవసాయ విద్యుత్ అమలు కావడం లేదని రైతులు వాపోతున్నారు. విద్యుత్ కోసం రాత్రిళ్లు రైతులు పొలాల వద్ద పడిగాపులు పడుతున్నారు. లోడ్ పెరగడమే కారణం అంటున్న అధికారులు జిల్లాల్లో అనధికార విద్యుత్ కోతలు అమలు చేస్తున్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందో ... ఎప్పుడు పోతుందో తెలియక ప్రజలు అల్లాడుతున్నారు. ముఖ్యంగా సమాచారం ఇచ్చేవారు లేకపోవడం తో విద్యుత్ మోటార్ల వద్ద రైతులకు కాలం గడుపుతున్నారు. వేసవి ప్రారంభం కాకుండానే ఇలా ఉంటే మున్ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల కాలం కావడంతో పట్టించుకునే వారు కరువయ్యారు. చిన్న పరిశ్రమలకూ విద్యుత్ కష్టాలు తప్పడం లేదు. పూర్తిస్థాయిలో వరిసాగుకు నీరు అందటం లేదు. రాత్రిపూట ఫీడర్లు, సబ్‌స్టేషన్ల వారీగా కరెంటు ఇవ్వడంతో రైతులు వంతుల వారీగా రాత్రిపూటే పొలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఇకపోతే గ్రామీణ ప్రాంతాల్లో అనధికార విద్యుత్ కోతలను అమలు చేశారు. ముఖ్యంగా విద్యుత్ వినియోగం అనూహ్యంగా పెరిగిన సందర్భాల్లో గృహ విద్యుత్ వినియోగదారులకు సాయంత్రం, రాత్రి సమయాల్లో గంటనుంచి రెండుగంటల పాటు అనధికార కోతలు విధిస్తున్నారు. విద్యుత్ లోడ్ పెరిగిన సమయంలో అందుకు అనుగుణంగా డివిజన్ల వారీగా కోతలు విధిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ కోతలు మరింత పెరిగే అవకాశముందని అధికార వర్గాల సమాచారం. వ్యవసాయ సర్వీసులకూ గంటనుంచి రెండు గంటలపాటు అనధికార కోతలు అమలు చేస్తున్నారు. వ్యవసాయ అవసరాలకు పగటిపూట 9 గంటల పాటు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్న ప్రభుత్వ ప్రకటనలు క్షేత్రస్థాయిలో అమలు కావటం లేదు. పరిశ్రమలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండటం లేదని చెబుతున్నప్పటికీ చిన్నతరహా పరిశ్రమలకు కోతల బెడద తప్పటం లేదు. దీనితో రైతులకు తీవ్ర ఇక్కట్లు తప్పడం లేదు. రబీలో మొక్కజొన్న, జొన్న పంటలూ అధికంగా సాగు చేస్తున్నారు. ఈ పరిస్థితిలో 5గంటలకే కుదిస్తే ఎలాగని రైతులు మండిపడుతున్నారు. గ్రామీణ ప్రాంతంలో 5 గంటల నుంచి 8 గంటలపాటు విద్యుత్ కోత విధిస్తున్నారు. దీంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. వ్యవసాయపంపు సెట్లకు ఉదయం 9గంటల విద్యుత్ సరఫరా చేయాల్సివుంది. అది సక్రమంగా అమలు కాకపోవడంతో మొక్కజొన్న, తెల్లజొన్న, అపరాల సాగుకు వ్యయ ప్రయాసలకోర్చి నీరు పెట్టుకోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. పట్టణ ప్రాతాల్లో రోజుమార్చి రోజు ఏదో ఒక ప్రాంతంలో విద్యుత్ లైన్ల మరమ్మతులు చేస్తున్నారు. దీనితో ఐదు గంటలపాటు సరఫరా నిలిపివేస్తున్నారు. వేసవి ప్రారంభం ముందే కోతలు మొదలయ్యాయని ముందు ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# మళ్లీ వస్తున్నాయి మట్టి పాత్రలు !!

మట్టి నుంచి వచ్చాం.. దాని నుంచే మనుగడ నేర్చుకున్నాం.. దాన్ని మరిచినా భేషుగ్గా బతగ్గలం అనుకున్నాం. కానీ కాలం గిర్రున తిరిగి మళ్లీ మట్టిని మన వంటింటికి చేర్చుతున్నట్టుంది.

విద్యుత్ కుక్కర్లు, నాన్‌స్టిక్ ప్యాన్‌లు, స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రల ఆర్టిఫిషియల్ రోజులకి గుడ్‌బై చెబుతూ... మట్టి పాత్రల్లో వంట చేసుకొని ఆహా అని కొందరు అంటున్నారు

మన తాతల కాలమంతా మట్టి చుట్టే తిరిగింది. పంటల నుంచి వంటల దాకా అంతా అప్పట్లో మట్టిని నమ్ముకునే జీవనం సాగించారు. అయితే కాలక్రమంలో మనిషి కొత్త 'పాత్ర'ల్లోకి మళ్లాడు. దాదాపుగా మట్టి పాత్రల్లో వంట అనేది మరిచిపోయాడు. అలాంటి పరిస్థితుల్లో మళ్లీ మట్టికి జీవం వచ్చింది. సహజమైన జీవన విధానం ద్వారా కలిగే లాభాలు అర్థం చేసుకున్న కొందరు ఆధునికులు మళ్లీ పాత రోజుల్ని గుర్తు చేస్తున్నారు.

మట్టి పాత్రలనగానే కుండలు తప్ప మరేం గుర్తుకు రావు. కానీ మారుతున్న ఆలోచనా ధోరణులకు అనుగుణంగా మట్టితో చేసిన అన్ని రకాల వంట పాత్రలు నగరంలో దొరుకుతున్నాయి. మట్టితో తయారు చేసిన కుక్కర్లు, కడాయిలు, ప్యాన్‌లు, జగ్గులు, గ్లాసులు, కప్‌లు.. ఇలా వంటింటి సామాన్లన్నీ ఇప్పుడు విరివిగా లభ్యమవుతున్నాయి.

ఆన్‌లైన్‌లోనూ ఈ పాత్రల అమ్మకాలు జోరుగా సాగుతుండడం విశేషం. సిటీలో సహజ పద్ధతులంటే ఖర్చుతో కూడిన వ్యవహారమనే ఆలోచన ముందుగా కలుగుతుంది. అయితే వీటి విషయంలో ఇది సరికాదంటున్నారు, మట్టి పాత్రల్లో వంట అలవాటైన వారు తయారైన మట్టి పాత్రలు సేకరించుతారు, ఇవేవీ ఖరీదైనవి కాదని చెబుతున్నారు. అలాగే వీటిలో చేసే



వంట అందించే లాభాలతో పోలిస్తే.. ఆ ఖర్చు అసలు లెక్కలోకి రాదంటున్నారు. మట్టి పాత్రలతో కాలుష్యం ఉత్పన్నం కాదు. మెటల్‌తో పోలిస్తే వీటిలో ఆహారం మెల్లిగా, సమంగా ఉడుకుతుంది. మట్టికి సహజంగా హీలింగ్ ఎనర్జీ ఉంటుంది. మన మూడ్‌ని దానంతట అదే మార్చే గుణం మట్టికి ఉందని పరిశోధనల్లో తేలింది. మనం డిప్రెస్‌డ్‌గా ఉన్నప్పుడు మట్టికి దగ్గరగా చేసే ఏ పనైనా మూడ్‌ని ఇట్టే మార్చేయటం గమనించొచ్చు. అంతెందుకు ఇప్పుడు ప్రకృతి వైద్య విధానాల్లోనూ మట్టి వినియోగం ప్రాధాన్యత తెలిసిందే. మట్టి పాత్రల్లో వంటే కాదు.. అందులో ఆహారం తినడం, కాఫీ తాగడం కూడా రుచిగా, కొత్తగా ఉంటుంది అంటున్నారు ఈ పాత్రలు అలవాటైన వాళ్లు. ఇప్పుడు మార్కెట్లో నల్ల, టెర్రకోట మట్టి పాత్రలు లభిస్తున్నాయి. వీటిలో క్షార గుణం ఉండటం వల్ల ఆహారానికి కొత్త, ఇంపైన రుచి వస్తుందంటారు. బొమ్మిడాయిల కూర రాత్రి మట్టి పాత్రలో వండి తర్వాత రోజూ తింటే ఆ రుచి చాలా గొప్పగా ఉంటుందని మాంసహారులు పేర్కొంటారు ఈ పాత్రల తయారీదారులు. వీటిలో పులుసు, పప్పు, మాంసాహారం ఇలా ఏది వండినా రుచి, వాసన రెట్టింపవుతుంది. పైగా నూనె ఎక్కువ వేయాల్సిన అవసరం లేదు.

వీటి వాడకంలో కొంత జాగ్రత్త అవసరం. అలాగే ఈ పాత్రలను శుభ్రం చేయడానికి డిటర్జెంట్‌లు వాడకూడదు. నిమ్మకాయ, చింతపండు, వేడి నీళ్లు, కొబ్బరి పీచులతో క్లీన్ చేయాలి. పాత్రలు వేడిగా ఉన్నప్పుడు శుభ్రం చేసినా, ఆదరాబాదరాగా వాడిన పగిలి పోయే ప్రమాదం ఉంది.

# బీసీల ఛుట్టూనే రాజకీయం

హైదరాబాద్,, ఫిబ్రవరి 21 ( వెలుతురు )

తెలంగాణలో రాజకీయాలు బీసీల చుట్టూనే తిరుగుతున్నాయా? అధికార కాంగ్రెస్ పార్టీ వేసిన అస్త్రానికి విపక్షాల్లో వణుకు మొదలైందా? అదే జరిగితే తమ పరిస్థితి ఏంటని నేతలు ఎందుకంటున్నారు? వచ్చే ఎన్నికలు బీసీల చుట్టూనే రాజకీయాలు తిరుగుతాయా? అదే జరిగితే బీఆర్ఎస్ పరిస్థితి ఏంటనేది అసలు చర్చ. దీనిపై హైకమాండ్ నుంచి నేతలకు ఎలాంటి సంకేతాలు వచ్చాయి?రాజకీయాల్లో ఎత్తుకు పైఎత్తులు వేయాలి. సమయం, సందర్భంగా వ్యవహరించిన వారు మాత్రమే నిలదొక్కుకుంటారు. లేకుంటే వెనుకబడిపోవడం ఖాయం. తెలంగాణలో రాజకీయాలు ఇప్పుడు బీసీల చుట్టూనే తిరుగుతోంది. కాంగ్రెస్ ప్లాన్ ప్రకారం బీసీలకు రాజ్యాధికారం కావాలనే పట్టుబడుతున్నారు ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ. ఈ క్రమంలో తెలంగాణలో ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏడాదిలోపు కులగణన చేపట్టారు. రాష్ట్ర జనాభాలో బీసీలు 56 శాతం ఉందని నివేదిక తేల్చింది.తెలంగాణకు భవిష్యత్తులో బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి అవుతాడని బయటపెట్టారు టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్. రాష్ట్రానికి బీసీ వ్యక్తిని సీఎం చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఐదేళ్లు కొనసాగుతారని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికలు బీసీల చుట్టూనే తిరుగుతాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుందామని ఓబీసీ సెల్ కార్యవర్గ సభ్యులకు పిలుపునిచ్చారు ఆయన.ఈ వ్యవహారంపై మిగతా రాజకీయ




పార్టీల్లో చర్చ మొదలైంది. 2014 ఎన్నికల్లో బీసీ వ్యక్తి సీఎం అనే నినాదాన్ని ఎత్తుకుంది టీడీపీ. ఆ సమయంలో టీడీపీకి బాగానే సీట్లు వచ్చాయి. ఇక 2023 నాటికి వద్దాం. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో నల్గొండలో జరిగిన బహిరంగ సభలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ వ్యక్తి సీఎం అవుతారని చెప్పుకొచ్చారు ఆయన.కాంగ్రెస్‌ను దెబ్బకొట్టడానికి అప్పట్లో ఈ ఫార్ములాను అమిత్ షా ఉపయోగించారనే ప్రచారం సాగింది. ప్రస్తుతానికి వచ్చేద్దాం.. రాహుల్‌గాంధీ మొదటి నుంచి బీసీ నినాదం ఎత్తుకున్నారు. ఈ విషయంలో బీజేపీ తర్జన భర్జన పడుతోంది. ఏం చెయ్యాలో తికమక పడుతోంది. కనీసం కాంగ్రెస్ డిమాండ్ చేస్తున్నట్లుగా కులగణన చేయడానికి ముందుకు రావడంలేదు. ఇక బీఆర్ఎస్ విషయానికొద్దాం. టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ చేసిన కామెంట్స్ బీఆర్ఎస్‌లో అప్పుడే అలజడి మొదలైనట్టు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాబోయే రోజుల్లో కాబోయే ముఖ్యమంత్రి బీసీయేనని చెప్పడంతో ఒక్కసారిగా నేతలు షాకయ్యారు. దీనిపై ఏ ఒక్కరూ నోరు ఎత్తకూడదని సంకేతాలు వెళ్లినట్టు ప్రచారం మొదలైపోయింది.2014 ఎన్నికల్లో తెలంగాణ వస్తే దళితుడ్ని సీఎం చేస్తామని కేసీఆర్ పదేపదే చెప్పుకొచ్చారు. గడిచిన పదేళ్లు బీఆర్ఎస్ పాలనలో బీసీ, మహిళలకు సరైన ప్రాధాన్యత దక్కలేదని చాలామంది నేతల మాట. ప్రస్తుతం టీపీసీసీ చీఫ్ విసిరిన బీసీ బాణం.. అప్పుడే ఆ పార్టీలో చర్చకు దారితీసిందని సమాచారం. మరి జాతీయ పార్టీల మాదిరిగా బీఆర్ఎస్ పార్టీ కూడా బీసీ నినాదం ఎత్తుకుంటుందా? అన్నదే అసలు పాయింట్. మొత్తానికి కాంగ్రెస్ ట్రాప్‌లో కారు పడినట్టేనని అంటున్నారు.

# హైడ్రా పోలీస్ స్టేషన్ రెడీ

హైదరాబాద్, ఫిబ్రవరి 21, ( వెలుతురు )

హైడ్రా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. హైడ్రా పేరు వింటేనే అక్రమదారులు భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే హైడ్రాకు ప్రభుత్వం రోజురోజుకీ మరింత బలాన్ని చేకూరుస్తోంది. ఆర్థికంగా ప్రభుత్వం ఫుల్ సపోర్టు చేస్తోంది. గతంలో హైడ్రాకు పోలీస్ స్టేషన్ కూడా అందుబాటులోకి రానుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. పోలీస్ స్టేషన్ ఏర్పాటు అయ్యాక హైడ్రాకు మరింత బలం చేకూరనుంది.మార్చి మొదటి వారంలో హైడ్రా పోలీస్ స్టేషన్ అందుబాటులోకి రానుంది. ఇప్పటికే హైడ్రా పోలీస్ స్టేషన్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. పోలీస్ స్టేషన్ కు సంబంధించిన అన్ని రకాల పనులు ఫిబ్రవరి చివరి వారంలోగా పూర్తి చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. దీంతో పోలీస్ స్టేషన్ లో కావాల్సిన సిబ్బంది గురించి కమిషనర్ ప్రభుత్వానికి లేఖ రాశారు. కావాల్సిన సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.హైడ్రాకు ఒక పోలీస్ స్టేషనే కాక వెబ్




సైట్, మొబైల్ యాప్ కూడా అందుబాటులోకి రానున్నాయి. హైడ్రాకు సంబంధించిన వెబ్ సైట్ , మొబైల్ యాప్ కూడా రూపొందించేందుకు ఇప్పటికే అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే వీటికి సంబంధించిన పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయి. మొబైల్ యాప్ లో చెరువులు, కుంటలు, ఎఫ్టీఎల్, బఫర్ జోన్ ల వివరాలను తెలియజేయనున్నారు. దీంతో భాగ్యనగర వాసులకు ఎలాంటి స్థలం కొనాలో ఈజీగా తెలుసుకోవచ్చు. ఎక్కడ ల్యాండ్ కొనకూడదో తెలుసుకోవచ్చు. హైడ్రా పోలీస్ స్టేషన్, వెబ్ సైట్, యాప్ సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించాలని నిర్ణయించారు. మార్చి ఫస్ట్ వీక్ లో ఈ మూడు అందుబాటులోకి రానున్నట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు.హైడ్రా ప్రధాన కార్యాలయానికి పైగా ప్యాలెస్ ను కేటాయించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ భవంతికి సంబంధించిన మరమ్మతులను హెచ్ఎండీఏ చేపడుతోంది. పైగా ప్యాలెస్ భవనానికి పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చింది. అయితే, ఈ మరమ్మతుల పనులు అన్నీ పూర్తి కావడానికి సంవత్సర కాలం పట్టే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. అలాగే రీజనల్ అఫీసులను కూడా ఏర్పాటు చేయనున్నారు.భాగ్యనగరానికి సంబంధించిన రీజినల్ కార్యాలయాన్ని బుద్ధ భవన్ లో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాచకొండకు సంబంధించిన రీజినల్ కార్యాలయాన్ని తార్నాకలోని పాత హెచ్ఎండీఏ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్నారు. సైబరాబాద్ కు సంబంధించిన రీజనల్ కార్యాలయాన్ని నానక్ రాం గూడలోని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్లో ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే వీటి పనులు ప్రారంభమయ్యాయి.

## స్మార్ట్ మీటర్ల ముప్ప పొంచే ఉంది

- మండిపడుతున్న లెఫ్ట్ పార్టీల నేతలు

విజయవాడ,ఫిబ్రవరి21( వెలుతురు ):

ఒక్కోసారి విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గుల వల్ల గృహోపకరణాలు పాడైపోతున్నాయి. అనధికార విద్యుత్ కోతలపై వినియోగదారులు విద్యుత్ కార్యాలయాలకు, ఫీజ్ కాల్ ఆఫీసుకు ఫోన్‌చేసినా సరైన సమాధానం రావడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోజూ 2 నుంచి 3 గంటలపాటు విద్యుత్ కోతలు విధిస్తున్నారు.పగలు, రాత్రి అనే తేడా లేకుండా అనధికార విద్యుత్ కోతను విధిస్తున్నారు. పగటిపూట నాలుగైదు దఫాలే కాకుండా రాత్రి కూడా గంటలపాటు విద్యుత్ కోత ఉంటోందని ప్రజలు వాపోతున్నారు. పేదలకు విద్యుత్ సబ్సిడీ ఎత్తివేయాలనే దుర్మార్గపు కుట్ర ఇందులో దాగి వుందని లెఫ్ట్ పార్టీలు ఆరోపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వంతో జరిగిన ఒప్పందం మేరకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ పంపులకు విద్యుత్ మీటర్లు ఇప్పటికే రాష్ట్రమంతా బిగిస్తున్నా...టిడిపి వచ్చాక దీనిపై స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు.వ్యవసాయానికి ఉచిత విద్యుత్ రాబోయే కాలంలో ఉండదు. రాష్ట్ర ప్రభుత్వం మీటర్లు బిగించినా ప్రభుత్వమే విద్యుత్ ఛార్జీలు భరిస్తుందనే మాటలు ఎంతో కాలం చెల్లవు. విద్యుత్ ఉత్పత్తి చేసే జెన్‌కోలు, డిస్కంల ప్రయివేటీకరణ జరిగితే దాని దుష్ఫలితాలు తీవ్రంగా ఉంటాయని లెఫ్ట్ నేతలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ప్రయివేటీకరణ విధానాలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇదిలావుంటే నెల్లూరు జిల్లాలోని శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్ అత్యాధునికమైన సూపర్ క్రిటికల్ సాంకేతిక నైపుణ్యంతో నడుస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని జెన్‌కో సంస్థ ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో పనిచేస్తున్నది. మరో 800 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో యూనిట్-3 నిర్మాణం 90 శాతం పూర్తి అయ్యింది. దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్‌కు నష్టాలు వస్తున్నాయనే పేరుతో ప్రయివేటుకు అప్పగించాలనడం దారుణం అని ప్రజలు, విపక్షాలు విమర్శిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బొగ్గు కొరతను సృష్టించి నష్టాలు వస్తున్నాయని నెపం వేస్తున్నదని టిడిపి ఆరోపిస్తోంది. ప్రభుత్వం తరపున డిస్కంలు ఇచ్చే ఆర్డర్‌ను బట్టి విద్యుత్ ఉత్పత్తి చేయాలి. ప్రైవేటీకరణ కారణంగా ప్రజలపై రాబోయే కాలంలో భారాలు తీవ్రంగా పడతాయని విమర్శలు ఉన్నాయి.గ్రామీణ ప్రాంతాల్లో గతంలో పంచాయతీలకోసం కొనుగోలు చేసిన మోటర్లు, పంపుసెట్లు మాయం చేశారని.... వీటిని రికవరీ చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడంలో అధికారులు చాలా నిర్లక్ష్యం చూపుతున్నారన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు సకాలంలో మరమ్మతులు చేయకపోవడంతో రైతులు పంటలను నష్టపోవాల్సి వస్తోందన్నారు.

# ప్రాథమిక స్థాయి విద్యార్థుల్లో గణిత సామర్థ్యాల పెంపు

- విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ యోగితా రాణా
- వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ
- ఏ ఐ లాబ్ల ద్వారా పైలట్ ప్రాజెక్ట్

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 21:** ఎఫ్ ఎల్ ఎన్ ఫండమెంటల్ లిటరసీ మరియు న్యూమరాసి ( ప్రాథమిక స్థాయి విద్యార్థులకు భాషా గణిత సామర్థ్యాల సాధన) కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాబ్ల ద్వారా పైలెట్ ప్రాజెక్టు చేపట్టడం కొరకు పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రాణా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,శుక్రవారం పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రాణా రాష్ట్రంలోని ఎంపిక కాబడిన 6 జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు మరియు జిల్లా విద్యాశాఖ అధికారి ఐ విజయ్ కుమారి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో



పాల్గొన్నారు.రాష్ట్రంలో చేపటనున్న ఈ పైలెట్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఎంపిక చేసిన ప్రాథమిక పాఠశాలలో కంప్యూటర్లను మరియుఇతరమౌలికసదుపాయాలను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా రాష్ట్ర విద్యాశాఖ ద్వారా అందజేసే ఎఫ్ ఎల్ ఎన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్ ద్వారా, పాఠశాలలో భాషా గణిత సామర్థ్యాలలో వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి ఈ ప్రత్యేకమైన టూల్ ద్వారా విద్యార్థులలో సామర్థ్యాలను పెంపొందించే దిశగా ఈ పైలెట్ ప్రాజెక్టు విజయవంతం చేయాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే కంప్యూటర్ లు అందుబాటులో ఉన్న పాఠశాలల్లో వెంటనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, మరికొన్ని పాఠశాలల్లో కూడా మౌలిక వసతులు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని వివరించారు.



# అనురాగ దంపతుల పురస్కారాలకు వేమూరి దంపతులు ఎంపిక...



**వెలుతురు, సిటీ కల్చరల్ 21 ఫిబ్రవరి :** సాహిత్య, సంగీతం రంగంలో విశే షంగా రాణిస్తున్న ప్రముఖ కవి వే మూరి అనంత రామకృష్ణశర్మ, ప్ర ముఖ లలిత సంగీత గాయని వే మూరి మంజుల దంపతులకు అను రాగ దంపతుల పురస్కారానికి ఎం పికయ్యారు. శిఖరం ఆర్ట్ థియేట ర్స్, రఘు అరికపూడి సేవా ట్రస్ట్ ఆ ధ్వర్యంలో కళాతపస్వి డా. కే.విశ్వ నాథ్ 95వ జయంతిని పురస్కరిం చుకొని ఈనెల 22న (నేడు) శనివారం సాయంత్రం 6 గంటలకు త్యాగరాయ గానసభలో పురస్కారాలను ప్రదా నం చేయనున్నట్లు నిర్వాహకులు కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవే త్త, పద్మశ్రీ పురస్కార గ్రహీత ఆచా ర్య కొలకలూరి ఇనాక్, తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ముఖ్య అతిథులుగా హాజరవగా వేదిక పై దైవాజ్ఞ శర్మ, చక్రపాణి, ప్రముఖు లు హాజరుకానున్నట్లు ఆయన తెలి పారు. గాయకులు లలిత రావు ని ర్వహణలో జంటనగరంలోని పలు వురు గాయని, గాయకులచే సీని సంగీత విభావరి ఉంటుందని ఆయ న తెలిపారు.

# మేలుకోటి పార్క్ అభివృద్ధి అంశంపై సీనియర్ సిటిజన్స్, వాకర్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 21:** శుక్రవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ లోని మేలుకోటి పార్క్ అభివృద్ధి అంశంపై హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ హెచ్ ఎం డి ఏ ఏ డి చక్రపాణి మేనేజర్ నాగేంద్రబాబు మరియు సీనియర్ ఆర్కిటెక్ట్ శ్రీవిద్యతో కలిసి అక్కడున్న సీనియర్ సిటిజన్స్ మరియు వాకర్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా వాకర్స్ పలు సూచనలు చేయడం జరిగింది అందులో ముఖ్యంగా పార్క్ మెయింటెనెన్స్ బాత్రూమ్స్ లెవలింగ్ గ్రౌండ్ మరియు సెక్యూరిటీ ఇష్యూలో హెచ్ఎండిఏ అధికారులకు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్, ప్రియ రాజ్ , సంజీవ్ రెడ్డి రమేష్, జైస్వాల్, సాయి, అజర్ పురుషోత్తం సందీప్ శేఖర్ హితేష్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజ్ పైపు లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్



**వెలుతురు, హయత్ నగర్, ఫిబ్రవరి 21:** హయత్ నగర్ డివిజన్ లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులను శుక్ర వారం నాడు స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్ లోని సత్య నగర్ కాలనీ లో జరుగుతున్న నూతన భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులను వేగవంతం పూర్తి చేస్తామని తెలిపారు, అలాగే భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని,పైప్ లైన్ నిర్మాణం లో సమీపంలో ఉన్న మంచి నీటి పైప్ లైన్ లకు ఎలాంటి అంతరాయం కలగకుండా పనులు నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ పైపు లైన్ పరిశీలన కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప ,జలమండలి సూపర్వైజర్ బాలు ,మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలపై ఎమ్మెల్యే రంగారెడ్డి కలిసిన రామదాస్ పల్లి గ్రామస్థులు

**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 21:**



శుక్ర వారం నాడు చింత పల్లి గూడ ,రాందాస్ పల్లి గ్రామాల ప్రజలు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ని ఆయన నివాసంలో కలిసి రాందాస్ పల్లి 3 వార్డ్,అనుబంధ గ్రామము చింత పల్లి గూడ గ్రామాలలో ఉన్న సమస్యలను మంచి నీటి సమస్య,వాటర్ ఫిల్టర్, మరియు అండర్ డ్రైనేజీ సమస్యలు,చింత పల్లి గూడ బస్ స్టాప్ గురించి మరియు ప్రభుత్వ పథకాలు గురించి అడిగి అలాగే ఇండ్లు,రేషన్ కార్డులు, మరియు ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు,ఏమ్ ఎల్ ఏ రంగారెడ్డి తన దృష్టి కి చింత పల్లి గూడ రాందాస్ పల్లి గ్రామాల ప్రజలు తీసుకు వచ్చిన సమస్యలను వెంటనే స్పందించి పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు, గతములో చింత పల్లి గూడ నుండి వయా రాందాస్ పల్లి టూ బ్రాహ్మణ పల్లి రోడ్డు వరకు 10 కోట్ల 50 లక్షల రూపాయలతో రోడ్డు పనులు చింత పల్లి గూడ చౌరస్తాలో రోడ్డు శంకుస్థాపన చేస్తున్నామనీ ఎమ్మెల్యే రంగారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు , ఈ కార్యక్రమములో పి ఏ సీ ఎస్ డైరెక్టర్ గుర్రం సుధాకర్ రెడ్డి, రాష్ట నాయకులు ఉక్కుల అశోక్, వాడల రాజు,జోగు శేఖర్, చెరుకూరి భిక్షపతి,జోగు నర్సింహ, ఉడుతల రవి, శేరి రమేష్, సొప్పరి నర్సింహ, వంగూరి శ్రీ రాములు, బుద్ధుల స్వామి,తోకటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు,

# నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయి ప్రాజెక్ట్ ఎక్స్పో

**గుండ్లపోచంపల్లి వెలుతురు ఫిబ్రవరి 21:** స్థానిక గుండ్లపోచంపల్లి పరిధిలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో "ఇగ్నైట్ 2కే 25" పేరిట జాతీయ స్థాయి ప్రాజెక్ట్ ఎక్స్పో ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెఎన్టియుహెచ్ ఐ.టి విభాగాధిపతి డా. వనమాల ఉమారాణి మరియు గౌరవ అతిథిగా సిబిఐటి ప్రిన్సిపాల్ శ్రీ డా. సి వి నర్సింహులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా జంట్రీ లాబ్స్ డైరెక్టర్, పి నరేంద్ర వర్మ, సిబిఐటి ఏఐ మరియు డిఎస్ ప్రొఫెసర్





డా. ఆర్ మదన మోహన్, ఐఏఆర్ఈ కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ డా. పి. గోవర్ధన్, ఎన్రిచ్ హెచ్ఐఎం సొల్యూషన్స్ హెచ్ ఆర్ కన్సల్టెంట్ శ్రీ విభ కళ్యాణి, గోకరాజు రంగరాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రొఫెసర్ పి గోపాల్ కృష్ణ, పేటెంట్ ఐపిఆర్ సొల్యూషన్స్ డైరెక్టర్ మరియు శాస్త్రవేత్త డా. ఎం శంకర్ రావు, ఎంఎల్ఆర్ఐటి ప్రొఫెసర్ డా. వి త్రిమూర్తులు హాజరయ్యారు. ఇందులో భాగంగా ముఖ్య అతిథి డా. ఉమ రాణి మాట్లాడుతూ, నేటి సమాజంలో ఎదురయ్యే సమస్యలను సమర్థవంతంగా ఎదురుకోగల సత్తా నేటి యువత కు ఉండాలని అందుకు తగ్గ ఆవిష్కరణలు ఎప్పటికప్పుడు జరగాలని తెలిపారు. అందుకు ఇలాంటి విజ్ఞాన ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. గౌరవ అతిథిగా విచ్చేసిన సిబిఐటి ప్రిన్సిపాల్ డా. సి వి నర్సింహులు మాట్లాడుతూ నేటి సమాజం ఎదురుకుంటున్న నిజ జీవిత సమస్యలను గుర్తించి వాటికి అనుగుణంగా సృజనాత్మక పరిష్కారాలు ఉండాలని అందుకు తగ్గ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, ఇటువంటి ప్రాజెక్ట్ ఎక్స్పోల వల్ల జ్ఞాన సముపార్జనే కాకుండా, నాయకత్వ లక్షణాలు కూడా మెరుగుపర్చుకోవడానికి ఇదొక సదవకాశం అని తెలిపారు. తదనంతరం కళాశాల కార్యదర్శి జె త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని తద్వారా నూతన ఆవిష్కరణలు జరుగుతాయని తెలిపారు. అనంతరం కళాశాల డైరెక్టర్ శ్రీ డా. ఏ మోహన్ మాట్లాడుతూ, నేడు జరిగిన ప్రాజెక్ట్ ఎక్స్పో వల్ల విజ్ఞార్జన జరుగుతుందని, అందువల్ల పరిశ్రమలు మరియు విద్యాసంస్థల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గిస్తుందని అందుకు తమ కళాశాలలో ఉన్న కేంద్ర గ్రంథాలయం కూడా ఎంతో సహకరించగలదని తెలిపారు. తదుపరి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డా. ఆర్ లోకనాథం మాట్లాడుతూ, ఈ సదవకాశాన్ని అందరు ఉపయోగించావుకోవాలని, విద్యార్థుల ప్రతిభ వెలికితీసేందుకు, వర్ధమాన ఇంజనీర్లకు వారి సృజనాత్మకత మరియు సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఈ కార్యక్రమం ఒక వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి నాలుగు రాష్ట్రాల 25 కళాశాలల నుండి 450 బృందాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. ఈ ప్రాజెక్ట్ ఎక్సపోలో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన శ్రీనిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విద్యార్థుల కు ప్రథమ బహుమతిగా పదివేల రూపాయల నగదు, ద్వితీయ స్థానం లో నిలిచిన నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు ఏడు వేల రూపాయల నగదు, తృతీయ స్థానం లో నిలిచిన గోకరాజు రంగరాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థులకు ఐదు వేల రూపాయల నగదు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమ సమన్వయకర్తలు డీన్ సీఎస్ఈ డా. డి మురళి, సీఎస్ఈ విభాగాధిపతి డా. జి రాము, ఎఫ్ఎంఈ విభాగాధిపతి కిరణ్మయి, ప్రొ. డా. డి వెంకట్రావు, ఈఈఈ విభాగాధిపతి డా. శశికళ, ప్రొ. డా. దిలీప్ రెడ్డి, ప్రొ. శ్రీ లక్ష్మి, మెకానికల్ విభాగాధిపతి అశోక్ కుమార్, ఎంబీఏ విభాగాధిపతి నాగరాజు, సివిల్ విభాగాధిపతి వెంకటేశ్, డీన్ ఐసిటి శ్రీనివాస్, ప్రొ. సౌమ్య, ప్రొ. వరప్రసాద్, జనరల్ మనగెర్ గోపాల్ రెడ్డి, ప్రొ. దినకరన్, రాజేష్ వివిధ విభాగపు అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి పూల రవీందర్ ను గెలిపించి బీసీలు చరిత్ర సృష్టించాలి

- జాజుల లింగంగౌడ్





బీసీ అభ్యర్థి పూల రవీందర్

**నల్లగొండ వెలుతురు ఫిబ్రవరి 21:** ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలే రేపటి భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయాలను శాసించనున్నాయని ఈ ఎన్నికల్లో పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థి పూల రవీందర్ ను బీసీలంత సంఘటితమై గెలిపిస్తే రెడ్ల రాజకీయాలకు అడ్డుకట్ట వేసి,రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి సీఎం కావడం ఖాయమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఐదు శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి ఉపాధ్యాయ సంఘాలు గెలుపు గుర్రాల పేరుతో కేవలం రెడ్లకు భీ ఫామ్ లు ఇచ్చాయని, బీసీలకు మాత్రం టికెట్లు ఇవ్వడానికి నిరాకరించారని, అందుకే ఈ ఎన్నికలలో నల్లగొండ, వరంగల్, ఖమ్మం నియోజక వర్గంలో రెడ్ల పాలనకు చరమగీతం పాడాలంటే ప్రస్తుతం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో "బీసీల ఓటు బీసీలకే వేసి" రెడ్ల రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలని ఉపాధ్యాయులకు లింగంగౌడ్ విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయ అభ్యర్థిగా బరిలో ఉన్న పూల రవీందర్ ను బీసీలంతా ఏకమై భారీ మెజార్టీతో గెలిపించి బీసీల రాజకీయ చైతన్యాన్ని, ఐక్యత ను చూపెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.పూల రవీందర్ గెలుపు బీసీ రాజకీయాలకు పెద్ద మలుపు అనీ అన్నారు.

## ఘనంగా మాతృభాషా దినోత్సవం.



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 21** కుంకుడుపాముల మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించడం జరిగింది. హెడ్మాస్టర్ పాల్వంచ హరికిషన్ మాట్లాడుతూ, ఏ భాష నేర్వాలన్నా అమ్మ భాషనే ఆధారమని అమ్మ భాషని నిర్లక్ష్యం చేయరాదని కోరారు.

## అదృశ్యమైన నలుగురు విద్యార్థుల ఆచూకీ లభ్యం

**హైదరాబాద్,ఫిబ్రవరి21( వెలుతురు ):** తప్పిపోయిన అంబర్పేట్ ప్రేమ్నగర్కు చెందిన నలుగురు విద్యార్థులు ఆచూకీ దొరికింది. ఈ నలుగురు బుధవారం సాయంత్రం అదృశ్యమైన సంగతి తెలిసిందే. దాదాపు 24 గంటల తర్వాత ఆ పిల్లల ఆచూకీ లభ్యం కావడంతో తల్లిదండ్రులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ నలుగురు విద్యార్థులు యాదగిరిగుట్టలోని తమ బంధువుల ఇంట్లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పిల్లలను హైదరాబాద్కు తీసుకొచ్చేందుకు అంబర్పేట్ పోలీసులు యాదగిరిగుట్టకు వెళ్లారు. ప్రేమ్నగర్కు చెందిన ఎండి అజమత్ అలీ(13), కొండ్పేట తేజ్నాథ్ రెడ్డి(13), నితీష్ చౌదరి(13), కోరే హర్ష వర్ధన్(13) నలుగురు ఎనిమిదో తరగతి చదువుతున్నారు. నలుగురు కలిసి బుధవారం నుంచి కన్పించకుండా పోయారు. వెంటనే అంబర్పేట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 21** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట తెలుగు శాఖ ఆధ్వర్యంలో, మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ, అమ్మ పాల నుండి సంక్రమించిన భాష మాతృభాష అని అలాంటి మాతృభాషను ఎవరు కూడా విస్మరించవద్దని, మాతృభాష తల్లిపాలవంటిదైతే పరభాష దాది పాల వంటిదని అన్నారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్ని భాషలు నేర్చుకున్నా మాతృభాష పట్ల అభిమానం కలిగి మాతృభాషలోనే మాట్లాడాలని అన్నారు. ఈ కార్యక్రమానికి



సమన్వయకర్తగా వ్యవహరించిన తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ, ఒక భాష కనుమరుగైతే దానితో పాటు ఆ భాష మాట్లాడే జాతి కూడా కనుమరుగవుతుంది. కాబట్టి నూతన విద్యా విధానంలో భాగంగా కనీసం ప్రాథమిక పాఠశాల స్థాయి వరకైనా మాతృభాషలో విద్యాబోధన జరిగేటట్లు చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జె.చినబాబు, డాక్టర్ సిహెచ్. వెంకట్ గౌడ్,ఎం.అనిత, డాక్టర్ డి.కిషన్, డాక్టర్ పి.బ్రహ్మం,డాక్టర్ ఎం. రవీందర్ రావు, టి.శ్రీనివాస్,ఎ. ఆంజనేయులు, ఓ.యాదగిరి,జె. నరేష్ తదితర అధ్యాపకులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో విద్యావ్యవస్థ సమస్యల పరిష్కారానికై
# బిజెపి అభ్యర్థిని గెలిపించండి

- బిజెపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రకాష్ రెడ్డి



**వెలుతురు చింతపల్లి ఫిబ్రవరి 21:**
చింతపల్లి మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని గోడుకొండ్ల, కుర్మేడు, కురంపల్లి, వింజమూరు పాఠశాలలో ఉపాధ్యాయ ఓటర్లను కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు కొరకు ఎన్నికల ప్రచారం చేయడం జరిగినది. అందులో భాగంగా కుర్మేడు ఎక్స్ రోడ్డు వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి సమ్మిడి ప్రకాష్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు మార్గదర్శకం వహించే దిశగా భారతదేశాన్ని



తీసుకపోతున్నటువంటి మన ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ ప్రజల ఆశీస్సులతో దేశంలో జరుగుతున్న ప్రతి ఎన్నికలలో విజయపథంలో వెళ_న్న సంగతి మనం చూస్తున్నాం, రాబోయే రోజుల్లో దక్షిణ భారత రాష్ట్రాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు తెలంగాణలో జరుగుతున్నటువంటి మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు, రాష్ట్రంలో ప్రధాన పార్టీలైన అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష టిఆర్ఎస్ అభ్యర్థులను పోటీలో నిలపకుండా ముందే ఓటమిని అంగీకరించారని ప్రజలలో ఆయా పార్టీలపై ఉన్న వ్యతిరేకత మరింత పెరగకుండా ఉండడానికి ఇది ఒక డ్రామా అని ఆయన ఎద్దేవా చేశారు. విజ్ఞులైన ఉపాధ్యాయులు రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని భారతీయ జనతా పార్టీ బలపరిచిన పులి సర్వోత్తమ్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సముద్రాల నగేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి చనమోని రాములు, సీనియర్ నాయకులు దావ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ఎరిగిశెట్టి అనిత,కనిగిరి గోవర్దన్,కుక్కడపు రామకృష్ణ, రాజేష్ సాగర్,బాల్ జంగయ్య గౌడ్,కట్ట సైదులు,గొడుగు శ్రీనివాస్ యాదవ్, కట్ట జంగయ్య, కట్ట బజారు మహేష్,గోవింద్ రాజు, దేవర ముఖేష్,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

## రాచకొండ మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు వాల్ పోస్టర్ ఆవిష్కరించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు ఫిబ్రవరి 21:**
సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని రాచకొండలో మహా శివరాత్రిని పురస్కరించుకొని బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్లకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మునగాల రమణారెడ్డి దాతలుగా నిలిచారు. ఈ నేపథ్యంలో పోస్టర్లను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వారి నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంటు నాయకులు చల్లూరు మురళీధర్ రెడ్డి,నారాయణపురం సింగిల్ విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి అక్బర్ అలీ,ఉప్పల లింగస్వామి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,నోముల మాధవరెడ్డి,బిక్షపతి నాయక్,కార్యదర్శి ఏపూరి సతీష్,మాజీ ఎంపీపీ బుజ్జి నాయక్,రాజప్ప కమిటీ అధ్యక్షులు కృష్ణ కుమార్ యాదవ్,ప్రధాన కార్యదర్శి సూరపెల్లి వెంకటేశం,అంజిరెడ్డి,గాలయ్య,కిషన్ నాయక్,రఘు నాయక్,రిపోర్టర్ సింగం కృష్ణ,తదితరులు,పాల్గొన్నారు.

## గ్రామసభ తీర్మానం లేకుండా సిసి రోడ్లు నిర్మాణం

**వనపర్తి వెలుతురు ఫిబ్రవరి 21:**





వనపర్తి రూరల్ మండలం చిమనగుంటపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా పాత ఊర్లో సీసీ రోడ్లు నిర్మాణము అవసరం ఉన్నా కూడా అట్టి ప్రాంతంలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టకుండా కొత్తగా ఒక ఇల్లు రెండిళ్ళు ఉన్న ఏరియాలో సిసి రోడ్ల నిర్మాణము గ్రామపంచాయతీ సెక్రటరీ మరియు గ్రామ స్పెషల్ ఆఫీసర్ అనుమతితో గ్రామసభ తీర్మానం లేకుండా సిసి రోడ్లు నిర్మిస్తున్నారు. కావున ఇలాంటి రోడ్లను ఎలాంటి గ్రామసభ తీర్మానాలు లేకుండా ఒక పార్టీకి సంబంధించిన నాయకుల మాటలు విని గ్రామపంచాయతీ సెక్రటరీ మరియు స్పెషల్ ఆఫీసర్ గారు ఆ పార్టీకి సంబంధించిన వారు ఎక్కడ చెబితే అవసరం లేని చోట కూడా సిసి రోడ్ల నిర్మాణము చేపడుతున్నారు. కావున అట్టి రోడ్డు నిర్మాణాలను ఆపుచేసి అవసరమున్న పాత ఊరి ప్రాంతంలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టగలరని అధికారులను మరియు కలెక్టర్ గార్లను కోరుచున్నాము వాకిటి సుదర్శన్, డి సత్యనారాయణ రావు,కందూరు చిన్నయ్య, వాకిటి నీలేందర్,కర్ణ,ము మధు లక్ష్మికాంత్ రెడ్డి జయపాల్ రెడ్డి ఎం కుమార్ గ్రామ ప్రజలు ఈ నిర్మాణాన్ని వ్యతిరేకించిన వారిలో ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన
# హామీల అమలు కోసం ఉద్యమం

- స్థానిక సంస్థల్లో, నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్స్ సాధన కోసం పోరాటం
- బడ్జెట్లో వికలాంగులకు నిధులు పెంచాలి
- ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం ఉద్యమించాలి
- ఎన్ పీ ఆర్డీ 15వ ఆవిర్భావ దినోత్సవ జెండా ఆవిష్కరణలో వక్తలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 21**
రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీల అమలు కోసం,స్థానిక సంస్థల్లో, నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్స్ సాధన కోసం పోరాటలు ఉధృతం చేస్తామని,ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసంఉద్యమించాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ రామన్నపేట మండల కేంద్రం తో పాటు వెల్లంకి గ్రామంలో ఎన్ పి ఆర్ డి 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ రాష్ట్ర ఉపాధ్యక్షులు జండా ఎగిరే చేశారు. ఈ సందర్భంగా ఎన్ పి ఆర్ డి రాష్ట్ర ఉపాధ్యక్షులు వనం ఉపేందర్ మాట్లాడుతూ జాలి, దయ, కరుణ మాకొద్దు, మా హక్కులు మాకు కావాలి, అంటూ దేశ వ్యాప్తంగా వికలాంగులను ఐక్యం చేయడానికి 2010ఫిబ్రవరి 21-22 తేదీల్లో ఎల్ పి ఆర్ డి కలకత్తా పట్టణంలో ఏర్పడిందని,ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం వికలాంగులను సమీకరించి పోరాటాలు చేస్తుందని అన్నారు. పార్లమెంట్ వేదికగా వికలాంగుల సమస్యలను చర్చించి అనేక సమస్యలను పరిష్కారం చేసేందుకు కృషి చేసిందని అన్నారు. 2016 RPD చట్టం సాధన, అంత్యోదయ రేషన్ కార్డ్స్,రైల్వేలో సౌకర్యాలు, సామూహిక ప్రాంతాలు అవరోధ రహితంగా మార్చడం, నేషనల్ ఇన్స్టిట్యూట్ విలీననికి వ్యతిరేకంగా పోరాటాలు చేసి విజయాలు సాధించిందని అన్నారు. మహిళా వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం సమరశిల పోరాటాలు చేసిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందుతున్నాయని అన్నారు. పెన్షన్ పెంపుతో పాటు స్థానిక సంస్థల్లో, నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్స్ సాధన కోసం పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు. బడ్జెట్లో నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని బడ్జెట్ను సవరించి 5శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రయివేట్ పరిశ్రమలలో వికలాంగులకు 5శాతం ఉద్యోగాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి రామన్నపేట మండల గౌరవ అధ్యక్షులు బొడ్డుపల్లి వెంకటేశం మండల ఉపాధ్యక్షులు నాగు నరసింహ మండల నాయకులు పున్న శ్రీధర్ నోముల రవి వర్మ శివ ఉదయ్ బీరప్ప మల్లమ్మ కోనూరు వెంకటేశం కే శీను నరసింహ వెల్లంకి గ్రామ నాయకులు తాటిపాముల జంగయ్య ఆవనగంటి నాగేష్ గూని నరసింహ జెల్లా ఉపేందర్ జెల్లా శ్రీరాములు మూడ నరసమ్మ మూడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి
# పోలీసులు- మీకోసం
### - డీసీపీ రాజేష్ చంద్ర



**వెలుతురు, యాదాద్రి భువనగిరి జిల్లా, ఫిబ్రవరి 21:**
వేసవి వేడికి చాలా మంది ఆరు బయట లేదా ఇంటి ధాబా పైన పడుకోవడం జరుగుతుంది. గత ఏడాది ఈ సమయం లో ఆరుబయట నిద్రిస్తున్న మహిళల మెడలోంచి పుస్తెల తాడు లాక్కొన్ని స్నాచర్స్ చాలా ఇబ్బందికరమైన వాతావరణం సృష్టించడం జరిగింది. ఇది అరికట్టాలంటే అది కేవలం ప్రతి గ్రామ వాలంటీర్ మరియు గ్రామ యువత చేతిలో ఉందని యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ రాజేష్ చంద్ర అన్నారు, జిల్లాలో రాత్రిళ్ల కర్రలతో మీ ఊర్లో మరియు కాలనీ లో గ్రామ వాలంటీర్ లు తిరగాలి,ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరిగిన వెంటనే మీ పోలీస్ స్టేషన్ కి గానీ 100 నంబర్కు డయల్ చేయాలి. ఆరు బయట పడుకునే వాళ్లు కనీస జాగ్రత్తలు తీసుకోవాలి. విలువైన చైన్లు ఇంట్లో పెట్టి తాళం వేసుకోవాలి, లేదా చీర కొంగుతో జాగ్రత్తపర్చుకోవాలి ఇళ్లకు తాళం వేసి జాగ్రత్తగా దాచాలి ఏదైనా సంఘటన జరిగితే వెంటనే గట్టిగా అరవాలి ,తద్వారా గామ వాలంటీర్లను అలెర్ట్ చేయాలన్న సూచనలను డీసీపీ రాజేష్ చంద్ర ప్రజలకు తెలియజేశారు, అలాగే మీ గ్రామాన్ని మరియు మండలాన్ని రక్షించడం లో పోలీసులకు ప్రజలు సహకరించండి అని డీసీపీ రాజేష్ చంద్ర కోరారు ,

## వెలుతురు పేపర్ క్యాలెండర్ ఆవిష్కరణ




**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 21 :**
నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద వెలుతురు దినపత్రిక నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్.. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రావణ్ కుమార్ కృష్ణ సుకుమార్ వెలుతురు పేపర్ రిపోర్టర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు...

## కాంగ్రెస్ ఎన్నుకున్న రోజే ప్రజలు బోర్ల పడ్డారు

- బొక్క మాధవరెడ్డి రైతుబంధు
- సమితి మాజీ మండల అధ్యక్షులు రామన్నపేట

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 21**



మాయమాటలు నమ్మి కాంగ్రెస్ ని ఎన్నుకున్న రోజే ప్రజలు బోర్లా పడ్డారు. రైతులు కునోటికొచ్చిన హామీలిచ్చిన కాంగ్రెస్ పార్టీ, కొత్తది చేయడం పక్కకి పెట్టు,ఉన్నది ఉన్నట్టు నడపడం కూడా చేత కావడం లేదు. మొన్నటి దాకా ఎండాకాలంలో, పొంగిపొరిన చెరువులు నేడు ఎందుకు వెలవెలబోతున్నాయి. తెలంగాణలో భూగర్భ జలాలు పెరిగాయి. అని కేంద్ర జల సంఘమే ప్రకటించిన చోట,నేడు ఎందుకని భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. రాజకీయ దుష్ప్రచారంతో, కాళేశ్వరం ప్రాజెక్టు మీద నిందలు వేస్తూ, చెరువులు రిజర్వాయర్లు నింపకుండా, కాంగ్రెస్ సాగించిన సర్కస్ డ్రామాలు నేడు యావత్ తెలంగాణ నీటి కష్టాలని అనుభవించబోతుంది. ఓ పక్క కృష్ణా నీళ్ళని, పక్క రాష్ట్రం దోచుకుపోతున్న సప్పుడు లేదు. ఇంకో పక్క కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్లు ఎత్తిపొయ్యక అడుగంటిన భూగర్భ జలాలు, లక్షల ఎకరాల్లో, పంటలు ఎండిపోయి రైతాంగం ఆగమాగవడం ఎంతో దూరంలో లేదు. కాంగ్రెస్ ఓడిపోవడం మళ్లీ తెలంగాణ రావడం ఖాయం. మళ్లీ కేసీఆర్ రావాలి. జై తెలంగాణ.

## శ్రీ భక్త మార్కండేయ మహా దేవాలయ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 21 :**
నారాయణఖేడ్ పట్టణ శివారులోని వెంకటాపూర్ చౌరస్తా లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ భక్త మార్కండేయ మహాదేవాలయ ప్రారంభోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి శేఖర్ రెడ్డిలకు శుక్రవారం ఎమ్మెల్యే ఇంట్లో నారాయణఖేడ్ పద్మశాలి సంఘం, కుల పెద్దలు, వైదిక పురోహితులు బ్రహ్మశ్రీ గురురాజు శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా పద్మశాలి కుల బాంధవులు మాట్లాడుతూ మార్చి నెల మూడు నుండి ఆరవ తేదీ వరకు నిర్వహించనున్న మార్కండేయ మహా దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మార్కండేయ మహర్షి ఆశీస్సులు పొందాలని కోరారు.



# శ్రీ భక్త మార్కండేయ మహా దేవాలయ ప్రారంభోత్సవానికి మంత్రికి ఆహ్వానం



**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 21 :**
నారాయణఖేడ్ పట్టణ శివారులోని వెంకటాపూర్ చౌరస్తా లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ భక్త మార్కండేయ మహాదేవాలయ ప్రారంభోత్సవ వేడుకలకు పాల్గొనాల్సిందిగా నారాయణఖేడ్ పద్మశాలి కుల బాంధవులు,ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ లతో కలిసి శుక్రవారం సంగారెడ్డిలో హెల్త్ మినిస్టర్ దామోదర్ రాజ నరసింహకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా పద్మశాలి కుల బాంధవులు మాట్లాడుతూ మార్చి నెల మూడు నుండి ఆరవ తేదీ వరకు నారాయణఖేడ్లో అంగరంగ వైభవంగా నిర్వహించనున్న మార్కండేయ మహా దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మార్కండేయ మహర్షి ఆశీస్సులు పొందాలని కోరారు.

# పత్తి కొనుగోలు పున: ప్రారంభం

- జిల్లా మార్కెటింగ్ అధికారి మొహ్మద్ షాబొద్దీన్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 21**
మంచిర్యాల జిల్లాలో సి.సి.ఐ. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధరతో పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా మార్కెటింగ్ అధికారి మొహ్మద్ షాబొద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఆధార్ ఆథరైజేషన్ ఓ.టి.పి. సర్వర్ నిర్వహణలో సాంకేతిక సమస్య కారణంగా నిలిపివేసిన పత్తి కొనుగోలు ప్రక్రియను ఈ నెల 22వ తేదీ నుండి పున:ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమం దృష్ట్యా జిల్లా అధికార యంత్రాంగం సి.సి.ఐ. వారికి పత్తి కొనుగోలు సమస్యపై వివరించగా సి.సి.ఐ. వారి అనుమతితో జిల్లాలో పత్తి కొనుగోలు జరుగుతుందని తెలిపారు. రైతులు వారికి కేటాయించిన టోకెన్ ప్రకారంగా ఆయా నిర్ణీత తేదీలలో తేమ శాతం, నిబంధనల ప్రకారం పత్తిని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని తెలిపారు. పత్తి రైతులు తామే స్వయంగా కొనుగోలు కేంద్రాలకు వచ్చి నేరుగా తమ పంటను సి.సి.ఐ. వారికి విక్రయించాలని, ఆధార్ గుర్తింపు కోసం వేలిముద్ర స్కాన్ చేయించుకోవాలని తెలిపారు.

# జిల్లాను భయపెడుతున్న పెద్దపులి

- నెల రోజులుగా మంచిర్యాల జిల్లాలో మకాం



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 21**
మంచిర్యాల జిల్లాలో గత నెల రోజుల నుండి పెద్దపులి పంచరిస్తుంది. మొదట బెల్లంపల్లి నియోజకవర్గంలోని కన్నాల, కాసిపేట, పెద్దనపల్లి, బుగ్గ గూడెం, వారి పేట, లక్ష్మీపూర్, తాండూర్, కర్షల ఘట్టం, మాదారం లో 20 రోజులు పాటు సంచరించి అదే బెల్లంపల్లి నియోజకవర్గంలోని చర్లపల్లి, తాళ్ల గురజాల, మాల గురజాల మీదుగా నేన్నెల మండలంలోని చిత్తాపూర్, అవడం, గంగారం, కాజీపల్లి, దాంపూర్ గ్రామాలలో సంచరిస్తుంది. ఈరోజు దాంపూర్ అడవి ప్రాంతంలో ఒక రైతుకు చెందిన గేదెను చంపి తింటున్నట్లు అటవీ శాఖ అధికారులు ధ్రువీకరించారు. పరిసర ప్రాంత గ్రామ ప్రజలు చెను లోకి గాని మేకల కాపరులు అడవిలోకి వెళ్ళవద్దు అంటూ ఆ ఆ గ్రామాలలో డప్పు చాటింపు చేశారు.

# ట్రంప్ ఆరోపణలపై కూపీ లాగుతున్న ప్రభుత్వం

- ఎన్నికల ఖర్చు వ్యవహారంపై దృష్టి సారించిన అధికారులు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి21( వెలుతురు ):**
భారత్‌లో ఎవరినో గెలిపించడానికి గత అధ్యక్షుడు జో బైడెన్ రూ.182 కోట్ల నిధులను కేటాయించారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారయి. దీనిపై ప్రభుత్వం కూపీ లాగే పనిలో పడింది. ఈ వ్యవహారంపై తాజాగా భారత ప్రభుత్వం స్పందించింది. ఓటింగ్‌ను పెంచడం ద్వారా భారత ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు యూఎస్‌ఎయిడ్ ప్రయత్నించిందనే వార్తలు తీవ్ర కలవరపాటుకు గురిచేస్తున్నాయని పేర్కొంది. దీనిపై సంబంధిత విభాగాలు దృష్టి సారించాయని వెల్లడించింది. యూఎస్ కార్యకలాపాలు, నిధులకు సంబంధించి అమెరికా ప్రభుత్వ యంత్రాంగం వెల్లడించిన సమాచారాన్ని చూశాం. అవి తీవ్ర కలవరపాటుకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా భారత అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యం ఆందోళనలకు దారితీశాయి. ఈ దశలో దీనిపై బహిరంగంగా మాట్లాడటం తొందరపాటే అవుతుంది. సంబంధిత అధికారులు ఈ వ్యవహారాన్ని పరిశీలిస్తున్నారు. పూర్తి సమాచారం వచ్చిన తర్వాతే దీనిపై మరిన్ని వివరాలు వెల్లడిస్తాం‘ అని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ వెల్లడించారు.ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత వివిధ దేశాలకు అమెరికా చేసే సాయంపై పునఃసమీక్ష చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగా యూఎస్ఎయిడ్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ క్రమంలో భారత్‌లో ఓటింగ్ శాతం పెంచేందుకు 21 మిలియన్ డాలర్లు యూఎస్ఎయిడ్ ఖర్చు చేసిందనే విషయాన్ని డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ఆ దేశంలో మరెవర్నో గెలిపించేందుకు వారు (బైడెన్ ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ) ప్రయత్నించినట్లు అర్థమవుతోందన్న ఆయన.. ఈ విషయాన్ని భారత్‌కు తప్పనిసరిగా తెలియజేయాలన్నారు.

## బీజేపీ కార్యకర్తలారా ఎమ్మెల్సీ ఎన్నికల్లో

# మీ దమ్ము చూపించండి

- స్థానిక ఎన్నికల్లో మిమ్ముల్ని గెలిపించే బాధ్యత తీసుకుంటాం
- బీజేపీ ఒక్కసారైనా తెలంగాణలో అధికారంలోకి తీసుకురావడమే మన లక్ష్యం...
- అందుకోసం ఎంతో మంది ప్రాణాలను పోగొట్టుకున్నారు
- నక్సలైట్ల తూటాలకు ఎదురొడ్డి పోరాడిన చరిత్ర బీజేపీ నాయకులది
- బీసీల్లో ముస్లింలను కలిపి బిల్లు పంపితే ఆమోదించే ప్రసక్తే లేదు...
- పెద్దపల్లిలో బీజేపీ పచ్చీస్ ప్రభారీ సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు..
- మాజీ ఎమ్మెల్యే రామక్రిష్ణారెడ్డి నివాసానికి వెళ్లిన బండి సంజయ్
- స్థానిక నేతలతో కలిసి అక్కడే భోజనం చేసిన సంజయ్

**పెద్దపల్లి వెలుతురు ఫిబ్రవరి 21:**
ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ సర్వే చూసినా బీజేపీ బలపర్చిన అభ్యర్థుల విజయం తథ్యమని చెబుతున్నాయని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. ఈ ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలంతా తమ పౌరుషాన్ని, దమ్ము చూపాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపిస్తే.... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా గెలిపించే బాధ్యత తీసుకుంటామని పునరుద్ఘాటించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన్ గార్డెన్స్ లో బీజేపీ పచ్చీస్ ప్రభారీ





(25 మిం ఓటర్లకు ఒక ఇంచార్జ్)ల సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, కాశీపేట లింగయ్య, గుజ్జుల రామక్రిష్ణారెడ్డి, బీజేపీ టీచర్, గ్రాడ్యుయేట్ అభ్యర్థులు మల్క కొమరయ్య, చిన్నమైల్ అంజిరెడ్డి, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... తెలంగాణలో బీజేపీని ఒక్కసారైనా అధికారంలోకి తీసుకురావాలని లక్షలాది మంది కార్యకర్తలు కల కంటున్నారని, ఎంతో మంది ఆ కల నెరవేరకుండానే చనిపోయారని చెప్పారు. ఈసారి బీజేపీని తెలంగాణలో అధికారంలోకి తీసుకురావడమే తన లక్ష్యమన్నారు. నక్సలైట్ల తూటాలకు ఎదురొడ్డి పోరాడిన చరిత్ర బీజేపీ నాయకులకే ఉందన్నారు. పెద్దపల్లి జిల్లాలోనూ గుజ్జుల రామక్రిష్ణారెడ్డి, దుగ్యాల ప్రదీప్ రావు, కాశీపేట లింగయ్య, కోమాల అంజనేయులు వంటి వారిని చంపాలని నక్సలైట్లు పెద్ద పోస్టర్లు కూడా వేశారని గుర్తు చేశారు. అయినా భయపడకుండా నక్సలైట్లకు ఎదురొడ్డి పోరాడి కాషాయ జెండాను రెపరెపలాడించారని చెప్పారు.

బీసీలకు రిజర్వేషన్ల పేరుతో ముస్లింలను బీసీ జాబితాలో చేర్చడాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. "మనకు గోత్రం, జన్మ నామం, జన్మ నక్షత్రం ఉంటుంది. మొల దారం కట్టుకుంటాం. మన సంప్రదాయాలు వేరు.. మరి హిందువుల జాబితాలో ముస్లింలను ఎట్లా కలుపుతారు? ఒకవైపు బీసీ జనాభాను తగ్గించి చూపుతున్నారు. ఇంకోవైపు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్ప అందులో 10 శాతం ముస్లింలకే ఇస్తున్నారు.. బీసీలకు ద్రోహం చేస్తుంటే ఎట్లా ఊరుకుంటాం. అందుకే బీసీ జాబితాలో ముస్లింలను కలిపి బిల్లు పంపితే కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదు. వెనక్కు తిరిగి పంపుతాం. ముస్లింలను మినహాయించిన తరువాతే బీసీ బిల్లును ఆమోదిస్తాం...

సమావేశానంతరం గుజ్జుల రామక్రిష్ణారెడ్డి ఆహ్వానం మేరకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పెద్దపల్లిలోని ఆయన నివాసానికి వెళ్లారు. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, బీజేపీ టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులతోపాటు స్థానిక నాయకులతో కలిసి బండి సంజయ్ భోజనం చేశారు.





# మంచినీటి సమస్యపై దృష్టి పెట్టాలి

**రంగారెడ్డి,ఫిబ్రవరి21( వెలుతురు):**

వేసవి తొంగి చూస్తున్నందున ఇప్పటికే గ్రామాల్లో నీటి సమస్యలు మొదలయ్యాయని, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక నేతలు అన్నారు. ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి గ్రామానికి నీటి సరఫరా చేమాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ఓవర్ హెడ్ ట్యాంకుల వద్ద మురుగునీరు నిల్వకుండా, లైన్‌మెన్, వాటర్ గ్రిడ్, ఆర్‌డబ్ల్యూస్ అధికారులు పేర్లు, వారి సెల్ నెంబర్లు రాయవల్సిందిగా సూచించారు. నిర్మాణంలో ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాల్సిందిగా కోరారు. జిల్లా అధికారులు సమన్వయంతో పని చేస్తేనే ఇల్లా అభివృద్ధి ముందుకు సాగుతోందన్నారు.

# కనీస రహదారికినోచుకోని గిరి పల్లెలు

- **గూడాల్లో కానరాని మంచినీటి సౌకర్యం**



**భద్రాచలం,ఫిబ్రవరి21( వెలుతురు):**

జిల్లావ్యాప్తంగా అనేక గ్రామాల ప్రజలు నేటికీ రహదారి సౌకర్యానికి నోచుకోవడం లేదు. రాళ్లతో నిండిన బాటలతో నడక సాగిస్తూ నానా పాట్లు పడుతున్నారు. అనేక గ్రామాలకు కాలిబాటలు కూడా లేవు. నేటికీ డోలీలు ఆశ్రయిస్తున్నారు. గిరిజన గ్రామాలుఅనేకం రవాణాకు దూరంగా ఉన్నాయి. దీంతో ఇతర గ్రామాలకు వెళ్లడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సమయంలో ఇతర గ్రామాలకు వెళ్లాలన్నా, పంటలను విక్రయిద్దామన్నా కొండలను ఎక్కి దిగాల్సి వస్తుంది. రహదారి, తాగునీరు సౌకర్యం లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించాలని స్థానిక గిరిజన సంఘాలు కోరుతున్నాయి. అనేక గిరిజన గ్రామాల్లో నేటికీ విద్యుత్ సౌక్యం లేకుండా పోయింది. ఇలాంటి గ్రామాల్లో అభివృద్ధి మాటెలా ఉన్నా అక్కడికి చేరుకోవడానికి దారులు కూడా లేవు. గిరి ప్లలెలకు రహదారి, విద్యుత్తు సౌకర్యం కల్పించ డానికి కృషి చేయాలని ఆదివాసీలు కోరుతున్నారు. ఆయా గూడాల్లోని గ్రామాల్లో ఒక్కగానొక్క బోరు మాత్రమే ప్రజల నీటి అవసరాలను తీరుస్తోంది. అనేక గ్రామాల్లో ఇప్పటికీ చెలిమెలు, వాగు నీటితోనే గొంతు తడుపుకొంటున్నారు. గిరిజనుల గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కరవయ్యాయి. ప్రధానంగా అంటువ్యాధులు ప్రబలే ప్రమాదంతో పలుచోట్ల గ్రామీణులు నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తున్నారు. గ్రామాలకు నేటికీ రహదారుల లేక ప్రజలు ఇతర గ్రామాలకు రాకపోకలు సాగించడానికి నానా అవస్థలు పడుతున్నారు. దట్టమైన అడవుల్లో, మొనదేలిన రాళ్ల మధ్య నడుస్తూ బతుకుపోరాటం చేస్తున్నారు. ఇక చినుకు పడితే కాలు తీసి ముందుకు వేయలేని విధంగా బురద దారులు, వంతెనలు లేని అనేక గ్రామాల ప్రజలు వర్షాకాలం బాహ్య ప్రపంచానికి దూరం అవుతున్నారు. విద్యుత్ వెలుగులు, తాగు నీరు, రహదారులు వంటి సదుపా యాలు కొరవడిన గ్రామాల్లో ప్రజలు అవస్థలుపడటం పరిపాటిగా మారింది. ఓటర్లుగానే తప్పితే మనుషులుగా తమను నాయకులు గుర్తించడం లేదంటూ గిరిజనులు వాపోతున్నారు. కొండకొనలతో సహజీవనం చేస్తూ, మౌలిక సదుపాయాలు కొరవడి అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న పల్లెలపై నేతలు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

# మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలు లక్ష్యం

- **పటిష్టమైన పాలనకు 30 సూత్రాల ఎజెండా**
- **ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు అమలు**
- **వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

**అమరావతి,ఫిబ్రవరి21( వెలుతురు ):**

ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలు, వైద్య,ఆరోగ్య శాఖ పర్యవేక్షణ, పరిపాలనను పటిష్టం చేసే లక్ష్యంతో మంత్రి సత్యకుమార్ యాదవ్ 30 అంశాలతో కూడిన ఎజెండాను రూపొందించారు. ఆయా అంశలపై నిర్దిష్ట కాలపరిమితుల మేరకు నిరంతర ప్రయాస, పనితీరు, ఫలితాల సమీక్షలు జరపాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబును మంత్రి ఆదేశించారు. గతేడాది జూన్‌లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి ఆరోగ్య శాఖకు సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు నిర్వహించిన వివిధ సమీక్షా సమావేశాల్లో ఇచ్చిన ఆదేశాలు, ఆలోచనలు, వైద్య సేవలు, మంత్రిత్వ శాఖ పనితీరుపై మంత్రి సత్యకుమార్ యాదవ్ చేసిన సమీక్షల్లో వెల్లడైన అంశాల ఆధారంగా ఈ ఎజెండాను ఆయన రూపొందించారు. ఎజెండాలోని ప్రధానాంశాల మేరకు.. ఆరోగ్యరంగానికి సంబంధించి స్వర్ణాంధ్రప్రదేశ్-2047 విజన్ పత్రంలోని లక్ష్యాల్ని, మార్గాల్ని ప్రజలకు తెలిపి లక్ష్య సాధన ప్రయత్నంలో సంబంధిత అందర్నీ భాగస్వాములను చేయడం. వాట్సాప్ ద్వారా ప్రజలకందించే వైద్య సేవల్ని గుర్తించి తగు చర్యల్ని చేపట్టడం.. ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు త్వరితగతిన నిర్ణయాల్ని తీసుకునేందుకు అవసరమైన వికేంద్రీకరణ చేపట్టడం, వైద్య సేవల్లో కృత్రిమ మేథ పూర్తి వినియోగ అవకాశాల్ని గుర్తించి ఆమేరకు చర్యల్ని చేపట్టడం జరుగుతందన్నారు. డిజిటల్ వైద్య సేవల్ని విస్తృతం చేయడంతో పాటు... వైద్యులు, ఇతర సిబ్బంది ఖాళీలను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. వివిధ పథకాల కింద కేంద్ర ప్రభుత్వ సాయాన్ని రాబట్టడం, వివిధ విభాగాధిపతులు, వైద్యులు, అధికారుల పనితీరును నిస్పక్షపాతంగా ఫలితాల ప్రాతిపదికన మదింపు చేయడం, వివిధ స్థాయిల్లో జవాబుదారీతనం కోసం పటిష్ట చర్యలు, పర్యవేక్షణ అవసరమని గుర్తించామని అన్నారు. అవినీతిని అరికట్టడానికి పటిష్ట చర్యలు తీసుకుంటూ... విభాగాధిపతులు, వివిధ పథకాల నోడల్ అధికారులు పథకాల అమలు, పనితీరుపై నెలవారీ నివేదికల్ని అందించడం-వాటిని సమీక్షించడం జరుగుతందని మంత్రి అన్నారు. ప్రజల్లో సరైన శుభ్రత, ఆరోగ్యపు అలవాట్లను పెంచడానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం, రాష్ట్రం, దేశ విదేశాల్లో ఆరోగ్య సేవల తీరును మదింపు చేసి సేవల నాణ్యత, తీరు పెంచడానికి మంత్రిత్వ శాఖకు సలహాలిచ్చేందుకు వైద్య, ఆరోగ్యరంగ నిష్ణాతులతోసలహా /సంప్రదింపుల కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. ఆగస్టు నెలలో విడుదల చేసిన 30-సూత్రాల ప్రణాళిక మేరకు ప్రభుత్వాసుపత్రుల్లో ప్రగతిని నిరంతరం సమీక్షించడం,అన్నిఅసెంబ్లీ నియోజక వర్గాల్లో స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటు చేస్తామన్నారు. హైబ్రిడ్ విధానంలో రూ.25 లక్షల బీమాను డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా త్వరలో ప్రవేశపెట్టడం, పిపిపి విధానంలో 10 ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్వహణ దిశగా వేగవంతమైన చర్యల్ని చేపట్టడం ముఖ్యమని చెప్పారు. ఈ ఎజెండా అమలుపై వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ నెలవారీ సమీక్షలు నిర్వహిస్తామన్నారు.

# అభివృద్ధి నిరోధకుడు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

- **మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి విమర్శ**

**వెలుతురు, నిర్మల్ జిల్లా, ఫిబ్రవరి 21:**





శుక్రవారం నాడు సోన్ మండలం లో మాజీ మంత్రి అల్లోల ఇంద్ర కరణ్ రెడ్డి పర్యటించారు. దారి పొడవు నా వృధాగా పడి ఉన్న అమృత పథకం పైపులను చూసి మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి స్పందించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మల్ పట్టణ ప్రజల నీటితిప్పలను పరిష్కరించేందుకు అమృత పథకం కింద 62కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. యుద్ధ ప్రతిపాదికన పనులు చేపట్టవలసి ఉండగా ఆ పనులు ప్రారంభం కాకుండా ఎమ్మెల్యే ఏలేటి అడ్డుపడడం శోచనీయమన్నారు. ఈ కార్య క్రమంలో ఆయన వెంట ప్రముఖ వ్యాపారవేత్త అల్లోల మురళీధర్ రెడ్డి,నిర్మల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంబరి గంగాధర్, ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్, కృష్ణా ప్రసాద్ రెడ్డి, రమణారెడ్డి వినోద్ కుమార్, శ్రీకాంత్ యాదవ్, మాజీ ఎంపీటీసీ సంతోష్, నిర్మల్ మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు పోలాస మల్లేష్ మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

రెండు లక్షల రుణమాఫీ కాలేదంటూ గాంధీ భవన్ మెట్ల మీద వృద్ధ రైతు శుక్ర వారం నాడు ధర్నాకు దిగారు, తనకు న్యాయం జరిగే వరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు, అయితే ఈ విషయం పై ఆయనను కదలించగా తనది నల్గొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని శాలిగౌరారం తన పేరు కోట యాదగిరి గా తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే రైతు రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు, రేవంత్ రెడ్డి రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తానని మాతో ఓటు వేయించుకున్నారు. ఇప్పుడు రుణమాఫీ చేయకుండా అందరికి చేశామని ప్రచారం చేస్తున్నారని తనతో పాటు చాలా మందికి రుణ మాఫీ కాలేదని ఆరోపించారు, తనకు న్యాయం రావాల్సిన పెన్షన్, పంట బోనస్ కూడా రాలేదంటూ గాంధీ భవన్ మెట్ల మీద వృద్ధ రైతు యాదగిరి ధర్నా చేపట్టారు,

# బిజెపి ఎమ్మెల్సీల గెలుపుతోనే సమస్యల పరిష్కారం

- **బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 21**



రానున్న శాసన మండలి ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపిస్తేనే నిరుద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని, శాసన మండలిలో ప్రజల గొంతుక బలంగా వినిపించడానికి బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు. ఈ నెల 27 న జరగనున్న శాసన మండలి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య ను శాసన మండలికి పంపాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సిర్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి కొయ్యల ఏమాజి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ రోజు కాగజ్ నగర్ పట్టణంలో ఓటర్ల వద్దకు వెల్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాల్క కొమరయ్య బీజేపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని అన్నారు. శాసన మండలి లో ప్రజల గొంతుక వినిపించాలంటే వీరిని గెలిపించాలని కోరారు. డిగ్రీలు పూర్తి చేసుకొని ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న గ్రాడ్యుయేట్ ల సమస్యలు పరిష్కారం కావాలంటే బిజెపి ఎంఎల్ సి అభ్యర్థి అంజిరెడ్డి నీ గెలిపించాలని కోరారు. దేశంలో మోడీ నాయకత్వాన్ని బలపర్చడానికి బిజెపిని గెలిపించాలని అన్నారు. పట్టణ అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి అభ్యర్తించడం జరిగింది. ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులను కలిసి బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి వీరభద్ర చారి, దెబ్బట్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు కేశవరెడ్డి, మంచిర్యాల జిల్లా కార్యదర్శి గోవర్ధన్, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎం.ఎల్.సి. ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

- **రాష్ట్ర ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి**






**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 21**

మెదక్-నిజామాబాద్-కరీంనగర్ ఆదిలాబాద్ నియోజకవర్గాల పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎం.ఎల్.సి. పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఇతర అదనపు ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఈ నెల 27వ తేదీన జరగనున్న శాసనమండలి ఎన్నికల కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనలను పకడ్బందీగా అమలు చేస్తూ ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం ఎలాంటి ఉల్లంఘనలు జరగకుండా పర్యవేక్షించాలని తెలిపారు. ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గం?ల నుండి సాయంత్రం 4 గం॥ల వరకు జరుగునున్న పోలింగ్ ప్రక్రియలో భాగంగా అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సి.సి. కెమెరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో పాటు పోలింగ్ కేంద్రాలలో షామియానా, త్రాగునీరు, ఫర్నిచర్, వెలుతురు, ఫ్యాన్లు, వయోవృద్ధులు, దివ్యాంగులు, గర్భిణుల కొరకు ర్యాంప్లు, దివ్యాంగ ఓటర్లకు వీల్ చైర్ ఇతర అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ నెల 25వ తేదీలోగా ఓటరు సమాచార స్లిప్పులను పంపిణీ చేయాలని, ఎన్నికల ప్రక్రియ సజావు సాగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి పోలింగ్ రోజున పాటించవలసిన నియమాలపై అవగాహన కల్పించడంతో పాటు పోలింగ్ ప్రక్రియ ముగిసిన వెంటనే బ్యాలెట్ బాక్సులను బందోబస్తు మధ్య రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ కేంద్రానికి తరలించేందుకు అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎం.ఎల్.సి. ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలో పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 40 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 18 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీసు శాఖ సమన్వయంతో బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ప్రతి పోలింగ్ కేంద్రానికి 300 మీటర్ల వ్యాసార్థం పరిధిలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించి ఎలాంటి ప్రచార సంబంధిత అంశాలు లేకుండా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఓటర్లు, రిజిస్టర్లు, సంతకాలు, పరికరాలు ఇతర అన్ని అంశాలలో ఎన్నికల అధికారులు, సిబ్బందికి శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు అధికారుల సమన్వయంతో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఎ. భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, ఎన్నికల పర్యవేక్షకులు ప్రసాద్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విదేశాలతో పోలిస్తే పెట్రో ధరలు మనవద్దే తక్కువ

- **ఎపికి అనేక రంగాల్లో భారీగా కేటాయింపులు**
- **విజవాడ బడ్జెట్ రివ్యూలో కేంద్రమంత్రి హరదీప్ సింగ్ పూరి**

**విజయవాడ,ఫిబ్రవరి21( వెలుతురు ):**

పెట్రో ధరలపై కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హరదీప్ సింగ్ పూరి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. అలాగే పెట్రోలియం రేట్లు మిగతా దేశాలతో పోలిస్తే భారత్‌లో తగ్గాయన్నారు.. విజయవాడలో కేంద్ర బ్జడెట్ అవగాహన సమావేశానికి హాజరైన ఆయన.. ముందుగా మీడియాతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లను ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకారంలో కలిసానన్నారు.. ట్రంప్ తన మార్క్ చూపించాలనుకున్నా దున్నారు.. ఢిల్లీలో బీజేపీ సర్కార్ వచ్చింది.. బీహార్ లో కూడా గెలుస్తాం అని ధీమా వ్యక్తం చేశారు.. అయితే, కాంగ్రెస్ నేతల కామెంట్లపై స్పందించాల్సిన అవసరం లేదని హరదీప్ సింగ్ పూరి అన్నారు. 2022లో శ్రీకాకుళంలో నేచురల్ గ్యాస్ ప్రాజెక్టుకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు.. 2014 నుంచి మంచి నెట్‌వర్క్ ఏపీకి ఇచ్చాం.. శ్రీశైలం, సిహాచలం ఆలయాల అభివృద్ధికి ప్రసాద్ స్కీం కింద నిధులు ఇచ్చాం అని అన్నారు ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందజేస్తోందన్న ఆయన.. ఏపీకి డైనమిక్ సీఎం చంద్రబాబు ఉన్నారని ఉద్ఘాటించారు. ఆయన దూరదృష్టి, ముందుచూపుతో ఏపీని అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. సీఎం, డిప్యూటీ సీఎం.. రాష్ట్ర ప్రజల క్షేమం, అభివృద్ధి కోసం వారు ఎంతో కష్ట పడుతున్నారని తెలిపారు. మోడీ 3.0లో ఇది పూర్తి బడ్జెట్.. 4వ అతి పెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదగనుంది.. భారత్ లో ఎయిర్‌పోర్టులు 75 నుంచి 150కి పెరిగాయి? భారత్ వినియోగించే క్రూడ్ ఆయిల్ రోజుకు 5.5 మిలియన్ బ్యారల్స్ కు పెరిగింది.. మోడీ సారథ్యంలో భారతదేశ వైభవం విశ్వ వ్యాప్తం అయ్యింది.. ప్రపంచ దేశాలు మన భారత్ వైపు చూస్తున్నాయి.. దేశ ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలతో పాటు, ఉచితంగా బియ్యం ఇస్తున్నాం.. ఏపీని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కేంద్రం సహకారం అందిస్తుందన్నారు.. ఇరిగేషన్ ప్రాజెక్టులు, రాజధాని, పోర్ట్ ల నిర్మాణం కోసం నిధులు కేటాయించారు.. ప్రధానమంత్రి మోదీ ఎయిమ్స్ మంగళగిరిని జాతికి అంకితం చేశారు.. స్మార్ట్ సిటీస్ మిషన్ కింద అమరావతి, కాకినాడ, తిరుపతి, విశాఖపట్నం ఎంపిక చేశారు. ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కింద 3 ఇండస్ట్రియల్ కారిడార్లను అభివృద్ధి చేస్తున్నారు.. పోలవరం నీటిపారుదల ప్రాజెక్టుకు నిధులు సమకూర్చి, త్వరితగతిన పూర్తి చేస్తాం.. దేశవ్యాప్తంగా పౌర/రక్షణ రంగంలో 85 కొత్త కేంద్రీయ విద్యాలయాల్లో 8 ఆంధ్రప్రదేశ్ లో ఉన్నాయి.. ఏపీలోని దగదర్తి, భోగాపురం, ఓర్వకల్లు (కర్నూలు) వద్ద గ్రీన్‌ఫిల్డ్ విమానాశ్రయాలను ఏర్పాటుకు ఆమోదం తెలిపాం.. తిరుపతి, విజయవాడలోని విమానాశ్రయాలను అంతర్జాతీయ విమానాశ్రయాలుగా అభివృద్ధి చేస్తున్నాం.. ప్రధానమంత్రి మోడీ కడప విమానాశ్రయం కొత్త టెర్మినల్ భవనానికి శ్రీకారం చుట్టారు.. ఏపీలో 4,741 కి.మీ.కు పైగా జాతీయ రహదారులు నిర్మాణం చేశాం.. భారతమాల ప్రాజెక్ట్ కింద 5 గ్రీన్ ఫీల్డ్ కారిడార్లు నిర్మాణం.. భారతామాల పరియోజన దశ 1 కింద ఆంధ్రప్రదేశ్ లో 2,525 కి.మీ. జాతీయ రహదారి కారిడార్ల అభివృద్ధి. ఏపీలో 14,000 కోట్ల విలువైన బెంగళూరు- కడప-విజయవాడ ఎక్స్ ప్రెస్ హైవేలకు 14 ప్యాకేజీలకు శంకుస్థాపన చేశారు. 2024-25 కేంద్ర బ్జడెట్ లో రైల్వే రంగంలో మౌలిక సదుపాయాల కొరకు ఏపీకి రికార్డు స్థాయి కేటాయింపులు జరిగాయన్నారు. 2009-2014 నుండి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండింటికీ సగటు కేటాయింపు 886 కోట్లు.. 2024-25లో ఆంధ్రప్రదేశ్ కు కేటాయింపు 11 రెట్లు అదనంగా 9,417 కోట్లు.. ఎర్రుపాలెం అమరావతి మీదుగా నంబూరు మధ్య 57 కి.మీ.ల కొత్త లైన్ నిర్మాణం 5 సంవత్సరాలలో పూర్తి అవుతుంది.. ఏపీ 100 శాతం విద్యుదీకరణ చేయబడింది. ఏపీలో 6 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి.. 2014 నుండి 743 రైల్వే ÷÷-లఓల్గ÷వర్లు మరియు అండర్ బ్రిడ్జిలు నిర్మించబడ్డాయి.. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లో 73 రైల్వే స్టేషన్లను పునరుద్ధరిస్తున్నారు.. విశాఖపట్నంలో రూ.2 లక్షల కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు ప్రధాని శ్రీకారం చుట్టారు.. ఎయిమ్స్ మంగళగిరిలో సౌకర్యాలు,సేవలను మరింత విస్తరించారు.. వైద్య పరికరాలు మరియు బల్క్ డ్రగ్స్ కోసం ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకం కింద కాకినాడలో ప్రాజెక్టును ప్రారంభించారు .. అచ్యుతపురంలో ఇ÷ూఎ ఆసుపత్రికి శంకుస్థాపన చేశారు. ఇలా బ్జడెట్ లో కేటాయింపులు చేసినవే కాకుండా అదనంగా ఏపీ అభివృద్ధికి కేంద్రం పూర్తి సహకారం అందిస్తుందన్నారు.

## తాజ్ బంజారాకు జీహెచ్ఎంసి షాక్

- పన్ను కట్టనందుకు హోటల్ సీజ్



**హైదరాబాద్,ఫిబ్రవరి 21( వెలుతురు ):**
హైదరాబాద్ సిటీలో ఫేమస్ అయిన తాజ్ బంజారా హోటల్‌కు జీహెచ్ఎంసీ అధికారుల షాక్ ఇచ్చారు. హైదరాబాద్ బంజారాహిల్స్ తాజ్ బంజారా హోటల్‌ను జీహెచ్ఎంసీ అధికారులు సీజ్ చేశారు. గత రెండేళ్లుగా పన్ను చెల్లించకపోవడంతో ఈ మేరకు అధికారులు సీజ్ చేశారు. పన్ను చెల్లించాలని పలు మార్లు నోటీసులు ఇచ్చినా హోటల్ యాజమాన్యం స్పందించలేదు. దీంతో అధికారులు హోటల్‌ను సీజ్ చేశారు. మొత్తం రూ. కోటి 47 లక్షల టాక్స్ పెండింగ్ ఉందని, పన్ను చెల్లించాలని.. జీహెచ్ఎంసీ అధికారులు 5 సార్లు నోటీసులు ఇచ్చిన హోటల్ యాజమాన్యం స్పందించక పోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. గడిచిన రెండు సంవత్సరాలుగా హోటల్ నిర్వాహకులు జీహెచ్ఎంసీకి పన్ను బకాయలు చెల్లించలేదు. దీనిపై పలుమార్లు నోటీసులు ఇచ్చారు. అయినా హోటల్ నిర్వాహకుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. పరిస్థితి గమనించిన జీహెచ్ఎంసీ అధికారులు శుక్రవారం ఉదయం హోటల్‌ను సీజ్ చేశారు. హైదరాబాద్ సిటీలో ఫేమస్ అయిన.. నిత్యం బిజీగా ఉండే తాజ్ బంజారా హోటల్‌కు సెలబ్రెటీలు ఎక్కువగా వస్తుంటారు. క్రికెటర్లు ఎప్పుడు వచ్చినా ఈ హోటల్‌లో బస చేస్తుంటారు. అలాగే దేశంలోని కీలక రాజకీయనేతలు హైదరాబాద్ వచ్చినప్పుడు ఇక్కడే స్టే చేస్తారు. పార్టీ సమావేశాలకు అనుకూలంగా ఉండడంతో ఎక్కువ మంది ఈ హోటల్ వైపు మొగ్గుచూపుతారు. అటాంటి హోటల్ సీజ్ కావడం గమనార్హం..

## కృష్ణా యాజమాన్య బోర్డు భేటీ వాయిదా

- ఎపి హాజరకాక పోవడంతో నిర్ణయం

**హైదరాబాద్,ఫిబ్రవరి 21( వెలుతురు ):**
కృష్ణా నది యాజమాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసర సమావేశం వాయిదా పడింది. సమావేశానికి తాము హాజరుకాలేమని, వాయిదా వేయాలని ఏపీ అధికారులు కోరారు. దీంతో సమావేశాన్ని సోమవారానికి బోర్డు వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం 3.30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ మేరకు రెండు రాష్ట్రాలకు సమాచారం అందించామని అధికారులు వెల్లడించారు. కాగా, శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి కృష్ణా నీటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా తరలిస్తున్నదని, వెంటనే అడ్డుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేశారు. రెండు ప్రాజెక్టుల పరిధిలో 35 చోట్ల టెలిమెట్రీ పరికరాలు ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో బోర్డు చైర్మన్ అతుల్ జైన్ అధ్యక్షతన శుక్రవారం మధ్యాహ్నం సమావేశం ఏర్పాటు చేసింది. అయితే ఏపీ విజ్ఞప్తితో సమావేశం వాయిదాపడింది. అయితే కృష్ణా, గోదావరి జలాలను ఏపీ తరలించుకుపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించిన విషయం తెలసిందే. 666 టీఎంసీలకు గాను ఏపీ ఇప్పటికే 657 టీఎంసీలను వినియోగించుకున్నదని, తెలంగాణకు 343 టీఎంసీలకు గాను 220 టీఎంసీలు మాత్రమే వినియోగించుకోవడం ప్రభుత్వ అసమర్థతేనని మండిపడ్డారు. ఇప్పటికైనా సర్కారు కండ్లు తెరిచి రైతుల పంటలు కాపాడలంటే తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు నీటి విడుదలను వెంటనే బంద్ చేయించాలని డిమాండ్ చేశారు.

## దేశంలో సమస్యలపై కానరాని చిత్తశుద్ధి

- పరిష్కరించే చొరవ చూపని మోడీ
- విపక్షాల అనైక్యతే బలంగా రాజకీయం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి21( వెలుతురు ):**
దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు దిగి రావడంలేదు. ద్రవ్యోల్బణం అదుపు కావడం లేదు. గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధిని కాంక్షించిన ప్రజలు మూడోమారు నరేంద్రమోడీకి అధికారం అప్పగించారు. కానీ జరుగుతున్న దేమిటి..? ప్రజల ధన, మాన, ప్రాణాలకే రక్షణ కరువైపోయింది. దేశంలో అత్యాచారాలు, అరాచకాలకు అడ్డూ అదుపులేకుండా పోయింది. దేశంలో ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హవా నడుస్తోంది! ఆయన వ్యూహాల ముందు మిగతా పార్టీల వ్యూహాలు చెల్లకుండా పోతున్నాయి. తనకు తిరుగు లేదనే భావనతో ఆయన వ్యవహరిస్తున్నారు. ఎన్నిక ఏదైనా గెలుపు తమదేనని అంటున్నారు. ప్రజల సమస్యలపై నేరుగా చర్చించే అవకాశం లేకుండా చేస్తున్నారు. పార్టీలో దీనిపై చర్చ జరగడం లేదు. దేశంలో ఏం జరుగుతుందో తెలుసుకునే వీలు లేకుండా పోయింది. విదేశీ పర్యటనలకు ఇస్తున్న ప్రాధాన్యం దేశంలో సమస్యలు తెలుసుకోవడానికి ఇవ్వడం లేదు. సమస్యలను పరిష్కరించ గలిగామని, వాటిని అధిగమించామని భావిస్తున్నారు. అదేరీతిలో ప్రజలను నమ్మించడానికి ప్రధాని నరేంద్రమోడీ గత పదేళ్లుగా ప్రయత్నిస్తూనే ఉన్నారు. అందుకే ధరల పెరుగుదల, నిరుద్యోగం, జిఎస్టీ వంటి విషయాలను పార్లమెంటులో ప్రస్తావించి చర్చించే ధైర్యం నేటికీ చేయడంలేదు. వాటివల్ల కలిగిన నష్టాలను పూడ్చే ప్రయత్నం కూడా చేయడం లేదు. ఎవరూ ప్రశ్నించడానికి వీలుకాని భారీ బహిరంగసభల్లో మాత్రం అనర్గళంగా మాట్లాడుతూ విపక్షాలను దుమ్మెత్తి పోస్తుంటారు. అలాగే పార్లమెంటులో కూడా తన వాక్చాతుర్యాన్ని ప్రదర్శిస్తుంటారు. ఇతర దేశాల అగ్రనేతల ఆలింగనాల్లో సేదతీరుతున్న ప్రధాని మోడీకి దేశంలోని సమస్యలు అస్సలు కనిపించడం లేదు. సొంతపార్టీ నేతల చప్పట్లకు అలవాటు పడిన మోడీకి దేశంలోని ప్రజల ఇక్కట్లు వినిపించకపోవచ్చు. అందుకే సమస్యలు పరిష్కారం కాక ప్రజల్లో అసహనం రాజ్యమేలుతోంది. తాము కోరుకున్నదేమిటి? దేశంలో జరుగుతున్న దేమిటి? అనే ప్రశ్న క్రమేణా బలపడుతోంది. అభివృద్ధి పేరుతో, పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రధాని దేశాటనలు చేస్తూ దేశ సమస్యలను మాత్రం నడిబజారులో వదిలారు. రైతుల ఆత్మహత్యలు – ఆక్రందనలు, కార్మికుల ఆందోళనలు పట్టించుకోవడం లేదు. నల్లధనంపై పోరాటంలో తాము రాజకీయాలకు అతీతంగా నిర్ణయాలు తీసుకున్నామని అంటున్నారు. దేశంలో నల్లధనాన్ని, అవినీతిని నిర్మూలించడానికి పెద్దనోట్ల రద్దు నిర్ణయం తీసుకున్నట్లు ప్రధాని మోదీ పదేపదే చెప్పుకొచ్చారు. ఈ చర్య సత్ఫలితాలు ఇచ్చిందో లేదో మాత్రం చెప్పడం లేదు. నగదు రహిత లావాదేవీల నినాదం కూడా తెరవెనుకకు వెళ్లింది. ప్రజలకు సంబంధించిన విషయాలకన్నా ప్రభుత్వాన్ని నిలబెట్టుకునే ఆలోచనలే మోడీ ముందు ఎక్కువగా ఉంటాయి.

# అక్రమణ చెరలో దేవాలయ భూములు

- కోట్లు విలువ చేసే భూములకు పట్టాలు
- కదలని దేవాదాయ శాఖ అధికారులు



**నల్లగొండ,ఫిబ్రవరి21( వెలుతురు ):**
జిల్లాలో అనేక దేవాలయ భూములు ఆక్రమణకు గురయ్యాయి. కౌలుకు తీసుకున్న వారు కూడా చెల్లించడంలేదు. అలాగే అధికారులు కూడా గట్టిగా చర్యలు తీసుకోవడం లేదు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కూడా దేవాలయ భూములపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇంత జరుగుతన్నా దేవాదాయ శాఖ అధికారుల దృష్టి పెట్టడం లేదు. సర్వే నంబర్లు మార్చి రైతుబంధు సహా అనేక పథకాలు పొందారు. దేవాదాయ భూముల పక్కనే ఉన్న సర్వే నెంబర్ వేసి రిజిస్ట్రేషన్ చేయించుకొని రైతుబంధు పథకం కూడా పొందారు. భూములను స్వాధీనంచేస్తే ఆయా దేవాలయాల్లో దూప, దీప నైవేద్యాలతో పాటు మహోత్సవాలను నిర్వహించేందుకు అవకాశం లభిస్తుందని పూజారులు ఆశపడుతున్నారు. ఆత్మకూర్(ఎస్) మండలం కందగట్ల లక్ష్మీనర్సింహ్మస్వామి దేవాలయం పరిధిలో 654 ఎకరాల భూమి ఉంది. ముందుగా కౌలుకు చేశారు. ఆ తర్వాత కౌలు చెల్లించడం మానేశారు. ఏకంగా పక్కా భూముల సర్వే నెంబర్ వేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. దేవాలయం మొత్తం శిథిలావస్థకు చేరింది. అక్కడ దేవాలయ భూములను పరిరక్షించే వారు కరువయ్యారు. అర్వపల్లి మండల కేంద్రంలోని యోగానంద లక్ష్మీనర్సింహ్మస్వామి ఆలయం పరిధిలో 750 ఎకరాల భూమి ఉండగా 650 ఎకరాల భూమి కౌలుకు తీసుకొని సేద్యం చేస్తున్నారు. సంవత్సరానికి రూ.500 మాత్రమే చెల్లించి కౌలు చేస్తున్నారు. మరో 100 ఎకరాలు అక్రమణకు గురయ్యాయి. ఎంతోమంది ఇళ్లు కట్టుకొని నివాసముం టున్నారు. రిజిస్ట్రేషన్లు కూడా మారిపోయాయి. మోతె మండలం ఉంద్రుగొండ లక్ష్మీనర్సింహ్మస్వామి దేవాలయం కింద 100కు పైగా ఎకరాలు ఉండేది. కౌలుకు తీసుకున్న వారు ఏకంగా ఆక్రమించుకున్నారు. మద్దిరాల మండలం గోరెంట్ల వేంకటేశ్వరస్వామి, శివాలయాల కింద 150 ఎకరాల భూమి ఉంటే సుమారు 30 ఎకరాల భూమి అన్యాక్రాంతమైంది. నాగారం మండలంలోని ఫణిగిరి లక్ష్మీనర్సింహ్మస్వామి దేవాలయం, శ్రీరామ ఆలయానికి సంబంధించిన భూముల ను కూడా పట్టాలు చేసుకున్నట్లు సమాచారం. చివ్వెంల మండలం దురాజ్‌పల్లి లింగమంతుల స్వామి గుడి కింద 26 ఎకరాల దేవాలయ భూమి ఉండగా 15 గుంటలు సబ్‌స్టేషన్ నిర్మాణానికి అందజేశారు. అది పోనూ మిగిలిన భూమిలో 5 ఎకరాల దాకా అన్యాక్రాంతమైనట్లు తెలుస్తుంది. చివ్వెంల మండలం ఉంద్రుగొండ ఫారెస్టు భూమి 2వేల ఎకరాలకు పైగా ఉండగా 100 ఎకరాల దాకా చుట్టు పక్కలా వారు అక్రమించు కున్నారు. పెన్‌పహాడ్ మండలంలోని నాగులపహాడ్ త్రికుతేశ్వర దేవాలయం కింద 4 ఎకరాల భూమి ఉండాల్సి ఉంది. కేవలం ఎకరం మాత్రమే ఉంది. పక్కా రైతులు అక్రమించుకొని పట్టాలు చేయించు కున్నారు. హుజుర్‌నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలోని వేణుగోపాలస్వామి దేవాలయం పరిధిలో 650 ఎకరాలుంటే 350 మంది రైతులు సేద్యం చేస్తున్నారు. ఎకరానికి రైతులు రూ.3వేలు కౌలు చెల్లిస్తున్నారు. దీనిలో కూడా 100 ఎకరాలు అన్యాక్రాంత మైనట్లు తెలుస్తుంది. మోతె మండలంలోని ఉర్లుగొండ లక్ష్మీనర్సింహ్మస్వామి దేవాలయం పరిధిలో 80 ఎకరాల భూమి ఉండాలి. 15 ఎకరాల భూమి అన్యాక్రాంత మైంది. ఎస్సారెస్పీ కాల్వల కింద 6 ఎకరాల భూమి పోయింది. కౌలు కూడా కొంత మంది చెల్లించడం లేదని తెలుస్తుంది. అయితే వరుసగా విమర్శలు రావడంతో దేవాదాయ శాఖ ఇప్పుడిప్పుడే మేల్కొంటుంది. కబ్జాకు గురైన భూములను సంరక్షించు కోవాలని రాష్ట్ర వ్యాప్తంగా చర్యలు చేపట్టింది. దేవాలయాల సమీపంలో భూముల సర్వే నెంబర్లు బోర్డులపై రాసే కార్యక్రమం కొనసాగుతుంది. అక్రమించుకున్న వారు భూములను ఇవ్వకుంటే ఎండోమెంట్ ట్రిబ్యునల్ కోర్టుల్లో కేసులు నమోదు చేయాలని స్పష్టంగా ఆదేశాలు ఇచ్చారు.

# కేంద్ర వ్యవసాయ మంత్రితో మిర్చి సమస్యలు

- మిర్చికి రూ.11,600 పైగా మద్దతు ధర ఇవ్వాలి
- ఎగుమతులకు అనుగుణంగా అవకాశాలు
- అంతర్జాతీయంగా మిర్చికి మార్కెట్ కల్పించాలి
- శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో రామ్మోహన్ నాయుడు చర్చలు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21( వెలుతురు ):**
ఏపీలోని మిర్చి రైతులను ఆదుకోవాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కోరామని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. మిర్చికి రూ.11,600 పైగా మద్దతు ధర ఇవ్వాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేశామన్నారు. దిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కీలక సమావేశం అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. మిర్చి ఎగుమతులు, ఏపీ మిర్చికి అంతర్జాతీయ మార్కెట్ కల్పించే అంశంపై భేటీలో చర్చించామని అన్నారు. సమస్య చెప్పిన వెంటనే కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ స్పందించారు. ఎగుమతిదారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. మార్కెట్ ధర, ఉత్పత్తి ఖర్చుకు మధ్య తేడా పరిశీలిస్తామన్నారు. ఏపీలో మిర్చి రైతులు కష్టాల్లో ఉన్నారని చెప్పాం. రాయలసీమ, గుంటూరు, పల్నాడు జిల్లాల మిర్చి రైతులకు లబ్ది కలిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని రామ్మోహన్ నాయుడు తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజ్ఞప్తితో ఏపీ మిర్చి రైతుల సమస్యలపై కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి చర్యలు చేపట్టినట్లు రామ్మోహన్ నాయుడు తెలిపారు. మిర్చి రైతుల సమస్యలను సీఎం చంద్రబాబు కేంద్రం దృష్టికి తీసుకెళ్లారని, మిర్చి ఎగుమతులు పెంచేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. మిర్చి రైతుల సమస్యలపై శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సుదీర్ఘ సమావేశం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు సమావేశంలో పాల్గొన్నారని తెలిపారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా రైతులను ఆదుకునే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. మిర్చి ఉత్పత్తి వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం లెక్కిస్తే రూ. 11,600 వచ్చిందని.. అంతకంటే ఎక్కువ మొత్తంలో రైతులకు అందేలా చర్యలు తీసుకుంటు న్నారని వెల్లడించారు. గతంలో మాదిరిగా ఇప్పుడు మిర్చి ఎగుమతులు జరగడం లేదన్నారు. మిర్చి ఎగుమతులు పెంచడం గురించి కూడా ఇవాళ్టి సమావేశంలో చర్చించామన్నారు. రాష్ట్రంలో మిర్చి రైతులు, ఎగుమతిదారులతో సదస్సు పెట్టాలని నిర్ణయించామని తెలిపారు. సదస్సు ద్వారా వచ్చిన సలహాలు, సూచనల ఆధారంగా మిర్చి ఎగుమతులు పెంచడంపై దృష్టి పెడతామన్నారు. మిర్చి రైతుల ఆదాయం ఎలా పెంచాలన్నదే అందరం ఆలోచిస్తున్నామని చెప్పారు. చంద్రబాబు నాయుడు నేరుగా ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తెచ్చారన్నారు. రైతుల కష్టం తెలిసిన వ్యక్తి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అని.. నిన్న ఢిల్లీలో లేనప్పటికీ మధ్యప్రదేశ్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏపీ సీఎంతో మాట్లాడారని తెలిపారు. ఈరోజు ఢిల్లీ వచ్చిన వెంటనే అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించారన్నారు. మార్కెట్ రేటుకు, రైతుల పెట్టుబడి వ్యయానికి మధ్య ఉన్న గ్యాప్‌ను కేంద్రం నుంచి నిధులు తెచ్చి ఆదుకోవాలని చూస్తున్నామన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని రూ. 11,600 కంటే ఎక్కువగా నిర్ణయించాలని ఐసీఏఆర్‌ను కోరినట్లు చెప్పారు. మిర్చి ఎక్స్‌పోర్ట్స్ గతంలో జరిగినట్టు ఇప్పుడు జరగడం లేదని అన్నారు. మిర్చి పంట సేకరణను అత్యవసరంగా చేయిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. మార్కెట్ ఇంటర్వెన్షన్స్ స్కీం కింద 75? వరకు పొడిగిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారన్నారు. ఏపీలో మిర్చికి మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద క్వింటాల్‌కు 11600 లేదా ఉత్పత్తి వ్యయం జోడించి రూ.12,000 పైచిలుకు ధరను అందించాలని అడిగామన్నారు. ధర విషయంలో ఐసీఏఆర్ అధికారులకు కేంద్రమంత్రి ఆదేశాలిచ్చారని.. ఎగుమతులను స్థిరీకరించే అంశంపైన సమావేశంలో చర్చకు వచ్చిందన్నారు. ఎగుమతుల సమస్యను పరిష్కరించడానికి ఎగుమతి దారులతో సమావేశం కావాలని నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. మిర్చి రైతుల విషయంలో వీలైనంత త్వరగా కేంద్రం నిర్ణయం తీసుకోవాలని కోరామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# నీళ్లదోపిడీపై కేంద్రాన్ని, చంద్రబాబును నిలదీయండి

- తెలంగాణకు ద్రోహం చేసిందే మీరంతా
- కృష్ణాజలాల వివాదంపై బిఆర్ఎస్ నేతల విమర్శలు



**హైదరాబాద్,ఫిబ్రవరి 21( వెలుతురు ):**
నీటి దోపిడీ బీఆర్ఎస్ నేతలపై విమర్శలు చేయడం మానేసి కేంద్రం, చంద్రబాబును ప్రశ్నించాలని కాంగ్రెస్‌పై బిఆర్ఎస్ నేతలు విమర్శలు గుప్పించారు. తెలంగాణకు ఏమైనా ద్రోహం జరిగిందంటే దానికి కాంగ్రెస్ పార్టీ, బీజేపీ,చంద్రబాబు నాయుడు, ఆయన శిష్యుడు రేవంత్ రెడ్డి బాధ్యులని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అవినీతి గురించి ప్రజలే మాట్లాడుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ దాచిపెట్టుకున్న కృష్ణా నీళ్లను ఏపీ ఎత్తుకెళ్తున్నా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తున్నది. ఏపీ నీటి దోపిడీతో తెలంగాణలో సాగు, తాగు నీళ్లకు కటకట ఏర్పడే పరిస్థితి ఉందని చెప్పారు. తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని చెప్పారు. నీళ్లలో నిప్పులు పుట్టించి ఉద్యమం నడిపిన పార్టీ తమదన్నారు. తెలంగాణపై అన్ని విషయాల్లో పరిశోధించిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. నీటి వాటాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీస సోయి లేదని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యేలు గ్యాదరి కిశోర్, బొల్ల మల్లయ్య యాదవ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కృష్ణా నీళ్ల దోపిడీ జరుగుతున్నదని, అడ్డుకోవాలని హరీశ్ రావు సలహా ఇచ్చారన్నారు. శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టుల్లో వాటాకు మించి ఏపీ నీళ్లు తీసుకెళ్తున్నదని చెప్పారు. సాగర్ ఎడమ కాలువ కింద సాగు, తాగు నీటికి ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. మన హక్కుగా ఉన్న 123 టీఎంసీల గురించి మాట్లాడాలన్నారు. నీటి విషయంలో మంత్రులు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా మంత్రి ఉత్తమ్ కుమార్ చెత్త మాటలు మాట్లాడారు. ఉత్తమ్‌వి ఉత్తరకుమార మాటలు. రాష్ట్రానికి పొంచి ఉన్న ప్రమాదం గురించి మాట్లాడితే కాంగ్రెస్ నేతలు రాజకీయాలు మాట్లాడుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ, తెలంగాణలోనూ అన్యాయం చేసింది కాంగ్రెస్, బీజేపీలే. తెలంగాణకు సరైన నీటి వాటా దక్కకపోవడానికి చంద్రబాబు, రేవంత్ రెడ్డి, కాంగ్రెస్, బీజేపీలే కారణం. ఉత్తమ్ కుమార్ ఎవరో రాసిచ్చింది చదివారు. రేవంత్ రెడ్డి తిట్లతో సీఎం అయ్యారు. తాను కూడా అదే భాషతో మాట్లాడితే ముఖ్యమంత్రి అవుతానని ఉత్తమ్ అనుకుంటున్నారేమో. పదేండ్ల కేసీఆర్ పాలనలోసాగు తాగు నీళ్లకు ఎలాంటి కష్టం రాలేదు. రేవంత్ రెడ్డి మాట్లాడిన చెత్తనే కేసీఆర్ మీద ఉత్తమ్ మాట్లాడుతున్నారు. ఆయన మాట్లాడాల్సింది కేంద్రం మీద. పక్క రాష్ట్రం చంద్రబాబు మీద, ఏపీలో ప్రాజెక్టుల మీద. ప్రాజెక్టుల విషయంలో జగన్, చంద్రబాబు ఒకే వైఖరితో ఉన్నారు. తెలంగాణలో మాత్రం కేసీఆర్ ప్రాజెక్టులు కడుతుంటే కాంగ్రెస్ నేతలు కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకున్నారు. పోతిరెడ్డిపాడు ను వ్యతిరేకించి ఆనాడు మా పార్టీ వైఎస్ కేబినెట్ నుంచి బయటకు వచ్చింది. మాట్లాడుకుంటే తెలంగాణకు కాంగ్రెస్ చేసిన ద్రోహ చరిత్ర చాలా ఉంది. కృష్ణా జలాల్లో 50 శాతం వాటా కోసం ప్రయత్నిస్తున్నామని ఉత్తమ్ అంటున్నారు. ముందు ఉన్న పంటలను కాపాడటంపై దృష్టి పెట్టాలి. మోదీకి, చంద్రబాబుకు ఉత్తమ్ కుమార్ రెడ్డి భయపడుతున్నారు. జగన్ సీఎంగా రాష్ట్రానికి వస్తే గౌరవించుకోవద్దా. మీరు చంద్రబాబు దగ్గరికి క్యూ కట్టలేదా. మాట్లాడటానికి సిగ్గు ఉండాలి. కాంగ్రెస్ అవినీతి గురించి మాట్లాడుకుంటే అవినీతి అనే పదమే సిగ్గుపడుతుంది. ప్రతి దాంట్లో కమిషన్ అడుగుతున్న కాంగ్రెస్ నేతలా కేసీఆర్ గురించి మాట్లాడేది. మంత్రుల అవినీతి సంపాదన చిట్టా మా దగ్గర ఉంది. ప్రజలు కూడా చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ కార్యకర్తల దగ్గర మంత్రులు కమిషన్ తీసుకుంటున్నారు. పంటలను కాపాడుకోవడానికి సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించేందుకు మనకు దక్కాల్సిన కృష్ణా జలాలు దక్కాలి. దీనికోసం బీఆర్ఎస్ ఎంతకైనా తెగిస్తుంది. మంత్రులు కృష్ణా జలాలపై సోయి లేకుండా సొల్లు పురాణం చెబుతున్నారు. కాళేశ్వరాన్ని ఎండబెట్టారు కాబట్టే గతంలో మాదిరిగా సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు నీళ్లు రావడం లేదు. కేసీఆర్‌ను తిట్టడం బంద్ చేసి కృష్ణా జలాల వాటాను సాధించు కోవడం మీద మంత్రులు ద్రుష్టి పెట్టాలి. మా హయాంలో పదిహేడు పంట సీజన్లకు నీళ్లిచ్చాం. కేసీఆర్ హయంలో ఏపీకి నీళ్లు అక్రమంగా తరలిస్తే ఇన్ని పంటలు పండటం సాధ్యమా?అని ప్రశ్నించారు. రాష్ట్రంలో పెరిగిన పంట విస్తీర్ణం, పంట ఉత్పత్తికి సాగునీళ్ల సక్రమ వాడకమే కారణం. సర్పంచ్‌కు కూడా సమాధానం చెప్పలేని స్థాయి కాంగ్రెస్ నేతలది. వీళ్లా కేసీఆర్ గురించి మాట్లాడేది. ఇప్పటికైనా సోయి తెచ్చుకుని సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో తెలంగాణకు న్యాయమైన వాటా దక్కేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి. అసలు నీళ్లను ఎట్లా కొలుస్తారో కాంగ్రెస్ నేతలకు తెలుసా. ఉద్యమం నుంచే టీఎంసీల గురించి తెలంగాణ ప్రజలకు కేసీఆర్ అవగాహన కల్పించారు. కేసీఆర్‌ను విమర్శించడానికి కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి సిగ్గుండాలి. కేంద్ర మంత్రులుగా ఉన్న వారికే కేఆర్ఎంబీ అధికారులతో మాట్లాడి తెలంగాణకు రావల్సిన నీళ్లు సాధించడం చేతకాదా అని జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు.

## సూళ్లూరుపేట నారాయణ స్కూల్ బస్సు బోల్తా

**తిరుపతి , ఫిబ్రవరి 21 వెలుతురు :**
తడ మండలం బోడి లింగాలపాడు జాతీయ రహదారిపై విద్యార్థులను తీసుకువెళుతున్న సూళ్లూరుపేట నారాయణ స్కూల్ బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. బస్సులో 30 మంది విద్యార్థులుండగా, పలువురికి గాయాలు అయ్యాయి. డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. గాయపడిన విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అయితే ప్రాణాపాయం లేకపోవడంతో వారు ఊపిరిపీల్చుకున్నారు.

## శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**ఖమ్మం, ఫిబ్రవరి 21 వెలుతురు :**
నగరంలోని ఇల్లందు క్రాస్ రోడ్ లోని శ్రీ చైతన్య క్యాంపస్ లో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న దేగల యోగానందిని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. శుక్రవారం ఉదయం స్టడీ అవర్ కు వచ్చి తిరిగి హాస్టల్ కి వెళ్లి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలుది అల్లూరి సీతారామరాజు జిల్లా , ఎటపాక గ్రామం, తండ్రి సత్యరాజ్.

## కర్నూలు లో బీజీఎస్ కేసు నమోదు

**కర్నూలు, ఫిబ్రవరి 21 వెలుతురు :**
కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో జీబీఎస్ కేసు వెలుగు చూసింది. కర్నూలు నగరంలోని భగత్ సింగ్ నగర్ కు చెందిన 44 ఏళ్ల ఒక మహిళ జ్వరం, కాళ్ల నొప్పులు, బలహీ నత లక్షణాలతో కర్నూలు జీజీహెచ్ లోచేరింది. ఆమెకు వైద్యులు పరీక్షలు నిర్వహించగా జీబీఎస్ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన అధికారులు బాధిత రోగిని ఏఎంసీలో ఉంచి, ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్తో చికిత్స అందిస్తున్నారు వైద్యులు

## యూరియా కొరత .. రైతులు ఆగ్రహం

**కరీంనగర్, ఫిబ్రవరి 21 వెలుతురు :**
యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ సొసైటీలో యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని సమాచారంతో ... రైతులు పెద్ద సంఖ్యలో వచ్చారు. కానీ సొసైటీకి 350 బస్తాలు మాత్రమే రావడంతో కొంతమంది రైతులకు బస్తాలు దొరకలేదు. దీనిపై పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలుకుబడి ఉన్నవాళ్లకే యూరియా బస్తాలు అందజేశారని మండిపడ్డారు. తక్కువ బస్తాలే ఉన్నప్పుడు అందరికీ వచ్చేలా చూడాలి కదా అని ప్రశ్నించారు.

## భార్య హంతకుడిని అరెస్టు చేసిన పోలీసులు

**విజయనగరం, ఫిబ్రవరి 21 వెలుతురు :**
విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం చుక్క పేట గ్రామానికి చెందిన ఏకల గౌరి ని భర్త ఏకల సత్యనారాయణ హత్య చేసిన కేసులో హంతకుడు సత్యనారాయణ ను పెద మానాపురం పోలీసులు అరెస్టు చేశారు. దీనిపై బొబ్బిలి డిఎస్పీ భవ్య రెడ్డి పెద మానాపురం పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ హత్య చేసి పారిపోయిన హంతకుడు వివిధ ప్రాంతాల్లో పనులు చేసుకొని భార్య బతికి ఉందా లేదా, పిల్లలు ఎలా ఉన్నారో తెలుసుకునేందుకు వచ్చిన వ్యక్తి ని పట్టుకున్నట్లు తెలిపారు. భార్య మీద అనుమానం తో హత్య చేసి నట్లు నిందితుడు తెలిపినట్లు డిఎస్పీ తెలిపారు. సకాలంలో హత్య చేసిన వ్యక్తి ని పట్టుకున్న సిబ్బందిని డిఎస్పీ అభినందించారు.ఈ కార్యక్రమంలో గజపతినగరం సిఐ జివివి రమణ, ఎస్సై జయంతి పాల్గొన్నారు.

## అద్దెకు తెచ్చిన కార్ల అమ్మకాలు

- **పోలీసుల అదుపులో సూత్రధారి**

**రంగారెడ్డి, ఫిబ్రవరి 21 వెలుతురు :**
జల్సాలకు అలవాటుపడి ఈజీగా డబ్బులు సంపాదించాలనే తలంపుతో వివివి కార్ టూర్స్ ట్రావెల్స్ పేరుతో కార్లను అద్దెకు తీసుకొని వాటిని విక్రయిస్తున్న చీటర్స్ ముఠా ప్రధాన సూత్రదారిని అరెస్టు చేసిన జగద్గిరిగుట్ట పోలీసులు రిమాండుకు తరలించారు..అంబేద్కర్ కోనసీమ జిల్లా కు చెందిన విశ్వపణీంద్ర జీవనోపాదికై ఖాతరు వెళ్లిన అతను గాజులరామారం దేవేందర్ నగర్ లో వివివి కార్ టూర్స్ ట్రావెల్స్ సంస్థ ను ప్రారంభించారు.. అద్దె చెల్లింపులు హామీ ఇస్తూ కార్ యజమాని శశిధర్ తో వాహన లీజు ఒప్పందాలు చేసుకొని రెండు మూడు నెలలు అద్దె చెల్లించి ఆపై అద్దెలు ఆపివేసాడు.. దీంతో కార్ యజమాని అద్దె చెల్లించకుండా తప్పించుకు తిరుగుతూ చివరికి తన కార్యాలయాన్ని మూసివేసి పరారయ్యాడు.. దీంతో భాదితుడు జగద్గిరిగుట్ట పోలీసులకు పిర్యాదు చేసాడు.. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విశ్వపణీంద్రను అదుపులోకి తీసుకొని విచారణ చేయగా తీగె లాగితే డొంక కదిలినట్లుగా గా అతను అనేక మందితో అద్దె ఒప్పందాలు చేసుకొని 32 కార్ల తో ఉడాయించి వాటిని విక్రయించినట్లు గా గుర్తించారు.... ఈ కుంభకోణంలో మరో ముగ్గురు రమణ, సత్యనారాయణ, వెంకటేష్ లు ఉన్నట్లు పోలీసులు తేల్చారు.. వారు ముగ్గురు పరారీలో ఉన్నారు.తనఖా పెట్టిన మరియు కొన్నింటిని తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రంలో తక్కువ ధరకు విక్రయించిన 32 కార్లకు గాను 26 కార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.. వాటి విలువ దాదాపు 2.5 కోట్ల రూపాయల వరకు ఉండవచ్చని అంచనా..నిందితుని అరెస్టు చేసి రిమాండుకు తరలించి మరో ముగ్గురి నిందితుల ఆచూకికై దర్యాప్తు చేస్తున్నారు..

## చెట్లు నరకితే కఠిన చర్యలు

- **మొక్కల రక్షణకు ఏర్పాట్లు**

**నిజామాబాద్ , ఫిబ్రవరి 21 వెలుతురు :**
మొక్కల పెంపకంలో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని జిల్లా అటవీ అధికారులు అన్నారు. అక్రమంగా చెట్లను నరికే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కోతుల బెడద పేరుతో చెట్లను నరుకుతున్నారని అన్నారు. ఇలా చేయడం వల్ల గ్రామాల్లో పచ్చదనం కరువవుతుందన్నారు. చివరకు పీల్చడానికి గాలికూడా దక్కదని అన్నారు. ఎవరైనా అనుమతి లేకుండా చెట్లను నరికినా, దొంగకర్ర ఎగుమతి చేసినా తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. మానవాళికి ప్రాణవాయువును అందించే చెట్ల సంరక్షణ పౌరుల సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. మొక్కల నర్సరీల్లో ఎండాకాలం వాటిని కాపాడడానికి అటవీ శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను ఎండల నుంచి కాపాడటానికి సన్నాహాలు చేస్తున్నారు. మొక్కలు ఎండల నుంచి తట్టుకునేలా షెడ్‌నెట్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఏడాది మొక్కలను నాటి టార్గెట్ పూర్తిచేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారి ఒకరు అన్నారు. ఎండల నుంచి మొక్కలకు రక్షణ ఉండేందుకు గ్రీన్‌షెడ్‌నెట్‌లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మొక్కల పెంపకంపై ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. వీటి పెంపకంలో క్షేత్రస్థాయి సిబ్బందిని కూడా అలర్ట్ చేశాం.గ్రామప్రాంతాల్లో మొక్కలు నాటడానికి అనువుగా అన్నీ సిద్ధం చేశామని అన్నారు. పంపిణీ చేయడానికి మొక్కలను వననర్సరీల్లో సిద్ధం చేసామన్నారు. ఆయా నర్సరీల్లో గ్రామాల్లో అందజేయడానికి మొక్కలు సిద్దంగా ఉన్నాయి. వివిధ రకాల నీడనిచ్చే, పండ్ల, పువ్వుల మొక్కలను సైతం పెంచుతున్నారు. ప్రధానంగా టేకు, వేప, కానుగ, ఖర్జూర, ఈత, నెమలినార, చింత, దానిమ్మ, జామ, గుల్మోర్ల, మర్రి, రావి తదితర మొక్కలు అందుబాటులో ఉన్నాయి. వేసవిని తట్టుకునే మొక్కలు కూడా ఉన్నాయి. కాగా ఎండల నుంచి మొక్కలను కాపాడుకోవడానికి షెడ్‌నెట్‌లను విరివిగా ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే ఉన్నత స్థాయి అధికారులు కూడా నర్సరీలను సందర్శించి మొక్కల వివరాలను సేకరించారు.

# అందుబాటులోకి మరో వెటర్నరీ వ్యాక్సిన్ సెంటర్

**నిజామాబాద్, ఫిబ్రవరి 21 వెలుతురు :**
తెలంగాణలో భారీ వెటర్నరీ వ్యాక్సిన్ ప్రొడక్షన్ సెంటర్ అందుబాటులోకి రానుంది. దేశంలోనే అతి పెద్దదిగా టీకాల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రేవంత్ సర్కార్ డిసైడ్ అయింది. హైదరాబాద్ శివారు రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం మామిడిపల్లిలో ఈ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఎనిమిది ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక వసతులతో రూ.300 కోట్లతో దీన్ని నిర్మించనున్నారు. ఈ మేరకు తెలంగాణ పశుసంవర్ధక శాఖ ప్రతిపాదనలు సైతం సిద్ధం చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం తర్వాత.. దీని ఏర్పాటు కార్యాచరణ ప్రారంభం కానున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.ప్రస్తుతం హైదరాబాద్ శాంతినగర్‌లోని పశు సంవర్ధక శాఖ సముదాయంలో టీఎస్‌వీబీఆర్ఐ సెంటర్ ఉంది. ఇది పశువుల ఆరోగ్యంపై రీసెర్చ్, వ్యాధుల నిర్ధారణ, వ్యాక్సిన్ ఉత్పత్తి తదితర సేవలను అందిస్తోంది. గోట్‌ఫాక్స్‌తోపాటుగా మరో ఆరు రకాల వ్యాక్సిన్‌ను ఈ సెంటర్‌లో ఉత్పత్తి చేస్తున్నారు. ఏపీ, కర్ణాటక, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, పంజాబ్ సహా మరో 14 రాష్ట్రాలకు టీఎస్‌వీబీఆర్ఐ



సెంటర్ నుంచే వ్యాక్సిన్లు సరఫరా చేస్తున్నారు. దీంతో టీకాల ఉత్పత్తిని పెంచటంతో పాటుగా.. కొత్త టీకాలను అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు. అందులో భాగంగా కొత్తగా టీకాల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. అందుకు అవసరమైన భూమి కోసం పలు ప్రాంతాలను సైతం పరిశీలించారు. హైదరాబాద్ శివారు మామిడిపల్లిని ఎంపికి చేసి డీపీఆర్ రూపకల్పనకు ఆదేశాలిచ్చారు.దేశంలో ప్రస్తుతం నేషనల్ రీసెర్చ్ సెంటర్ ఆన్ ఈక్విన్స్, ఇండియన్ వెటర్నరీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, ఇండియన్ ఇమ్యునోలాజికల్స్ లిమిటెడ్ ఉన్నాయి. ఈ సెంటర్ల కంటే భారీ సామర్థ్యం, అధునాతన వసతులు, టెక్నాలజీతో హైదరాబాద్‌లో పశు వైద్య వ్యాక్సిన్ ప్రొడక్షన్ సెంటర్ నిర్మించనున్నారు. ఇందులో బ్యాక్టీరియల్, వైరల్ వ్యాక్సిన్ ప్రొడక్షన్ ప్లాంట్లు, యానిమల్ బ్రీడింగ్ సెంటర్, ఈటీపీ, క్వాలిటీ కంట్రోల్, యానిమల్ టెస్టింగ్ ల్యాబ్‌లు, ఆర్అండ్‌డీ, రా మెటీరియల్, ఫినిష్డ్ స్టోర్స్, ప్యాకేజింగ్, స్టాఫ్ క్వార్టర్స్ నిర్మించనున్నారు. రీసెర్చ్ చేసేందుకు ఏకంగా రూ.100 కోట్లతో అధునాతన యంత్రాలను కూడా ఏర్పాట చేయనున్నారు. ప్రతి యూనిట్‌కు నలుగురు చొప్పున వెటర్నరీ నిపుణులను నియమిస్తారు. కొత్తగా 200 మంది సిబ్బందిని కూడా నియమించుకోనున్నారు. కేంద్రం సహకారంతో ఈ వ్యాక్సిన్ సెంటర్ నిర్మించాలని సర్కార్ యోచిస్తోంది.

# కన్నీరు తెప్పిస్తున్న రామలింగం ఉదంతం






**కరీంనగర్, ఫిబ్రవరి 21 వెలుతురు :**
మేడిగడ్డ కుంగుబాటుకు గురికావడాన్ని ఆయన సహించలేకపోయారు. అందువల్లే కెసిఆర్ కు, హరీష్ రావుకు వ్యతిరేకంగా న్యాయపోరాటం చేస్తున్నారు. అటువంటి వ్యక్తి ప్రత్యర్థుల చేతిలో దారుణ హత్యకు గురయ్యారు. ప్రత్యర్థులు ఆయనను కత్తులతో పొడిచి అంతమొందించారు. ఈ ఘటనపై అతని కుటుంబీకులు ఆందోళనకు దిగారు.. భూపాలపల్లి జిల్లా చెందిన రాజలింగమూర్తి సామాజిక కార్యకర్తగా పనిచేస్తుంటాడు. సమాజ హితం అంటే అందరికి చాలా ఇష్టం. అయితే అటువంటి వ్యక్తి భూపాలపల్లి జిల్లాలో బుధవారం రాత్రి అత్యంత దారుణంగా హత్యకు గురయ్యారు. మేడిగడ్డ కుంగుబాటుకు గురైనప్పుడు కోర్టులో కేసు వేసింది ఇతనే. బహుశా రాష్ట్రంలో ఎవరు కూడా ఈ విషయంపై దృష్టి సారించనప్పుడు.. ఇతడే ప్రత్యేకంగా చొరవ తీసుకొని.. కీలక ఆధారాలతో కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. కెసిఆర్, హరీష్ రావును ప్రతివాదులుగా పేర్కొన్నాడు. అయితే అటువంటి రాజలింగ మూర్తిని ప్రత్యర్థులు దారుణంగా చంపేశారు. కత్తులు, గొడ్డళ్లతో నరికి అంతమొందించారు. అయితే రాజలింగమూర్తి పై గతంలో వివాదాలకు సంబంధించిన కేసులు ఉన్నాయని పోలీసులు అంటున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ కుంగి పోవడానికి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం కారణమని రాజలింగ మూర్తి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో కేసీఆర్, హరీష్ రావు కు కోర్టు నోటీసులు అందించింది. రాజలింగమూర్తి భూపాలపల్లి జిల్లాలో ఉన్న అనేక వివాదాలలో జోక్యం చేసుకునేవారని తెలుస్తోంది. బుధవారం రాత్రి 7:30 గంటల సమయంలో కొంతమంది వ్యక్తులు కత్తులతో, ఇతర మారణాయుధాలతో రాజలింగమూర్తిని హత్య చేశారని తెలుస్తోంది.. హత్యకు గురైన రాజలింగమూర్తి భార్య గతంలో భారత రాష్ట్ర సమితి తరపున వార్డ్ కౌన్సిలర్ గా గెలిచారు. 2019లో జరిగిన పురపాలక ఎన్నికల్లో భూపాలపల్లిలోని 15వ వార్డు నుంచి ఆమె భారత రాష్ట్ర సమితి తరపున పోటీ చేసి కౌన్సిలర్ గా గెలిచారు. అయితే ఆమె గెలిచిన కొద్ది నెలలకే భారత రాష్ట్ర సమితి నుంచి బహిష్కరించారు..రాజలింగమూర్తి బుధవారం తన స్వగ్రామమైన జంగేడు శివారు ప్రాంతమైన పకీరు గడ్డలో బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్ళాడు. అక్కడినుంచి తిరిగి తన ద్విచక్ర వాహనంపై భూపాలపల్లికి తిరిగి వస్తుండగా.. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయం ఎదురుగా ఉన్న రోడ్డును అతడు దాటుతుండగా దుండగులు ఒక్కసారిగా దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో నలుగురైదుగురు పాల్గొన్నారు. వారంతా కూడా మంకీ క్యాప్ లు ధరించారు. ఒకసారిగా కత్తులతో, మారణాయుధాలతో నరికారు. రాజలింగమూర్తికి తలకు బలమైన గాయాలయ్యాయి. ఉదరం నుంచి అంతర్గత అవయవాలు బయటికి వచ్చాయి. స్థానికులు అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.. అయితే ఆసుపత్రికి తీసుకెళ్తుండగానే అతడు కన్నుముశాడు. రాజలింగమూర్తి వరంగల్ నగరానికి చెందిన ఓ న్యాయమూర్తి ద్వారా భూ వివాదాలను పరిష్కరించే వాడని తెలుస్తోంది. అయితే అతడిపై అనేక కేసులు ఉన్నాయని సమాచారం. అంతేకాదు సింగరేణి తవ్వుతున్న ఓపెన్ కాస్ట్ గనుల వల్ల పర్యావరణం దెబ్బతింటుందని భావించి.. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కూడా రాజలింగమూర్తి ఫిర్యాదు చేశాడు. మరోవైపు రాజలింగమూర్తి హత్యకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ బుర్ర చంద్రయ్య, వార్డ్ మాజీ కౌన్సిలర్ కొత్త హరిబాబు కారణమని, వారిపై చర్యలు తీసుకోవాలని అతని భార్య సరళ ఆరోపించింది. రాజలింగమూర్తి హత్యకు గురైన అనంతరం.. భూపాలపల్లి లోని అంబేద్కర్ కూడలిలో జాతీయ రహదారిపై సరళ కుటుంబ సభ్యులతో ఆందోళన చేసింది. పోలీసులు కల్పించుకొని.. న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆమె తన ఆందోళన విరమించింది. మరోవైపు నిందితులను కఠినంగా శిక్షించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అయితే ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# మరో 2 నెలలు కాళేశ్వరం కమిషన్ పొడిగింపు

**హైదరాబాద్ , ఫిబ్రవరి 21 వెలుతురు :**
కాళేశ్వరం ప్రాజెక్టులో నాణ్యతా లోపాలు, అవినీతి తదితర అంశాలపై విచారిస్తోన్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువు మరో రెండు నెలలు పెంచారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల కుంగుబాటు, లోపాలు,అవకతవకలపై న్యాయ విచారణకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే విచారణ పూర్తికాకపోవడంతో ప్రభుత్వం మరోసారి గడువును పొడిగించింది. ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేసింది. ఏప్రిల్ 30వ తేదీ వరకు కమిషన్ గడువు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతేడాది మార్చిలో ప్రభుత్వం కమిషన్‌ను ఏర్పాటు చేయగా ఏప్రిల్ నుంచి విచారణ ప్రక్రియ ప్రారంభించింది.ఇప్పటికే నీటిపారుదల శాఖ ఈఎన్‌సీలు, మాజీ ఈఎన్‌సీలతో పాటు చీఫ్ ఇంజనీర్లు, ఎస్‌ఈలను విచారించిన కమిషన్.. ఇక నీటిపారుదల శాఖ కార్యదర్శులుగా, ఇతర హోదాల్లో పనిచేసిన ప్రస్తుత, మాజీ ఐఏఎస్‌లను విచారించి బ్యారేజీల నిర్మాణంలో కీలక నిర్ణయాలు ఎవరు తీసుకున్నారన్న అంశంపై సాక్ష్యాలను సేకరించేందుకు సన్నద్ధమైంది. కాంట్రాక్ట్‌ఏజెన్సీలు,



సబ్ కాంట్రాక్ట్ సంస్థలూ విచారణకు రావాల్సి ఉండడంతో మరోసారి గడువు పొడిగించారు.కాళేశ్వరం కమిషన్ గడువును ప్రభుత్వం ఇప్పటికే రెండుసార్లు పొడిగించింది. కమిషన్ ఏర్పాటు చేసినప్పుడు తొలుత జూన్ 30 వరకు గడువు ఇచ్చారు. ఆ టైంలోగా నివేదికను సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కానీ, విచారించాల్సిన అధికారులు ఎక్కువ మంది ఉండడం, ప్రాజెక్టులో చాలా వరకు సాంకేతికాంశాలు ముడిపడి ఉండడంతో విచారణ పూర్తి కాలేదు. తొలుత 60 మంది వరకు రిటైర్డ్, ప్రస్తుత ఇంజనీర్లను పిలిచిన కమిషన్.. వారి నుంచి వివరాలు సేకరించి అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది.ఆ విచారణను కొనసాగించాల్సి రావడంతో గడువును ఆగస్టు 31 వరకు పొడిగించారు. దీంతో రెండో దశలో రిటైర్డ్ ఐఏఎస్లను కమిషన్ విచారణకు పిలిచింది. అప్పటికే టెక్నికల్ నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడం, విజిలెన్స్ రిపోర్టు రెడీ కాకపోవడం, ఎన్డీఎస్ఏ రిపోర్టు ఆలస్యమవడం వంటి కారణాలతో గడువును అక్టోబర్ 31 వరకు పొడిగించారు. ఈ దశలో ఓపెన్ కోర్టు ద్వారా దాదాపు 30 మంది అధికారులను కమిషన్ విచారించింది. ఐఏఎస్లు పలు డాక్యుమెంట్లను సమర్పించకపోవడం, వారిని ఓపెన్ కోర్టులో విచారించాల్సి ఉండడంతో మరోసారి గడువును పొడిగించాల్సి వచ్చింది.

# కలవరం సృష్టిస్తున్న జిబిఎస్ వ్యాధి

- **కర్నూలులో మరో కేసు నమోదు**
- **అప్రమత్తం అయిన వైద్యాధికారులు**

**అమరావతి , ఫిబ్రవరి 21 వెలుతురు :**
ఆంధ్రప్రదేశ్‌లో జిబిఎస్ వ్యాధి కలవరం సృష్టిస్తోంది. ఇప్పటి వరకు జీబీఎస్ కేసులతో ముగ్గురు మృతి చెందారు. ప్రస్తుతం కర్నూలులో మరో కేసు నమోదవడం ఆందోళన కలిగిస్తోంది. మరణాలు, కేసులు పెరుగుతుండడంతో ఆందోళన పెరుగుతోంది. మహారాష్ట్ర, తెలంగాణలో విజృంభించిన జీబీఎస్ వ్యాధి ఇప్పుడు ఏపీలో చాప కింద నీరులా వ్యాపిస్తోంది. కేసులు క్రమక్రమంగా పెరుగుతుండడంతో ఆందోళన నెలకొంది. మరోవైపు ప్రభుత్వం కూడా గట్టి చర్యలు చేపట్టింది. ఇంకోవైపు గుంటూరు జీజీహెచ్‌లో నలుగురు చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు జీజీహెచ్‌లో ఇద్దరు మృతి చెందారు. అంతకుముందు ప్రకాశం జిల్లా అలసందలపల్లికి చెందిన కమలమ్మ జీబీఎస్‌తో గుంటూరు సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. దీంతో మొత్తంగా ఏపీలో ఇప్పటి వరకు మూడు మరణాలు నమోదయ్యాయి. అయితే ప్రజలు ఆందోళన చెందవద్దని అధికారులు, వైద్యులు చెబుతున్నా.. కేసులు నమోదుకావడం, మరణాలు ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. ప్రస్తుతం కర్నూలు జిల్లా వాసులను ఈ కొత్త వైరస్ వణికిస్తోంది. మొన్నటి వరకు మహారాష్ట్ర, తెలంగాణల్లో కలకలం రేపిన గులియన్ బారే సిండ్రోమ్ (జీబీఎస్) ప్రస్తుతం రాష్ట్రంలో కూడా చాపకింద నీరులా వ్యాపించింది. జీబీఎస్ లక్షణాలతో 44 ఏళ్ల మహిళ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. ఆరు రోజుల క్రితం తీవ్ర జ్వరం, కాళ్ల నొప్పులతో బాధపడుతూ అడ్మిట్ అయింది. రోగికి పరీక్షలు నిర్వహించగా.. జీబీఎస్ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ కావడంతో మహిళను ఏఎంసీ వార్డులో ఉంచి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ కేసుతో కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు అప్రమత్తమయ్యారు. జీబీఎస్ వ్యాధి నివారణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధి కలుషిత ఆహారం వల్ల సోకుతుందని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. జీజీహెచ్‌లో చికిత్సకు అవసరమైన ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. గులియన్‌బారే సిండ్రోమ్‌కు నోడల్ ఆఫీసర్‌గా మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ దమం శ్రీనివాసులును నియమించారు. ఈ సమావేశంలో సీఎస్ఆర్ఎంవో బి.వెంకటేశ్వర్లు, న్యూరాలజి హెచ్ఓడీ సి.శ్రీనివాసులు, మెడిసిన్ హెచ్ఓడీ ఇక్బాల్ హుశేన్, పీడీయాట్రిక్ అసోసియేట్ ప్రొఫెసర్ రవీంద్రనాథ్ రెడ్డి, అడ్మినిస్ట్రేటర్లు శివబాల, కిరణ్ కుమార్ పాల్గొన్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితులైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు అన్నారు. జీబీఎస్ వ్యాధి నివారణ కోసం అన్ని ఏర్పాట్లు చేశామని, ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్లు మందులు అందుబాటులో ఉంచామని, ప్రత్యేకంగా వైద్యులతో నోడల్ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ఇది అంటువ్యాధి కాదని, ప్రజలు ఈ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని అయన అన్నారు.

## మణిరత్నం సినిమాలో ఛాన్స్ కొట్టేసిన నవీన్ పోలిశెట్టి

టాలీవుడ్ యువ కథానాయకుడు నవీన్ పోలిశెట్టి బంపరాఫర్ కొట్టినట్లు తెలుస్తుంది. తాజాగా ఆయన దిగ్గజ దర్శకుడు మణిరత్నంతో సినిమా చేయబోతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఏజెంట్




సాయి శ్రీనివాస ఆత్రేయ, జాతి రత్నాలు, మిస్ శెట్టి, మిస్టర్ పోలిశెట్టి సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు నవీన్. సినిమా సినిమాకు గ్యాప్ తీసుకునే నవీన్ ఇటీవల యాక్సిడెంట్ కావడంతో చేయికి గాయం అయ్యింది. దీంతో ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. అయితే నవీన్ ప్రస్తుతం చేస్తున్న చిత్రం అనగనగా ఒకరాజు. మీనాక్షి చౌదరీ ఈ సినిమాలో కథనాయికగా నటిస్తుంది. ఈ సినిమా అనంతరం నవీన్ మణిరత్నం సినిమాలో చేయబోతున్నట్లు తెలుస్తుంది. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి త్వరలోనే అన్ని వివరాలు వెల్లడించనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. మణిరత్నం విషయానికి వస్తే.. ప్రస్తుతం థగ్ లైఫ్ అనే సినిమాను తెరకెక్కిస్తున్నాడు. కమల్ హాసన్, శింబు ప్రధాన పాత్రల్లో వస్తున్న ఈ చిత్రం ఈ సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది.



## మేనల్లుడు హీరోగా ధనుష్ దర్శకత్వం

### జాబిలమ్మ నీకు అంతకోపమా.. బాగుందన్న నటి కీర్తి

హీరో ధనుష్ నల్లుడు పవిష్ నారాయణ్ నటుడిగా ఎంట్రీ ఇచ్చిన చిత్రం 'నిలవుకు ఎన్‌మేల్ ఎన్నడి కోబమ్' ధనుష్ దర్శకత్వంలో ఇది తెరకెక్కింది. అనిఖ సురేంద్రన్, ప్రియాప్రకాశ్ వారియర్, మాథ్యూ థామస్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. శుక్రవారం ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకువచ్చింది. తాజాగా దీనిని నటి కీర్తిసురేశ్ వీక్షించారు. ఈ సినిమా తనకెంతో నచ్చిందని సోషల్‌మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. ధనుష్ మేకింగ్ స్టైల్‌ను ఆమె మెచ్చుకున్నారు. 'ఇప్పుడే ఈ చిత్రాన్ని వీక్షించాను. సినిమా చాలా కొత్తగా, చూడచక్కగా ఉంది. ధనుష్.. మీ డైరెక్షన్‌లో మరో విభిన్నమైన కథను సృష్టించారు. మీ మేకింగ్ స్టైల్ నాకెంతో నచ్చింది. ఇంతమంది నటీనటులను స్క్రీన్‌పై చూడటం ఎంతో సంతోషంగా ఉంది. పవిష్.. హావభావాలు, వాయిస్, యాక్షన్ ఇలా ప్రతి విషయంలో నువ్వు ధనుష్‌ని గుర్తుచేశావు. అద్భుతమైన చిత్రంతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టావు. మాథ్యూ థామస్.. నీ పాత్ర ప్రేక్షకులకు ఎంతగానో గుర్తుండి పోతుంది. ప్రియాంకా మోహన్.. నీ డ్యాన్స్ అదిరింది. టీమ్ అందరికీ అభినందనలు' అని ఆమె రాసుకొచ్చారు. ఇదే చిత్రం తెలుగులో 'జాబిలమ్మ నీకు అంత కోపమా' అనే పేరుతో విడుదలైంది. రొమాంటిక్ కామెడీ కథతో దీనిని సిద్ధం చేశారు. 'రాయన్' తర్వాత ధనుష్ దర్శకత్వం వహించిన చిత్రమిదే కావడంతో ప్రమోషన్స్ సమయంలోనే ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది.




## అంజనాదేవికి ఏమీ కాలేదు

### సోషల్ మీడియా వార్తలపై చిరుటీమ్ స్పందన

మెగాస్టార్ చిరంజీవి తల్లి అంజనాదేవి అస్వస్థతకు గురైయినట్లు ఉదయం నుంచి సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అయ్యాయి. శుక్రవారం తెల్లవారుజామున అంజనాదేవి అస్వస్థతకు గురవడంతో కుటుంబసభ్యులు నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించినట్లు.. వైద్యులు ప్రస్తుతం అంజనమ్మకి చికిత్స అందిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలపై చిరంజీవి టీమ్ తాజాగా స్పందించి స్పష్టత ఇచ్చింది. అంజనాదేవి అస్వస్థతకు గురైయినట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని తెలిపింది. రెగ్యులర్ చెకప్‌లో భాగంగానే గత వారం అంజనమ్మను ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు తెలిపింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం బాగానే ఉందని చిరంజీవి టీమ్ వెల్లడించింది.



## చిరంజీవి ప్రోత్సాహం మరువలేనిది: సందీప్ కిషన్

మజాకా'తో ప్రేక్షకులను అలరించేందుకు నటుడు సందీప్ కిషన్ సిద్ధమయ్యారు. ఈ మూవీ మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26న ఇది విడుదల కానుంది. ఈసందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సందీప్‌కిషన్ పలు విశేషాలు పంచుకున్నారు. కెరీర్‌లో తాను ఎన్నో ఎత్తుపల్లాలు చూశానని అన్నారు. ప్రస్తుతం మంచి ప్రాజెక్ట్‌లు చేస్తున్నానని తెలిపారు. ఎవరి సపోర్ట్ లేకుండా నేను పరిశ్రమలోకి వచ్చాను. కెరీర్ పరంగా ఎత్తుపల్లాలు చూశాను. 'ఒక్క అమ్మాయి తప్ప' సినిమా ముందు వరకూ ఎంతోమంది దర్శక, నిర్మాతలు తమ కథలను నాతో పంచుకునేవారు. కథలపై నాకొక మంచి జడ్జిమెంట్ ఉంటుందని వారు నమ్మేవారు. కానీ ఆ తర్వాత పరిస్థితి మారిపోయింది. నా సినిమాలు వరుస పరాజయాలు అందుకోవడంతో నా జడ్జిమెంట్ సరైనది కాదని వారు భావించారు. కెరీర్‌లో వరుస అపజయాలు, రిలేషన్‌షిప్ బ్రేకప్.. జీవితంలో ఏం జరుగుతుందో అర్థంకాక ఎంతో బాధపడ్డా. రోజుకు అరకిలో ఐస్‌క్రీమ్, చాక్లెట్స్ తినేశా. నా బరువు 97 కిలోలకు చేరింది. ఆ సమయంలో నా స్నేహితుడు రూ.కోటి ఇస్తే 'నిను వీడని నీడను నేనే' చేసి రూ.6 కోట్లు రాబట్టా. అక్కడినుంచి జాగ్రత్తగా కథలు ఎంచుకుంటూ కష్టపడుతున్నా' అని సందీప్ కిషన్ అన్నారు.

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ తనయుడు జేసన్ సంజయ్ దర్శకుడిగా తెరకెక్కిస్తోన్న చిత్రంలో యాక్ట్ చేయడంపై మాట్లాడుతూ.. ఆ సినిమా చిత్రీకరణ మొదలుపెట్టామంతే. వరుస ప్రాజెక్టల వల్ల నా డేట్స్ సర్దుబాటు చేయడం వీలుపడలేదు. త్వరలోనే ఆ సెట్‌లోకి అడుగుపెడతా. 'మజాకా' షూట్ సమయంలో ఓసారి అనుకోకుండా అగ్ర కథానాయకుడు చిరంజీవిని కలిశాను. మా మధ్య మంచి అనుబంధం ఉంది. 'మజాకా' కథ చేస్తున్నందుకు నన్ను మెచ్చుకున్నారు. ఈ కథ తనకెంతో నచ్చిందని.. తాను చేయలేకపోయినందుకు బాధపడ్డానని తెలిపారు. 'సంజయ్‌తో నువ్వు సినిమా చేస్తున్నావని తెలిసింది. ఒక తెలుగు హీరోతో వాళ్లు సినిమా చేయాలనుకుంటున్నారంటే మనం గర్వపడాల్సిన విషయం' అన్నారు. ఆ మాట నాకెంతో ఆనందాన్ని ఇచ్చింది. నేను ఆ విధమైన ప్రశంసలనే అందరి నుంచి కోరుకుంటున్నా అని చెప్పారు.

## హరిహర వీరమల్లు నుంచి కొల్లగొట్టినాదిరో..పాట

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'హరిహర వీరమల్లు' నుండి సెకండ్ సింగిల్ 'కొల్లగొట్టినాదిరో' ఫిబ్రవరి 24న విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా శుక్రవారం సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. కథానాయకుడు పవన్ కళ్యాణ్ తో పాటు కథానాయిక నిధి అగర్వాల్ పై ఈ పాటను నైట్ ఎఫెక్ట్స్ లో చిత్రీకరించారు. విశేషం ఏమంటే... ఇందులో అనసూయ భరద్వాజ్‌తో పాటు పూజిత పొన్నాడ కూడా స్పెషల్ అప్పీయరెన్స్ ఇచ్చింది. 'కోర కోర మీసాలతో, కొదమ కొదమ అడుగులతో... కొంటెకొంటె చణుకులతో, కొలిమి లాంటి మగటిమితో... సరసర వచ్చినాడు చిచ్చర పిడుగంటి వాడు' అంటూ సాగే ఈ పాటను చంద్రబోస్ రాశారు. దీనిని ఎం.ఎం. కీరవాణి స్వరపర్చగా, దీనిని మంగ్లీ , రాహుల్ సిప్లిగంజ్, రమ్య బెహరా, యామిని ఘంటసాల గానం చేశారు.ఏ.ఎం. రత్నం సమర్పణలో ఆయన సోదరుడు దయాకరరావు 'హరిహర వీరమల్లు' సినిమాను నిర్మిస్తున్నారు. రెండు భాగాలుగా ఇది విడుదల కాబోతోంది. తొలి భాగాన్ని మార్చి 28న విడుదల చేయబోతున్నారు. ఈ సినిమాకు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. అయితే బాలెన్స్ ఉన్న చిత్రీకరణ ను పూర్తి చేసే బాధ్యతను ఏ.ఎం. రత్నం తనయుడు జ్యోతికృష్ణ భుజానికి కెత్తుకున్నాడు. పవన్ కళ్యాణ్ పాల్గొనగా నాలుగు రోజుల ఎ÷-లాష్ బ్యాక్ ఎపిసోడ్ ఒక్కటి ఇంకా చిత్రీకరించాల్సి ఉందని, అది మినహా మిగిలిన భాగానికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ మొత్తం జరుగుతోందని తెలుస్తోంది. ఈ సినిమాలో ఇతర ప్రధాన పాత్రలను బాబీ డియోల్, నాజర్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు, నోరా ఫతేహి తదితరులు పోషించారు.






## ఓటిటిలోకి వస్తోన్న ఎమర్జెన్సీ

కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఎమ్జ్గం÷న్సీ'. పలుమార్లు వాయిదా పడుతూ వచ్చి చివరకు జనవరి 17న థియేటర్లలో విడుదలై బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందనలకే పరిమితమైంది. త్వరలో ఇది ఓటీటీ వేదికగా ప్రేక్షకులకు అందుబాటులో ఉండనుందని కంగన తాజాగా ప్రకటించారు. నెట్‌ఫ్లిక్స్ వేదికగా మార్చి 17 నుంచి ఇది స్ట్రీమింగ్ కానుందని తెలిపారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రాజకీయ జీవితాన్ని ఆధారంగా చేసుకొని 'ఎమర్జెన్సీ' చిత్రాన్ని రూపొందించారు. అత్యవసర పరిస్థితి ప్రకటించిన సందర్భాన్ని ఆధారంగా చేసుకొని దీనిని సిద్ధం చేశారు. ఇందిరాగాంధీగా కంగనా నటించగా.. జయప్రకాశ్ నారాయణ్ పాత్రలో అనుపమ్ ఖేర్, అటల్ బిహారీ వాజ్‌పేయిగా శ్రేయాస్ తల్పడే నటించారు. ఎన్నో అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. రూ.60 కోట్లతో దీనిని రూపొందించగా.. రూ.21 కోట్లు మాత్రమే ఈ సినిమా రాబట్టినట్లు అంచనా.



## వలసలు నివారించి ఉపాధి కల్పించాలి

- గ్రామాలకు దూరంగా ఇళ్ల నిర్మాణం తగదు



**చిత్తూరు,ఫిబ్రవరి21( వెలుతురు ):**
వలసల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదని వామపక్షాలు మండపడుతున్నాయి. కాలనీల పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీలను ఊరికి దూరంగా పంపడం అన్యాయమంటూ పలువురు ప్రజాప్రతినిధులు అధికారుల తీరుపై అగ్రహం వ్యక్తం చేశారు. కరువు కారణంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లారని... ప్రస్తుతం వృద్ధులు, విద్యార్థులు మాత్రమే ఇళ్ల వద్ద మిగిలారని పలువురు నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంతటి దారుణ పరిస్థితులు నెలకొన్నా ఉపాధి కల్పనకు అధికారులు చర్యలు తీసుకోక పోవడం బాధాకరమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అడవుల్లో, చెరువుల్లో స్థలాలు చూపుతున్నారని... అలాంటి చోట్ల వారెలా కాపురం చేస్తారని అధికారులను నిలదీశారు.ఎస్సీ, ఎస్టీ, బీసీలను ఊళ్లకు దూరంగా పంపడం అన్యాయమన్నారు. గ్రామానికి కనీసం 20 నుంచి 30మంది దాకా అర్హులున్నా... కేవలం ఐదారు మందిని మాత్రమే అర్హుల జాబితాలో చేరుస్తున్నారని అన్నారు. స్థలాల కేటాయింపు, అర్హుల ఎంపిక విషయంలో అధికారుల తీరు కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో రచ్చలు జరుగుతున్నాయన్నారు.

## శ్రీకాళహస్తిలో శివరాత్రి ఏర్పాట్లు



**శ్రీకాళహస్తి ,ఫిబ్రవరి21( వెలుతురు ):**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొలువుదీరిన వాయులింగేశ్వరుడు మహా శివరాత్రి ఉత్సవాలు త్వరలో ప్రారంభంకానున్నాయి. ఇందుకు అనుగుణంగా ఆలయ అధికారులు జోరుగా ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీకాళహస్తిలో శివరాత్రి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని చలువపందిళ్లు, మంచినీటి సరఫరాకు ప్రాధాన్యం ఇస్తున్నారు. దీనికితోడు స్వామి దర్శనానికి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు. ఇదిలావుంటే భక్తుల పాలిట భూకైలాసంగా విరాజిల్లే శ్రీకాళహస్తీశ్వరాలయంలో బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయం లోపల, ఆవరణలో కళాకారులు తీర్చిదిద్దిన రంగవల్లులు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ప్రధాన ఆలయం, గోపురాలకు చేసిన విద్యుద్దీపాలంకరణలు ఆకట్టుకుంటున్నాయి. జ్ఞానప్రసూనాంబిక అతిథిగృహ సమీపంలోని దుకాణ సముదాయ గోడకు వేసిన చిత్రాలు అబ్బురమనిపిస్తున్నాయి. విభిన్నరకాల నృత్య భంగిమలున్న ఈ చిత్రాలు అందరినీ కట్టిపడేస్తున్నాయి. ఇక్కడే శ్రీకాళహస్తి క్షేత్ర విశిష్టతను ప్రతిబింబించే చిత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఆలయంలోని పలు ప్రదేశాలను కూలీలు నీటితో శుభ్రం చేస్తున్నారు. రాతిస్తంభాలపై పడిన ధూళిని ప్రత్యేక యంత్రాలతో తొలగిస్తున్నారు. ఉత్సవాలకు వివిధప్రాంతాల నుంచి తరలి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా ఆలయ ప్రాంగణంలో అధికారులు చలువ పందిళ్లు ఏర్పాటు చేయనున్నారు.

## అలిగి ఇంటిని విడిచిపోయిన బాలికలు

- తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగింత

**గన్నవరం ,ఫిబ్రవరి21( వెలుతురు ):**
కాలేజీకి సరిగా వెళ్లడం లేదనే కోపంతో తల్లిదండ్రులు మందలించారని, మనస్థాపానికి గురై ఇంటి నుండి పారిపోయిన ఐదుగురు మైనర్ బాలికలను గుర్తించి, సురక్షితంగా వారి తల్లిదండ్రులకు అప్పజెప్పారు గన్నవరం పోలీసులు. వివరాల్లోనికి వెళితే గన్నవరం మండలం ముస్తాబాద్ గ్రామానికి చెందిన సల్మాన్ ఖాన్ అనే వ్యక్తి తన కుమార్తెను కాలేజీకి గైర్హాజరయిందని మందలించి, నాలుగు రోజులుగా కాలేజీకి పంపకుండా ఇంటి దగ్గరే ఉంచారు. గురువారం రాత్రి బాలిక తల్లిదండ్రులతో కలిసి భోజనం చేసి పడుకుంది. కాలేజీకి పంపకుండా ఇంటి దగ్గరే ఉంచుతున్నారని, తీవ్ర మనస్థాపానికి గురైన ఆ మైనర్ బాలిక, మిగిలిన నలుగురు స్నేహితురాళ్లతో కలిసి తెల్లవారుజామున ఇంటి నుండి చెప్పకుండా వెళ్లిపోయిం ది. తెల్లవారుజామున 02:00 గంటల సమయంలో చూడగా తన కుమార్తె కనిపించకపోవడంతో, కంగారుపడిన తండ్రి సల్మాన్ ఖాన్ చుట్టుపక్కల బంధువులను, తన స్నేహితురాలను విచారించారు. తన కుమార్తెతో పాటు మరో నలుగురు స్నేహితురాళ్ళు కనబడడం లేదని వారి తల్లిదండ్రులు చెప్పడంతో, అందరూ కలిసి ఇంటి నుండి వెళ్లిపోయారని గ్రహించారు. వెంటనే హెల్ప్ లైన్ నెంబర్-112 కాల్ చేసి తమ కుమార్తె కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. ఆ కంప్లైంట్ ను గన్నవరం పోలీస్ స్టేషన్కు బదిలీ చేయగా, ఫిర్యాదు స్వీకరించిన గన్నవరం పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వారు ఏ ఏ మార్గాల గుండా వెళ్ళిందీ తెలుసుకుని, వారు పిడుగురాళ్ల రైల్వే స్టేషన్ లో ఉన్నట్లుగా గుర్తించి, అక్కడి పోలీసుల సహకారంతో వారిని గుర్తించి, కౌన్సిలింగ్ చేసి గన్నవరం స్టేషన్కు చేర్చారు.

## జడ్చర్ల ఎన్ఎంఐఎంఎస్ యూనివర్సిటీలో ఫుడ్ పాయిజన్..

- 80 మంది విద్యార్థులకు అస్వస్థత

**జడ్చర్ల ,ఫిబ్రవరి21( వెలుతురు ):**
మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం పోలేపల్లి వద్ద ఉన్న ఎన్ఎంఐఎంఎస్ యూనివర్సిటీలో ఫుడ్ పాయిజన్తో పలువురు విద్యార్దులు అస్వస్థతకు గురైయారు. విషయం బయటికి రాకుండా డాక్టర్లను యూనివర్సిటీకి పిలిపించి వైద్యం అందించిన సిబ్బంది, విద్యార్థుల ఆరోగ్యం నయం అవ్వకపోవడంతో విషయం బయటకు పొక్కింది. కేవలం 27 మందికే అస్వస్థత అని నిర్వాహకులు తెలిపారు. . కానీ దాదాపు 80 మంది విద్యార్థులకు అస్వస్థత అని సమాచారం. బయట ఫుడ్ తినడం వల్ల జరిగిందని చెప్తున్న నిర్వాహకులు, లేదు హాస్టల్ ఫుడ్ వల్లనే ఫుడ్ పాయిజన్ జరిగిందని విద్యార్దులు తేల్చి చెప్పపారు.

# ఏడాది తర్వాత ఎన్నికల వేడే...




**వరంగల్, ఫిబ్రవరి 21 ( వెలుతురు )**
ఎన్నికల ముందు అభ్యర్థుల ప్రచార హోరు.. పార్టీలలో చేరికల జోరు కనిపిస్తుంది. ఎన్నికలు ముగిసిన మరుక్షణం, ఎక్కడి దొంగలు అక్కడే గప్ చుప్ అనేలా పరిస్థితి మారిపోతుంది. కానీ ఓ నియోజకవర్గంలో మాత్రం నిత్య కళ్యాణం పచ్చ తోరణం అన్నట్లు ప్రతిరోజు ఎన్నికల సీన్ కనిపిస్తోందట. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పోటాపోటీగా నాయకులను, కార్యకర్తలను తమ పార్టీలలో చేర్చుకుంటూ పొలిటికల్ హీట్ పెంచేస్తుండటం చర్చల్లో నలుగుతుంది. లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో సత్తా చాటుకోవడానికి అక్కడ రెండు పార్టీ నేతలు పొలిటికల్ హీట్ పెంచుతున్నారంట.. .ఎన్నికల ముందు పార్టీలు తమ బలం పెంచుకునేందుకు ఇతర పార్టీలలోని నాయకులను చేర్చుకోవడం.. ఎవరు వచ్చినా వెల్కమ్ చెప్పడం రొటీన్‌గా జరిగేదే .. అయితే అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్‌సభ ఎలక్షన్స్ ముగిసినా.. ఉమ్మడి వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నాయకులు, కేడర్న్ చేర్చుకోవడానికి పోటాపోటీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నాయకులు, కార్యకర్తల దగ్గరకి వెళ్లి బాబ్బాబు మా పార్టీలోకి రండి అంటూ రెండు పార్టీల్లోని నాయకులు గ్రామాల మీద పడుతుండడంతో.. ఇదేందయ్యా అంటూ స్థానికులు ఆశ్చర్యపోతున్నారట.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు, కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీ రెడ్డి మధ్య ఆధిపత్య పోరులో ఎవ్వరూ తగ్గట్లేదు. పాలకుర్తి నియోజకవర్గంలో నాదంటే నాదే పైచేయి అని చూపించుకునే ప్రయత్నం చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలు ముగిసినా.. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గంలో పట్టు కోసం ఎవరికి వారు వలసలను ప్రోత్సహిస్తూ పొలిటికల్ హీట్ పెంచేస్తున్నారు. తమ పార్టీల్లోకి ఎవరు వస్తానన్నా వెల్‌కమ్ చెప్పేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం ఝాన్సీ రెడ్డికి కీలక అనుచరునిగా ఉన్న ఎస్సార్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డిని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో ఎర్రబెల్లి తమ పార్టీలో చేర్పించి కాస్త పైచేయి సాధించాడు. అయితే దానికి కౌంటర్ గా ఎర్రబెల్లి అనుచరుడు బిల్లా సుధీర్ రెడ్డిని ఝాన్సీరెడ్డి కోడలు , ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గాంధీ భవన్ వేదికగా కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఇలా ఒకరికొకరు తగ్గేదేలే అంటూ వలసల పర్వానికి తెరలేపితే, బీఆర్ఎస్ లో చేరిన శ్రీనివాస్‌రెడ్డి ఇంకాస్త దూకుడు పెంచారు. రాయపర్తి నియోజకవర్గంలోని తండాలలో తిరుగుతూ 15 రోజుల్లోనే 1200 మందికి పైగా గ్రామీణ స్థాయి కార్యకర్తలను బీఆర్ఎస్‌లో చేర్చారు. స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో ప్రజలకు దగ్గరైన శ్రీనివాస్ రెడ్డి, ఝాన్సీ రెడ్డికి కంట్లో నలుసులా మారారని చర్చ జరుగుతుంది. గత కొద్ది రోజులుగా స్పీడ్ పెంచిన శ్రీనివాస్‌రెడ్డి జయరామ్ తండా, బాలునాయక్ తండా, ఏకేతండా, పెరికవేడు, మైలారం, సన్నూరు గ్రామాల్లోని కాంగ్రెస్ శ్రేణులను వందల సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేర్చుకుని గులాబీ కండువా కప్పారు. మరోవైపు పాలకుర్తి మండలంలోనూ కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లోకి వలసలపర్వం కొనసాగుతోంది.స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు చేయట్లేదని.. ఆ అసంతృప్తితో కాంగ్రెస్ నుంచి ప్రతిపక్ష పార్టీలోకి వలసలు పెరగడానికి కారణమన్న చర్చ నియోజకవర్గంలో జరుగుతోంది. మరోవైపు మార్పు కోసం ఓటు వేస్తే కనీసం తమను ఝాన్సీరెడ్డి పట్టించుకోవట్లేదని, ఇచ్చిన హామీల అమలు పక్కన పెడితే.. కష్టాల్లో ఉన్న కార్యకర్తలను పరామర్శించి భరోసా ఇచ్చేందుకు సైతం తమ నాయకురాలు రావట్లేదని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు అసహనం వ్యక్తం చేస్తున్నాయంట . ఇదే అదనుగా బీఆర్ఎస్ నాయకులు ప్రజల్లో తిరుగుతూ, కాంగ్రెస్ శ్రేణులను ఆకట్టుకోవడంలో సక్సెస్ అవుతున్నారని పొలిటికల్ సర్కిల్స్‌లో టాక్ వినిపిస్తోంది.కొద్దిరోజుల నుండి మాజీ మంత్రి ఎర్రబెల్లి సైతం నియోజకవర్గంలో తిరుగుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్ క్యాడర్‌ని సంసిద్ధం చేస్తున్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో 6 జడ్పీటీసీలు, 6 మండల ప్రజా పరిషత్తులను గులాబీ పార్టీ క్లీన్ స్వీప్ చేయబోతోందని ప్రచారం చేస్తూ క్యాడర్లో ఉత్సాహం నింపుతున్నారు. అదలా ఉంటే క్షేత్రస్థాయిలో ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తీరుతో విసుగు చెందిన క్యాడర్ సైతం ఎర్రబెల్లి వైపే మొగ్గుచూపుతోందని కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఆ క్రమంలో హస్తం నీడ నుంచి బయటకు వచ్చి పలువురు కారు ఎక్కేస్తున్నారని.. పరిస్థితి చక్కదిద్ది ఆ వలసలకు చెక్ పెట్టకపోతే.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో హస్తం పార్టీకి మొండి చేయి తప్పదనే చర్చ జరుగుతుంది.

# క్రమబద్ధీకరణకు ఓకే...




**హైదరాబాద్, ఫిబ్రవరి 21 ( వెలుతురు)**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు తీపి కబురు చెప్పింది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉంటూ ప్రజలకు, రియల్ ఎస్టేట్ రంగానికి ఇబ్బందిగా మారిన ఎల్ఆర్ఎస్ పై కీలక నిర్ణయం తీసుకుంది. అనుమతి లేని లేఅవుట్ల క్రమబద్ధీకరణ(ఎల్ఆర్ఎస్)కు రేవంత్ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి మార్గం సుగమమైంది.కేవలం మూడు నెలల్లో తేల్చి క్రమబద్ధీకరించాలన్న ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు రంగంలోకి దిగేశారు. క్షేత్రస్థాయిలో దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించేందుకు ప్రత్యేక టీమ్ లను రెడీ చేశారు. గడిచిన నాలుగేళ్లుగా పెండింగులోవున్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే ఎట్టకేలకు మార్గం సుగమమైంది. ఎల్ఆర్ఎస్ ఫీజులోనూ 25 శాతం రాయితీ ఇచ్చింది ప్రభుత్వం.సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో నేరుగా క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. మార్చి 31లోగా రిజిస్ట్రేషన్లను పూర్తి చేసుకున్నవారికి మాత్రమే ఎల్ఆర్ఎస్ ఫీజులో రాయితీ వర్తించనుంది. బుధవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీఎస్ శాంతికుమారి ఆధ్వర్యంలో ఈ అంశంపై సమీక్ష జరిగింది.ఎల్ఆర్ఎస్ స్కీమ్‌ను వేగంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని పేర్కొంది. అనుమతి లేని లే అవుట్ల ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై గతంలో ప్రభుత్వం నిషేధం విధించింది. వాటిని కొనుగోలు చేసినవారికి నాలుగేళ్లుగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం లేకుండా పోయింది. వీరందరికీ ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది.వ్యక్తిగతంగా ప్లాట్లు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ పెండింగులో ఉన్నవారు.. లే అవుట్లలో విక్రయం కాకుండా పెద్ద సంఖ్యలో మిగిలిన ప్లాట్లకు కూడా క్రమబద్ధీకరణ అమలయ్యేలా ప్రస్తుతం వెసులుబాటు కల్పించింది ప్రభుత్వం. ఒక లే అవుట్‌లో 10 శాతం ప్లాట్లు రిజిస్టర్ అయ్యాయి. మిగిలిన 90 శాతం ప్లాట్లు రిజిస్టరు కాలేదు. ఎల్ఆర్ఎస్ కింద వాటి క్రమబద్ధీకరణతోపాటు రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పిస్తారు.ఇప్పటికే ప్లాట్లు కొనుగోలు చేసి విక్రయ దస్తావేజు కలిగిన వారంతా మార్చి 31లోగా స్పందిస్తే రాయితీ కూడా లభిస్తుంది. నాలుగేళ్లుగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం కోసం చాలామంది పేద ప్రజలు, రియల్ సెక్టార్ ఎదురు చూస్తోంది. వారి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం, ఈ వెసులుబాటు కల్పించింది. దాన్ని వినియోగించుకోవాలని మంత్రులు సూచించారు.ఎల్ఆర్ఎస్ అమల్లో పలు వెసులుబాట్లు కల్పిస్తున్నందున నిషేధిత జాబితాలోని భూముల ప్లాట్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వం కల్పించిన వెసులుబాటులో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. నేరుగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద సొమ్ము చెల్లించి రిజిస్ట్రేషన్లు చేసుకునే సౌకర్య కల్పించింది.అక్రమ లేఅవుట్లు, ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణకు అప్పటి బీఆర్ఎస్ సర్కారు ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం)-2020 ను అమల్లోకి తెచ్చింది. రూ.వెయ్యి చొప్పున ఫీజు విధించి దరఖాస్తులు ఆహ్వానించింది. వారిలో చాలా మంది స్పందించారు. కొన్నింటిని పరిశీలించి పరిష్కరించారు. పలువురు కోర్టును ఆశ్రయించారు. దీంతో ఆ ప్రక్రియ మధ్యలో ఆగిపోయింది.ఈ మేరకు కోర్టు ఉత్తర్వులకు లోబడి ఫీజు చెల్లించి నిర్మాణాలకు అనుమతులు పొందారు కొందరు. అయితే మెజారిటీ దరఖాస్తులు మాత్రం పెండింగ్‌లో ఉండిపోయాయి. 14 శాతం ఫీజులు చెల్లించి భవన నిర్మాణాలకు అనుమతులు పొందారు. చాలా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం వీటిపై దృష్టి పెట్టడంతో కదలిక మొదలైంది.రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు వచ్చినట్టు ప్రభుత్వ వర్గాల మాట. వాటిలో 9 లక్షలకు సంబంధించి మాత్రమే పరిష్కారం లభించింది. కేవలం 39 రోజుల్లో వీలైనన్ని దరఖాస్తులు పరిష్కరించాల్సి వుంది. రాయితీ ప్రకటించిన నేపథ్యంలో దరఖాస్తుదారులు ముందుకు రావచ్చని భావిస్తోంది ప్రభుత్వం.

# ఈటెల వర్సెస్ అరుణ



**హైదరాబాద్, ఫిబ్రవరి 21 ( వెలుతురు)**
తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి ఎంపిక క్లయిమాక్స్‌కు చేరిందా? రేసులో ఇద్దరు నేతలు మిగిలారా? ఎవరి వైపు అధిష్టానం మొగ్గు చూపుతుంది? తొలుత ఈటెల వైపు మొగ్గు చూపినా, అరుణ అయితే బెటరని ఓ అంచనాకు వచ్చిందా? ఈటెలకు మరో పదవి ఇవ్వాలనే ఆలోచన చేస్తోందా? దీనిపై ఆ పార్టీలో ఎలాంటి చర్చ జరుగుతోంది?తెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎంపిక ఆలస్యమవుతోంది. తొలుత జనవరి సెకండ్ వీక్‌లో ప్రకటన వస్తుందని జోరుగా వార్తలు వచ్చాయి. ఇప్పుడు ఫిబ్రవరి చివరలో అని అంటున్నారు. ప్రస్తుతం అధ్యక్షుడు కిషన్ రెడ్డి మాత్రం స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే కొత్త అధ్యక్షుడు రాబోతున్నారని వరంగల్ పర్యటనలో వెల్లడించారు. దీంతో పార్టీలో ఏం జరుగుతోందన్న చర్చ నేతలు, కార్యకర్తల్లో మొదలైంది.తెలంగాణలో రాజకీయాలు ప్రస్తుతం బీసీల చుట్టూనే తిరుగుతోంది. రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీలు ఉన్నట్లు కులగణన నివేదిక తేల్చింది. ఈవిషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా వెల్లడించారు. సంస్థల ఎన్నికల్లో మా పార్టీ 42 సీట్లను బీసీలకు ఇస్తామన్నారు. రిజర్వేషన్ల విషయంలో కేంద్రం వెనక్కి తగ్గినా, పార్టీ పరంగా తాము సీట్లు కేటాయిస్తామని స్వయంగా వెల్లడించారు. ఈ క్రమంలో బీజేపీ ఆలోచనలో పడింది.తొలుత ఈటెలను నియమించాలనే దాదాపు ఓ అంచనాకు వచ్చారు. కాంగ్రెస్ పార్టీని అనుసరిస్తే ఆ ట్రాప్‌లో పడ్డామనే అపవాదు వస్తుందని కమలనాథులు భావిస్తున్నారట. ఎలాంటి సమస్య లేకుండా మహిళకు అప్పగిస్తే బాగుంటుందని మెజార్టీ నేతలు చెబుతున్నారు. అలాగైతే రేసులో ఉన్న ఏకైన మహిళ డీకె అరుణ. మహిళా కోటాలో ఆమెని ఎంపిక చేసే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అదే జరిగితే ఈటెలకు బిగ్ షాక్ తప్పదని అంటున్నారు.బీజేపీ ఆలోచన వెనుక కారణాలు చాలానే ఉన్నాయట. స్థానిక సంస్థల ఎన్నికల ముందు అధ్యక్షురాలిగా డీకే అరుణను నియమిస్తే పార్టీ మంచి ఫలితాలు వస్తాయని లెక్కలు వేస్తోందట ఆ పార్టీ. దీనిద్వారా దక్షిణ తెలంగాణ లో పార్టీ పట్టు సాధించేందుకు అవకాశాలు ఉంటాయని అంటున్నారు. ప్రస్తుతం తెలంగాణలో ప్రధాన పార్టీలు మహిళలకు అధ్యక్ష పదవి ఇచ్చిన సందర్భం లేదు. ఇది పార్టీకి కలిసి వస్తుందని భావిస్తోందిడీకే అరుణ విషయానికొస్తే.. మూడుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన అనుభవం ఆమె సొంతం. ప్రస్తుతం మహబూబ్‌నగర్ ఎంపీగా కొనసాగుతున్నారు. అరుణకు పగ్గాలు అప్పగిస్తే పార్టీ బలోపేతం అంచనా వేస్తున్నారు. గతంలో కర్ణాటక రాష్ట్ర ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా పని చేశారామె. కేంద్రం మైనార్టీ, వక్ఫ్ బోర్డు ఆస్తుల కమిటీలో సభ్యురాలిగా కొనసాగుతున్నారు.సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా గెలిచిన తర్వాత తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా డీకే అరుణకు అవకాశం కల్పిస్తారని ఆమె వర్గీయులు భావించారు. అయితే ఆ పదవి బండి సంజయ్‌కు దక్కింది. మరో పదవి వస్తుందని ఆమె చాలా ఆశలు పెట్టారు. ఇటీవల జరిగిన రాష్ట్రాల్లో ఎన్నికల్లో వరుసగా బీజేపీ విజయం సాధించింది. ఈ క్రమంలో ఢిల్లీ స్థాయిలో పైరవీలు మొదలైనట్టు తెలుస్తోంది. మొత్తానికి తెలంగాణ బీజేపీ నేతల ఉత్కంఠకు ఎప్పుడు తెరపడుతుందో చూడాలి.



Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com